రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులను జరిపింది. అయితే గ్రామీణ స్థాయిలో పేదలకు అందించే వైద్యం నానాటికీ విస్మరణకు గురవుతుండడం బాధాకరం. ముఖ్యంగా రాష్ట్రంలో మారుమూల పల్లెలు, దళితవాడలు, గిరిజన గూడెం ప్రజలకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. నేటికీ ఇక్కడి ప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60 మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో వికలాగులు ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వాటిని చుట్టుపక్కల వారు ఆక్రమించుకుంటున్నారు. పోలీసులు దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. అక్రమదారుల బెదిరింపులకు, దాడులకు, దౌర్జన్యాలకు, దూషణలకు వికలాంగులపై వివక్షత చూపుతున్నారు. ప్రతిపోలీసు స్టేషన్‌లో 2016 వికలాంగుల చట్టం అమలు చేయాలి. వికలాంగులు కష్టపడి కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను ఆక్రమణ కబ్జాదారుల నుండి రక్షణ కల్పించి తగిన న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమసమాజ ప్రవక్త అంబేద్కర్

**అంబేద్కర్ తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగంచేసి భారతీయ సమాజంలోగల సామాజిక అసమానతలకోసం నిరంతరం పోరాడిన ఒకగొప్ప జాతీయవాది. అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం. అంబేద్కర్ అంటే ఓటుఖడ్గం. అంబేద్కర్ అంటే రాజ్యాధికారం, అంబేద్కర్ అంటే జ్ఞానసైన్యం, అంబేద్కర్ అంటే సమానత్వం, అంబేద్కర్ అంటే రాజకీయయుద్ధం. వర్ణవ్యవస్థ, కులవ్యవస్థను భారతరాజ్యాంగం అనే ఆయుధం ద్వారా ధ్వంసం చేసి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే గొప్ప విలువలను భారత ప్రజలందరికీ ఆపాదించి ప్రతి పౌరునికి సమున్నత స్థానాన్ని కల్పించిన గొప్ప మహనీయుడు.**

సంపతి రమేశ్ మహారాజ్

భారతదేశంలో మలివేదకాలం నుంచి పాతుకుపోయిన మానవ నిర్మిత అడ్డుగోడలైన కులవ్యవస్థ, అంటరానితనం అనే అణగారిన శిక్షలు బడుగు బలహీన వర్గాలను దీనస్థితికి దిగజార్చాయి. ఇలాంటి వివక్షపూరిత సమాజంలో ఎలాంటి హక్కులు లేకుండా సామాజిక బహిష్కరణకు గురైన జాతిలో పుట్టిన ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబేవాడ పట్టణంలో అంటరాని కులమైన మహార్‌కులంలో జన్మించిన అంబేద్కర్ బాల్యం దశలో బడి నుండే అనేక అవమానాలకు గురైనారు. అయినప్పటికీ చదువుకోవాలన్న పట్టుదలతో ఉన్నత చదువులు చదివారు. 1913లో బరోడా మహారాజు గారి ఆర్థిక సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో 'ది ప్రాబ్లమ్ ఆఫ్ ఇండియన్ రూపీ' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పూర్తి చేశారు. అంతటితోనే ఆగకుండా లా శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, రాజనీతి శాస్త్రం లాంటి అనేక విషయాలలో పట్టా పొందారు. అంతగొప్పజ్ఞాని ఉన్నత చదువులు పూర్తి చేసుకుని విదేశాల నుండి భారతదేశానికి తిరిగి వచ్చి బరోడా మహారాజు ఆస్థానంలో ఉద్యోగంలో చేరారు. అక్కడ ఆఫీసులో నౌకర్లు అంబేద్కర్‌ను అస్పృశ్యుడుగా చూడడంతో పెద్ద అవమానంగా భావించారు. దళిత జాతులను పీడిస్తున్న అంటరానితనాన్ని, కులవివక్షతకు వ్యతిరేకంగా డాక్టర్ అంబేద్కర్ మహారాష్ట్రలోని నాసిక్‌లో 'మహాద్ చెరువు' పోరాటం చేసి అందులోని నీటిని దళితులచే తాగించి జాతి దృష్టిని ఆకర్షించడం జరిగింది. ఆలయాల ప్రవేశాలు, పాఠశాలలో చదువు, తాగునీరు బలహీనవర్గాలకు అందాలని పట్టుపట్టారు. 1927లో సైమన్ కమిషన్ నూతన రాజ్యాంగ సంస్కరణల కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్న క్రమంలో కమిషన్ ముందు దళిత జాతి సమస్యలను నివేదించడం జరిగింది. అంబేద్కర్ 'అఖిలభారత దిగువ కులాల సమైక్య'ను స్థాపించి దిగువ కులాల ఉన్నతికై పోరాటం చేయడం జరిగింది. దిగువ కులాల తరపున ఇంగ్లాండులో మూడు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని దళిత జాతి సమస్యలను బ్రిటిష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. భారతదేశంలో హిందువులచే దిగువ కులాలు నిర్మించబడ్డారు. కావున వీరికి ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని డిమాండ్ చేయడం జరిగింది. తద్వారా 1932లో ఇంగ్లాండ్ ప్రధాని రామ్సే మెక్‌డోనాల్డ్ కమ్యూనల్ అవార్డు ద్వారా ప్రత్యేక నియోజకవర్గాలు దిగువ కులాలను మంజూరు చేశాడు. కానీ ప్రత్యేక నియోజకవర్గాల విషయంలో గాంధీ నిరాహార దీక్షవలన చివరికిపూనా ఒప్పందంతో కమ్యూనల్‌అవార్డు ఆచరణలో సాధ్యం కాలేదు. 1927లో అంబేద్కర్ బహిష్కృత భారతి అనే పత్రికను ప్రారంభించి, ఒక వ్యాసం రాస్తూ అంబేద్కర్ తిలక్ గురించి ఇలా ప్రస్తావించారు. తిలక్ గనుక అంటరానివాడిగా పుట్టి ఉంటే స్వరాజ్యం నా జన్మహక్కు అనేవాడు కాదు, అస్పృశ్యత నివారణ నా ధ్యేయం, నా జన్మహక్కు అని నినదించేవాడు అని రాశారు. అనగా భారతీయ సమాజంలో అంబేద్కర్ కులతత్వవాదులచే ఎంత బాధ అనుభవించాడో తెలుస్తుంది. యువతీ యువకుల్లో వ్యక్తిగత క్రమశిక్షణ నేర్పిస్తూ అగ్రవర్ణ సమాజం దాదులను అన్యా యాలను ఎదుర్కొంటూ సమానత్వ సాధనకై 1924లో 'సమతా సైనిక్ దళ్' అనే సంస్థను ఏర్పాటు చేశారు. 'మూక్ నాయక్' అనే పత్రికను నడిపి మూలవాసుల చరిత్రను ప్రచురించారు. అంబేద్కర్ రాకతో సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అనేక దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటిజాతీయస్థాయి ఉద్యమాలుగా రూపాంతరం చెందాయి. అవిబోధించు, సమీకరించు, పోరాడు నినాదాలతో దళిత సమాజాన్ని సంఘటితం చేసి వారి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారాలను వెతకడం జరిగింది. వివక్ష, అంటరానితనం అనే సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారాలతో అంబేద్కర్ విభేదించి అంటరాని కులాలు ఆర్థికంగా, రాజకీ యంగా బలపడనిదే వారి సమస్యలకు సమగ్రమైన పరిష్కారం దొరకదని భావించాడు. భారతదేశంలో రాజ్యాంగ రచన కమిటీ ఏర్పడినప్పుడు అత్యంత అర్హత కలిగిన వ్యక్తిగా రచన కమిటీకి అధ్యక్షత వహించాడు. ప్రపంచంలోని చాలా దేశాల రాజ్యాంగా లను అధ్యయనం చేసి మనదేశ పరిస్థితులకు అనుగుణంగా అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను రాజ్యాంగంలో చేర్చి 'భారత రాజ్యాంగ పిత'గా పేరు పొందాడు. బడుగు బలహీనవర్గాలతోపాటు అణచివేయబడిన ఇతర కులాలకు సైతం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించడానికి రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను, రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారిని ఉన్నతీక రించాడు. భారతదేశంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని డిమాండ్ చేసి రాజకీయ సమానత్వం కొరకు కృషి చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్. నేడు ప్రతి పౌరునికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా జీవితాన్ని ఇస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడినారు. అంబేద్కర్ ' నా పుట్టుక నా చేతిలో లేదు కానీ నా చావు నా చేతిలో ఉందని' ప్రకటించి తన జీవిత చరమాంకంలో హిందూ మతంలో అనుభవించిన అంటరానితనం, అస్పృశ్యత అనే గాయాలను వీడి, మానవ విలువలతో నెలకొల్పిన బౌద్ధ మతాన్ని స్వీకరించి 1956 డిసెంబర్ 9న తుది శ్వాస విడిచారు. నేడు సమాజంలో అంబేద్కర్ అంటే నిమ్న వర్గీయుడు అని, కేవలం నిమ్న వర్గాల హక్కుల నాయకుడనే సంకుచిత భావాలు కొనసాగుతున్నాయి. ఇది సరైనది కాదని చెప్పవచ్చు. అంబేద్కర్ తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి భారతీయ సమాజంలోగల సామాజిక అసమానతల కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప జాతీయవాది. అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం. అంబేద్కర్ అంటే ఓటు ఖడ్గం. అంబేద్కర్ అంటే రాజ్యాధికారం, అంబేద్కర్ అంటే జ్ఞానసైన్యం, అంబేద్కర్ అంటే సమానత్వం, అంబేద్కర్ అంటే రాజకీయ యుద్ధం. వర్ణవ్యవస్థ, కులవ్యవస్థను భారత రాజ్యాంగం అనే ఆయుధం ద్వారా ధ్వంసం చేసి స్వేచ్ఛ, సమా నత్వం, సోదరభావం అనే గొప్ప విలువలను భారత ప్రజలందరికీ ఆపాదించి ప్రతి పౌరునికి సమున్నత స్థానాన్ని కల్పించిన గొప్ప మహనీయుడు. భారతదేశంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు చట్టబద్ధమైన పరిష్కారాలు చూపించిన బహుముఖ ప్రజ్ఞాశీలి. కావున ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తించి ఆయనజయంతిని 'ప్రపంచ విజ్ఞాన దినోత్సవం'గా ప్రకటించింది. ఇది భారత ప్రజలందరికీ గర్వ కారణంగా చెప్పవచ్చు. నేడు తెలంగాణ రాష్ట్రంలోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం, సచివాల యానికి ఆయన పేరే పెట్టడం గర్వించదగ్గ విషయం. ఈ స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగాలి. అంతేకాకుండా దేశంలోని ప్రతిపౌరులు ఆర్థిక సామాజిక, రాజకీయ హక్కులను అనుభవించే అవకాశం కల్పించినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి ఇచ్చినట్లు అవుతుంది. దేశంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ సంస్కరణలకు అంబేద్కర్ పెక్కు గ్రంథాలు రాశారు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ' ప్రొవిన్షియల్ డీ సెంట్రలై జేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా', ది బుద్దా అండ్ కార్ల్‌మార్క్స్' 'ది బుద్దా అండ్ హిజ్‌ధర్మ' ప్రధాన మైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహనీయునికి 'భారత రత్న' అవార్డును ప్రభుత్వం ఇచ్చి గౌరవిం చడం జరిగింది. ప్రపంచ జ్ఞానిగా అంబేద్కర్ ఆశయాలను ప్రభుత్వాలు సక్రమంగా కొనసాగిస్తూ సమసమాజ నిర్మాణానికై కృషి చేయాలి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరిచినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళి. ●



నేడు డాక్టర్ అంబేద్కర్ జయంతి

# పెను భారంగా మారుతున్న వలసలు

ఐ.ప్రసాదరావు

ప్రపంచవ్యాప్తంగా ప్రతీరోజూ ఒక ప్రాంతం లేదా దేశం నుంచి మరొక ప్రాంతానికి లేదా దేశానికి ప్రజలు విద్యా, వివాహం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల నిమిత్తం వలస వెళ్లడం జరుగుతూ ఉంటుంది. అయితే శరణార్థులుగా వలస వెళ్లడం అంతర్జాతీయ స్థాయిలో పెద్ద సమస్యగా మారుతుంది. యునైటెడ్ నేషన్స్ హై కమిషనర్ ఫర్ రెఫ్యూజీస్ 2022 నివేదిక ప్రకారం 103 మిలియన్ల మంది శరణార్థులుగా వివిధ దేశాల్లో ఉంటున్నారు అని తెలిపారు. ముఖ్యంగా ఐదు దేశాల నుంచి ఎక్కువగా శరణార్థులుగా ఉన్నట్లు సమాచారం. వీటిలో సిరియా నుంచి 6.8 మిలియన్లు, వెనిజులా 5.6 మిలియన్ల మంది, ఉక్రెయిన్ 5.4, అఫ్ఘానిస్థాన్ 2.8, సౌత్ సుడాన్ నుంచి 2.4 మిలియన్ల మంది శరణార్థులుగా ఉన్నట్లు తేలింది. ఇక మనదేశానికి ఇరుగు పొరుగు దేశాల మయన్మార్, బంగ్లాదేశ్ నుంచి అధిక సంఖ్యలో శరణార్థులుగా వస్తున్నారు. దీంతో వలస వెళ్లిన దేశాలకు పెనుభారంగా, అనేక రాజకీయ ఆర్థిక సామాజిక సమస్యలు తలెత్తుతున్నాయి. గతంలో తమిళనాడు నుంచి శ్రీలంకకు వలస వెళ్లిన తమిళులు వలన ఎన్ని సమస్యలు ఇరు దేశాలు ఎదుర్కొన్నాయో అందరికీ తెలిసిందే. యుద్ధాలు, సైనిక పాలన, అస్థిరత, ఉగ్రవాదం, మతతత్వం, కరవు, భయాందోళనలు వంటి నేపథ్యంలో ప్రజలు వలసబాట పడుతూ, పొరుగు, ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లడం జరుగుతుంది. 32 శాతం మంది బలవంతంగా తమ దేశాల నుంచి ఇతర దేశాలకు శరణార్థులుగా వెళ్లడం జరుగుతుంది అని నివేదికలు చెబుతున్నాయి. శరణార్థులుగా వెళ్లిన వారిని సాటి మానవులుగా చూడాలని అంతర్జాతీయ చట్టాలు చెబుతున్నా, వాస్తవంగా పరిశీలించి చూస్తే వారి బాధలు, ఇబ్బందులు మాటలకు అందనివి. ఒక పూట తిండి కోసం తమ శీలాన్ని అమ్ముకుంటున్న సిరియా మహిళా శరణార్థులు ఎందరో అనే విషయం తెలిస్తే మానవ హక్కుల ఉల్లంఘన ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. శరణార్థుల వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. వలసలు,



శరణార్థులు వంటివి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో అరికట్టేందుకు ఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా ప్రజలకు భద్రత, రక్షణ కల్పించడంతోపాటు విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉగ్రవాదం, కరవు కాటకాలతో నిత్యం సతమతమవుతున్న ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలి. ఫుడ్ సెక్యూరిటీ కల్పించాలి. మహిళల ఆరోగ్యానికి భద్రతకు ప్రత్యేక దృష్టి సారించాలి. చిన్న పిల్లలు, బాలల హక్కులకై ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి, విద్య, ఆరోగ్య చర్యలు చేపట్టాలి. ఉగ్రవాదం అరికట్టేందుకుఅంతర్జాతీయస్థాయిలో చర్చలు జరిపి, సంయుక్తంగా చర్యలు చేపట్టాలి. మతతత్వ శక్తులు చేసే వికృత చేష్టలపై ఉక్కుపాదం మోపాలి. విద్వేష ప్రసంగాలకు చరమగీతం పాడాలి. చర్చల ద్వారానే సమస్త సమస్యలకు పరిష్కారమని అందరూ గ్రహించాలి. శాంతి, సహనం ద్వారానే ఈ యావత్ ప్రపంచం మనగలుగుతుంది అని గ్రహించాలి. ఇతరులను ఉసిగొలిపే మత, జాతి, వివక్షతలు, సైనిక పాటవాలు, విన్యాసాలు, బలప్రదర్శనలు, అణుపరీక్షలు, క్షిపణి ప్రయోగాలు, సైనిక బడ్జెట్ కేటాయింపులు వంటి కార్యక్రమాలు ఎల్లప్పుడూ ప్రజల్లో భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీంతో వలసలు శరణార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇతర దేశాలకు భారంగా మారుతోంది. కావున ప్రపంచవ్యాప్తంగా ఉన్న మత, జాతి వివక్షతలు తొలగించడానికి అన్ని దేశాలు అంతర్జాతీయ సంస్థల సహకారంతో ముందుకు వచ్చి ఆయా ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయాలి. మహిళలు, చిన్నపిల్లల, దివ్యాంగుల రక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలి. విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. స్వచ్ఛంద సంస్థలు, మీడియా కీలకపాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితి, జి-20, బ్రిక్స్, ఐయల్‌ఓ, అంతర్జాతీయ న్యాయస్థానం వంటి సంస్థలు కీలకపాత్ర పోషించాలి. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు చెప్పినట్లు కాకుండా, అంతర్జాతీయ న్యాయసూత్రాలను అనుసరించి పని చేసినప్పుడు మాత్రమే ఈ వలసలు శరణార్థుల సమస్యలు తొలగిపోతాయి అని గ్రహించాలి. ●

# అన్ని రంగాలను బెంబేలెత్తిస్తున్న ఆన్‌లైన్ మోసాలు

జి.ఈశ్వరయ్య

సైబర్ నేరాలు నానాటికీ విపరీతంగా పెరుగుతున్నాయి. అంతర్జాలాన్ని ఊతంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో అమాయకుల నుంచి డబ్బులు దోచుకుంటున్నారు. రోజురోజుకూ బాధితుల సంఖ్యపెరిగిపోతోంది. సుదూర రాష్ట్రాల నుంచి నేరాలకు పాల్పడుతుండడంతో నిందితులను పట్టుకుని సొమ్ము రికవరీ చేయడం పోలీసులకు సవాలుగా మారింది. అమాయకత్వం, అత్యాశతో ప్రజలు నేరగాళ్లకు చిక్కి మోసపోతున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక కొందరు కుమిలిపోతున్నారు. మరికొందరు బయటకు చెప్పుకుంటే పరువు పోతుందని భయపడుతున్నారు. ఇంకొందరు ఏకంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల కర్నూలులో ఓ యువకుడు విదేశీ ఉద్యోగం నెపంతో ఏకంగా రూ. 20లక్షలు మోసపోయాడు. కొందరు ప్రముఖ సంస్థల వస్తువులను వార్షికోత్సవం సందర్భంగా తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు రాయితీల పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలిచ్చి మోసగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం జిల్లాల్లోని పలువురు ఉన్నత అధికారుల పేరుతో ఫేక్ ఖాతాలు తెరిచి వారి సన్నిహితులను డబ్బులు అడిగి ఖాతాలో వేయించుకునే యత్నం చేశారు. కరోనా సమయంలో బీమా సొమ్ము పేరుతోనూ మోసాలకు పాల్పడ్డారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తులను నమ్మి పంపిన చిత్రాలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్‌కు గురైన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇటీవల పెట్టుబడుల మోసాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఒక లక్ష రూపాయల పెట్టుబడితో నెలకు ఐదు నుండి పదివేల వరకు పొందవచ్చని యేదాదికి రెట్టింపు ఆదాయమంటూ సైబర్ నేరగాళ్ల పలు నకిలీ వెబ్‌సైట్ల ప్రకటనలతో అమాయకులను ఆకర్షించే యత్నం చేస్తున్నారు. పెళ్లి సంబంధాల వెబ్‌సైట్లో మోసపోయిన బాధితులున్నారు. రెండో పెళ్లి చేసుకునే ఆలోచనలతో ఉండేవారే ఎక్కువగా బోల్తాపడుతున్నారు. కర్నూలులోని కల్లూరు ముజఫర్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తికి అపరిచితుడి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తమ సంస్థ లక్కీడ్రాలో మీ ఫోన్ నెంబర్ ఎంపికైందని, కారు బహుమతిగా ఇస్తున్నట్లు చెప్పాడు. ఓ కారు చిత్రాన్ని పంపాడు. కారును త్వరలో డెలివరీ ఇస్తామని చెప్పేసరికి నిజమేననుకున్నాడు. తర్వాత ప్రాసెసింగ్ ఫీజు ఆదాయపన్ను, రిజిస్ట్రేషన్ రుసుము పేరుతో మొత్తం రూ.47వేలు ఖాతాలో జమ చేయించుకొని ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఓఎల్‌ఎక్స్‌లో ఓ అపరిచిత వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని విక్రయిస్తున్నట్లు ప్రకటన ఇచ్చి వాహనం



చిత్రాన్ని ఉంచాడు. జిల్లాకు చెందిన ఓ యువకుడు నమ్మి అతనికి ఫోన్ చేయగా తాను మిలిటరీలో పనిచేస్తున్నానని బదలీ అయినందున విక్రయిస్తున్నట్లు చెప్పి నమ్మించాడు. అతని మాటలు నమ్మి కొంత మొత్తాన్ని అడ్వాన్సుగా ఖాతాలో జమచేశాడు. తర్వాత వాహనాన్ని ప్రముఖ ట్రాన్స్‌పోర్టు ద్వారా పంపుతున్నట్లు చిత్రాన్ని పోస్టు చేయడంతో నమ్మి మిగిలిన మొత్తం జమచేశాడు. మొత్తం 80వేల రూపాయలు పంపిన అతడు సదరు ట్రాన్స్‌పోర్టు కార్యాలయాన్ని సంప్రదించగా వాహనం రాలేదని చెప్పారు. అతనికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని రావడంతో మోసపోయినట్లు తెలుసుకున్నాడు. నైజీరియాకు చెందిన సైబర్‌నేరగాళ్లు ఎమ్మిగనూరుకు చెందిన ఓ వ్యక్తిని పరిచయం చేసుకున్నారు. యూకెలో నూనె వ్యాపారం చేస్తున్నట్లు నమ్మించారు. ముంబైలో ముడి సరుకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. తమది విదేశీ సంస్థ అయినందుకు ఎక్కువ పన్ను చెల్లిస్తున్నామని, భాగస్వామిగా చేరితే తక్కు చెల్లించవచ్చని తెలిపారు. ఆయన ఏకంగా రూ. 11.24 లక్షలు వారి ఖాతాలో డిపాజిట్ చేసి మోసపోయారు. చదువులేని వాళ్లు, పేదరికంలో ఉన్న వాళ్లు కాదు. ఉన్నత చదువు అభ్యసించి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నవాళ్లు సైతం మోసపోతున్నారు. ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువుతు చదివిన విద్యార్థులు సరైన ఉపాధి లేక విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడి నేరాలు ఎంత సులువుగా చేయాలి, ఎలా తప్పించుకోవాలి సినిమాల ద్వారా తెలుసుకుని నేరాలకు పాల్పడుతున్నట్టు పోలీసు, నిఘా లేదా సర్వేలద్వారా తెలుస్తుంది. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలు ఇతర వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇవ్వరాదు. కొత్తకొత్త లింకులను క్లిక్ చేసి అందులో వ్యక్తిగత వివరాలు నమోదు చేయకూడదు. పాస్‌వర్డ్, ఓటిపి, పిన్ నెంబరు ఇతర వివరాలు ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు చెప్పరాదు. పంపరాదు. లాటరీ తగిలిందని మెసేజ్ వచ్చినా, ఫోన్ చేసినా నమ్మరాదు. మెసేజ్‌లు ఆగిపోవడం, సిమ్ పనిచేయకపోవడం, సిగ్నల్స్ తగలకపోవడం, అవాంఛనీయ మెసేజ్‌లు రావడం సిమ్ స్వాప్‌కు సంకేతాలు, వెంటనే సంస్థ సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించాలి. లోన్‌యాప్స్‌కు దూరంగా ఉండాలి. సైబర్‌నేరానికి గురై ఆర్థికంగా నష్టపోయిన బాధితులు వెంటనే పోలీసులను సంప్రదించాలి. సైబర్ మోసాల పట్ల యువతలో అవగాహన పెంచేందుకు ఆలిండియా యూత్ ఫెడరేషన్ నడుం బిగించింది. దేశవ్యాప్తంగా అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాల్లో సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించనున్నది. ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తారు. ఒకవేళ మోసపోతే ఎవరికి ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలకు సంబంధించి అందు బాటులో ఉన్నచట్టాలపై యువతలో అవగాహన పెంచేందుకు కృషి చేస్తారు. ప్రతి మండల రెవెన్యూ కార్యాలయం లేదా పోలీసు స్టేషన్‌లో సైబర్ నేరాలకు సంబంధించి ప్రత్యేకసెల్ ఏర్పాటు చేయాలి. ●



## ఏపీ స్కిల్ డవలప్మెంట్స్ కార్పొరేషన్ ఎండి వి.వినోద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి

(విశాఖపట్నం-ప్రభాతవార్త)



### మంత్రసాని లేదా మిడ్ వైఫ్ పేరు పెద్దగా
## ఇప్పుడు గ్రామాల్లో వినబడుతోందా?

: ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

ఉగాండాకు చెందిన మంత్రసాని (మిడ్‌వైఫ్) టీచర్ అడ్వొకేట్ ఇవానంగాలో అనే మహిళ గురించి అంతర్జాతీయ ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపకుడు బిల్ గేట్స్ తన గేట్స్ నోట్స్ అనే బ్లాగ్‌లో రాసిని తాజా పోస్టులో వర్ణించిన తీరు ఆసక్తికరంగా ఉంది. రైతు కుటుంబంలో పుట్టి ఆధునిక శిక్షణతో మంత్రసానిగా మారిన ఇవా తన దేశంలోని తోటి మహిళలకు ఎనలేని సేవలందిస్తున్నారట. ఈ పోస్ట్ చదివాక తెలుగు ప్రాంతాల్లో పాత తరాలకు బాగా పరిచయమున్న మంత్రసాని పాత్ర గుర్తుకొచ్చింది. ఇప్పటి తరం పిల్లలు మంత్రసాని అంటే మంత్రగత్తె అని పొరపడే ప్రమాధం కూడా ఉంది. ఒక్కసారి వెనక్కి తిరిగి గర్భిణులు ప్రాణాలు కాపాడే ఈ ప్రాథమిక వైద నిపుణుల గురించి తెలుసుకుందాం అర్వైడెబ్బయి ఏళ్ల క్రితం తెలుగునాట గ్రామాల్లో ప్రసవాలు ఇళ్లలోనే జరిగేవి అలోపతి వైద్యులు లేని రోజుల్లో పల్లెటూళ్లలలో మంత్రసానులే మహిళలకు కాన్పులు చేసేవారు. గర్భిణీలు ఎలాంటి ప్రాణాపాయం లేకుండా పిల్లలు కనబడానికి ఈ సాంప్రదాయం మంత్రసానులు మిగతా7లో

## ఏయూ ప్రగతి, వర్సిటీలో అమలుచేస్తున్న అభివృద్ధి పట్ల గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆనందం వెల్లడి

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతి, వర్సిటీలో అమలుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సంతోషం వ్యక్తం చేశారు. గురువారం రాజ్‌భవన్‌లో ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతి, నూతన విద్యావిధానం అమలుపై నిర్వహించిన సమావేశంలో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు పాల్గొని ఏయూలో జరుగుతున్న అభివృద్ధిని వివరించగా గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రవిశ్వవిదా ్యలయంలో నూతనంగా నెలకొల్పిన ఇంక్యుబేషన్ కేంద్రాలు పరిశ్రమల సహకారంతో ఏర్పాటైన అడ్వాన్స్డ్ రీసెర్చ్ ల్యాబ్, ప్లేస్మెంట్స్‌లో గణనీయమైన అభివృద్ధి ఇంటిగ్రేటెడ్ బిబిఎ ఎంబీఏ కోర్సు నిర్వహణ ఫుడ్ సైన్స్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ వంటి నూతన కోర్సులను ప్రారంభించడం పట్ల గవర్నర్ సంతోషం వ్యక్తం చేశారు. గవర్నర్ ఏయూకు రావాలని వీసీ ప్రసాదరెడ్డి ఆహ్వానించగా గవర్నర్ త్వరలో ఏయూకు రావడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె హేమచంద్రరెడ్డి ఉన్నత విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జె శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.



## లేళ్లకు ఝలక్....

-రెండు పార్టీలో డమ్మీ...-దామా తనయుడికి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ -వైవి సుబ్బారెడ్డి ఆశీస్సులు తీసుకున్న దామా సుమంత్‌చౌదరి

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డు రాజకీయరసవత్తరంగా మారింది నిన్నటి మొన్నటి వరకు వార్డులోనే నేనే అంతా అనుకున్న లేళ్లకు జలక్ పడింది. వివరాల్లోకి వెళ్తే గత జీవీఎంసీ ఎన్నికల్లో టిడిపి తరపున ఎన్నికై తన స్వార్థం కోసం వైసీపీలోకి వెళ్ళి తన కొడుక్కి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పొంది. నేటికీ వార్డుల వైసీపీ బలోపేతానికి కృషి చేయలేదు. తన స్వార్థం కోసం వైసీపీ ఉన్నానని తప్ప పార్టీలు కార్యక్రమాలు చేసిన సందర్భంలో ఎక్కడా



లేవు. వార్డులో అక్రమ నిర్మాణాల్లో అవినీతి పాల్పడిన సందర్భాలు ఎక్కువ ఉన్నాయి. వార్డులో ఏ ఇల్లు నిర్మించిన సదరు కార్పొరేటర్‌కు మామూలు ఇవ్వాల్సిందే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవినీతి లేని సమాజాన్ని చూడాలనుకుంటే వార్డు కార్పొరేటర్ మాత్రం అవినీతికి ఆద్యం పోస్తున్నారు. ఒకపక్క పార్టీని నిర్వీర్యం చేయాలని తహతహలాడేవారు నేడు టిడిపి పార్టీకి వైఎస్సార్సీపీ చందకుండా అతనే తన రాజకీయానికి సమాధి కట్టుకున్నాడు, వైసీపీ కార్యకర్తల ఆస్తులు ధ్వంసం వారిపై దాడులు చేయించేందుకు తన సమయాన్ని కేటాయించేందుకు లేళ్ల అక్రమాలపై అధిష్టానానికి అనేక ఫిర్యాదులు అందడంతో వైసీపీ పెద్దలు ఏట్టకేలకు లేళ్లపై దృష్టి సారించి తన కొడుక్కి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని తొలగించి పార్టీకి నిరంతరం కృషి చేస్తున్న దామా సుబ్బారావు మిగతా7లో

## ప్రతిపేదకూ మేలు చేయగలిగామని ధైర్యంగా చెప్పగలగడమే అసలైన సెల్ఫీ

ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం ఏప్రిల్ 13, ప్రభాతవార్త

సెల్ఫీ ఛాలెంజ్ అంటే సోషల్ మీడియాలో నాలుగు ఫేక్ ఫోటోలు పెట్టి అబద్దాలు ప్రచారం చేయడం కాదని ప్రతి పేదవాని ఇంటి ముందు నిలబడి మా ప్రభుత్వ హయాంలో ఈ ఇంటికి ఇంత మేలు చేశాము అని ధైర్యంగా చెప ్పగలిగితే అది మంచి సెల్ఫీఅవుతుందని అదే అసలైన సెల్ఫీ ఛాలెంజ్ అని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు టి ్వట్టర్ వేదికగా గురువారం పలు అంశాలుపై ఆయన తనదైన శైలిలో స్పందించారు

### ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని తపిస్తున్న సీఎం జగన్:

ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంతరం పరితపిస్తుంటారని అందుకే మేనిఫెస్టోలో లేకపోయినా ఓసీ వర్గాల్లోని అక్కచెల్లెమ్మలకు కూడా ఆర్థిక తోడ్పాటుఅందించాలని ఈబీసీ నేస్తం లాంటిపథకాలు అమలు చేస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. ఇంటింటి దీపాలు బాగుంటాయని సీఎం జగన్ ఉద్దేశమని అన్నారు. మహిళా సాధికారితే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోందని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా అన్ని విధాలా సహకారం అందిస్తుందని అన్నారు.

### కేంద్ర స్పేస్ సైన్స్‌లో రీసెర్చి ప్రోత్సహించాలి



స్పేస్ రంగంలో డిఫెన్సివ్ ఆఫెన్సివ్ సామర్థ్యాలను మెరుగు పరచాల్సిన అవశ్యకత ఉందని డిఫెన్స్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ అభిప్రయాపడ్డారని అన్నారు. స్పేస్‌లో యుద్ధం వచ్చే అవకాశాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం స్పేస్ సైన్స్‌లో రిసెర్చ్ ను ప్రోత్సహిస్తుందని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇండియన్ ఆర్మీని సంసిద్ధం చేస్తారని గట్టిగా నమ్ముతున్నానని ఆయన అన్నారు. రెట్టింపైన భారత మొబైల్ ఫోన్ ఎగుమతులు గత సంవత్సరంలో పోల్చిచూస్తే భారతదేశం నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు రెట్టింపు అయ్యాయని 2021-23 నాటికి 91000 కోట్లకు చేరిందని విజయసాయిరెడ్డి తెలిపారు. మేక్ ఇన్ ఇండియా విధానాలు మంచి ఫలితాల నిస్తున్న నేపథ్యంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సెమీకండక్టర్లు తయారీపై దేశం దృష్టిసారించాలని అన్నారు.

### మొదటిరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో
## భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు



12లో

### శరవేగంగా సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలంలోని పింద్రంగి కొత్తభూమి ముషిరం, గడరపాలెం, దీక్షితులు అగ్రహారం, శృంగవరం గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రజలకు రవాణా సౌకర్యం దిశగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు





ప్రత్యేక చొరవతో పింద్రంగి నుంచి డి.అగ్రహారం వరకు కిలోమీటరు పొడవైన తారురోడ్డును, కోటి రూపాయల వ్యయంతోనూ, పింద్రంగి నుంచి ముషీరం కొత్త భూమి తారురోడ్డును రూ. 2కోట్ల రూపాయల మిగతా7లో

## స్కాముల్లో జగన్‌రెడ్డి ఆరితేరిపోయారు

టీడీపీ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త




స్కాముల్లో జగన్‌రెడ్డి ఆరితేరిపోయారని టీడీపీ నాయకులు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఎద్దేవా చేశారు. గురువారం ఉదయం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఫిల్మ్ అవసరాల కోసం విశాఖలో రామానాయుడు స్టూడియోకి ఎకరా 20 లక్షల చొప్పున 54 ఎకరాలు టీడీపీ హయాంలో ఇచ్చాం రాజశేఖర్‌రెడ్డి మిగతా7లో

## గడప గడపలో సంక్షేమం సంతోషం...

46వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో పర్యటించిన కెకె రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డు శాంతినగర్ సచివాలయం కైలాసపురం శాంతి నగర్ కొండవాలు ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ మిగతా 7లో



### 14వ వార్డు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న
## ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి





విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు 14, 24, 25 వార్డు మండల ఇంచార్జి కర్రి మురళీకృష్ణ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం కాయల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ గడప కూడా మిగతా7లో



## ఉక్కు ప్రైవేటీకరణ నేను ఆపలేను

-ఉక్కు ప్రైవేటీకరణ అంశం కేంద్రం కాబినెట్ పరిధిలో వుంది

-ఉక్కు సహాయ మంత్రి ఫగ్గాన్



విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వెనక్కు తీసుకునే అంశం కేంద్ర కాబినెట్ పరిధిలోనే ఉంటుందని ఉక్కు శాఖా సహాయ మంత్రి ఫగ్గాన్ సింగ్ స్పష్టం చేశారు. సాయంత్రం నావాటెల్ హోటల్‌లో ఉక్కు యూనియన్ నాయకులు స్థానిక ఎంపీ ఎంవివి సత్యనారాయణతో పాటు మంత్రి కలుసుకున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ లేనట్టే అని మంత్రి ఫగ్గన్ చెప్పినట్టు వార్తలు వచ్చిన నేపథ్యంలో మంత్రిని ఉక్కు ఉద్యోగులు కలిశారు. మంత్రి మాట్లాడుతూ ఇది తాను మిగతా7లో

## చెరువు గట్టు ఆక్రమణదారులపై చర్యలకు వెనకంజ

-సర్వే పేరుతో చర్యలకు కాలయాపన

పరవాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

చెరువు గట్టు తొలగించి ఆక్రమంగా రోడ్డు వేసిన రియాల్టర్‌పై చర్యలు చేపడతామని అంటునే సర్వే పేరుతో వారికి తమ సహాయ సహకారాలు అందిస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది. మండలంలోగల జివిఎంసి పరిధిలో ఉన్న దేశపాత్రునివానిపాలెం సర్వె నెంబర్322లో 2 వద్ద ఉన్న చెరువు గట్టును ఇటీవల ఒక రియాల్టర్ తమ భూములకు రహదారి కోసం తొలగించి రోడ్డు నిర్మించారు. దీనిపై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్కడకు చేరుకున్న రెవెన్యూ సిబ్బంది చెరువు గట్టు ఆక్రమణలు గురి అయ్యిందని ప్రాథమిక నిర్థారణకు వచ్చి అక్కడ ఆక్రమణ ప్రదేశంలో ప్రభుత్వ భూమి అంటు బోర్డు ఏర్పాటు చేసారు. తరువాత మండల సర్వేయిర్‌తో అక్కడ చెరువు విస్తీర్ణంను కొళతలు వేయించి హద్దులు ఏర్పాటు చేస్తామని ఫిర్యాదుదారులకు తెలిపారు. చెరువు గట్టు తొలగించి రహదారి వేసిన రియాల్టర్ మాత్రం రోడ్డుకు అడ్డంగా ఉన్న బోర్డును తొలగించి తమ భూములకు పక్కా రోడ్డుగా చెరువు గట్టును మార్చుకున్నాడు. ప్రభుత్వ భూమి అంటు ఏర్పాటు చేసిన బోర్డు తీసివేసిన రెవెన్యూ సిబ్బంది తమకు పట్టనట్లు వ్యవహించారు. కాగా చెరువు గట్టు ఆక్రమణ అవునా కాధా అని గుర్తించాల్సిన సర్వేయిర్ రోజుల తరబడి మిగతా7లో





## చందనయాత్ర దాతలతో సమావేశం

సింహాచలం, ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మి నృసింహ స్వామివారి చందనోత్సవంలో భాగంగా గురువారం దాతలతో దేవస్థానం ఇఓ వి. త్రినాధ్‌రావు ఆధ్వర్యంలో సమావేశమయ్యాయి. దాతల నుంచి వచ్చిన పలు సమస్యలకు సమాధానం చెప్పారు. ప్రధానంగా దాతలు అందరూ చెప్పిన విషయం పోలీసు సిబ్బంది వలన ఎక్కువగా ఇబ్బంది కలుగుతుందని దానికి అనుకూలంగా రెండు రోజులు ముందు దాతలుకు పాసులు అందజేయాలని కోరారు. పోలీసులు అధికారలతో మాట్లాడి సమస్య పరిష్కారిస్తామని అన్నారు. సుమారు 60 స్వచ్ఛంధ సంస్థలు చందన యాత్రగా ప్రసాదం అందజేయడానికి ముందుకు వచ్చియని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఇ.శ్రీనివాసరవు, రమణమూర్తి, ఈఈ శ్రీనివాసారాజు, రాంబాబు తదితరలు పాల్గొన్నారు.

## రూ. 32 లక్షతో విజినిగిరిపాలెంలో చందన గార్డెన్స్ పనులు ప్రారంభం



సింహాచలం, ప్రభాతవార్త

98వ వార్డు విజినిగిరిపాలెం, చందనగార్డెన్స్ రోడ్డులు సుధీర్ఘ కాలంగా అస్తవ్యస్తంగా ఉన్న వాటిని వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం ఇటీవలే పర్యటించి జివిఎమ్‌సి నుంచి నిధులు మంజూరు చేయించారు. గురువారం రోడ్డు పనులను జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో పనులను పర్యవేక్షించారు. విజినిగిరిపాలెం, చందనగార్డెన్స్, మరమ్మత్తులు పనులకు గాను 32 లక్షల 20వేల రూపాయలు సాధారణ నిధులను ఈ పనులకు కేటాయించినట్టు కార్పొరేటర్ పి.వి.నరసింహం తెలిపారు.

## గొర్లివానిపాలెంలో ఘనంగా బంగారమ్మ పండుగ

పరవాడ, ఏప్రిల్13, ప్రభాతవార్త



గొర్లివానిపాలెం గ్రామ దేవత బంగారమ్మ వారి పండుగను గురువారం గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ గొర్లి అమ్ములు ఆధ్వర్యంలో అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయం, గ్రామంలో భారీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. గురువారం రాత్రి ప్రత్యేకంగా సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయంలో వైసిపి నాయకులు, రాష్ట్ర యువజన విభాగ అధికార ప్రతినిధి గొర్లి గోపి, మండల వైసిపి నాయకులు గొర్లి ఏసుకునాయుడు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దాతలు అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు ప్రసాదాలు, మజ్జిగను పంపిణీ చేశారు.

## యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శిగా అప్పారావు

చోడవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గాంధీ గ్రామానికి చెందిన పినబోయిన అప్పారావు యాదవ్ ను యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నియామక పత్రం అందజేశారు. నాపై పెట్టిన విశ్వాసం ను నిలబెట్టుకుని యాదవ్ హక్కుల కోసం గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పటిష్టం చేయడానికి కృషి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. లక్ష్యం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై కృషి చేస్తానన్నారు. అలాగే జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విస్సర్ల శేఖర్‌యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మండేలా సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర కార్యదర్శి తురుబిల్లి వీరేంద్రయాదవ్, సానబోయిన గోవింద, జిల్లా అధ్యక్షుడు విస్సర్ల భూలోక నాయుడు, యువజన విభాగం అధ్యక్షుడు దేవర అప్పారావు, అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కరక శేషు, మువ్వల అప్పారావు, ఆయిత అప్పారావు, చోడవరం టౌన్ అధ్యక్షులు వాకాడ చిన్నారావు, పల్లా శ్రీను, భర్నికాన నాయుడు, విజయ్యప్ప సూరరాజు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకై మహిళలకు ఉచిత శిక్షణ



చోడవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జెడి కానిస్టేబుల్ ఉద్యోగాల కై పరీక్షల్లో ఉత్తీర్ణులైన మహిళ అభ్యర్థులకు ఫిజికల్ పరీక్ష కోసం ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఫుల్లేటి గణేష్ తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 2014 నుంచి గణేష్ డిఫెన్స్ అకాడమీ తరఫున మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తద్వారా గ్రామీణ నిరుపేద యువతకు మార్గ నిర్దేశకత్వం చేస్తూ వారు దేశ అలవాట్లు పోకుండా దేశ సేవలో భాగం చేసే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు వెంటనే 9642081090 నెంబరులో సంప్రదించాలని కోరారు.

## విఘ్నేశ్వర ఆలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ

చోడవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయం ప్రాంగణంలో ఏడవ రోజు మజ్జి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కందర్ప లక్ష్మి సౌజన్య శ్రీనివాస్ వారి ఆర్థిక సహాయంతో చోడవరం సీఐ శ్రీనివాసరావు చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, కొడమంచిలి శ్రీనివాస్, ఆలయ సేవకురాలు, పంచాయతీ మెంబరు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్లు, గ్రోయిన్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి

### బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్రీరామ్మూర్తి



చోడవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

చోడవరం సబ్‌డివిజన్‌లో గల రిజర్వాయర్లు, గ్రోయిన్ల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతాంగం తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతాంగానికి తాగు, సాగునీటి పూర్తిస్థాయిలో అందాలంటే రిజర్వాయర్లు, గ్రోయిన్లకు మరమ్మతులు చేయించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఈర్లి శ్రీరామూ ర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు చోడవరం ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసూర్యంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈర్లి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టినటువంటి ప్రాజెక్టులు తప్ప ఆనాటి నుంచి ఈనాటి వరకు ఏ ప్రభుత్వం కూడా ప్రాజెక్టులు నిర్మించలేదని విమర్శించారు. అలాగే సుజల స్రవంతి కూడా ప్రారంభించలేదని ప్రజలు రైతులు తాగునీటికి వ్యవసాయ సాగు నీటి పారుదల ప్రాజెక్టులు ఈ నియోజకవర్గం చోడవరం మాడుగుల ప్రాంతాలకు నిర్మించలేదని తెలిపారు. నిరుద్యోగులు ఎక్కువగా వున్నారని ఏవైనా కంపెనీలు వచ్చినట్టయితే చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కలిగి వుండేదని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనోపాధి సాగిస్తున్నారని మన ప్రాంతం వర్షాధార ప్రాంతమని ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఇటు ఎర్రవాయి ప్రాంతం అలాగే మాడుగుల నియోజకవర్గ కలిపి పెద్దేరు కాలువల నిర్మాణాన్ని నిర్మించినట్టయితే 19969 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అలా జరిగినట్టయితే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా వుంటుందని తెలిపారు. డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు 84 కోట్ల రూపాయలు పెద్దేరు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అఖిలపక్ష కమిటీ వేసి పార్టీలకు అతీతంగా ఉద్యమం చేపడతామని ఇది ప్రారంభం మాత్రమేనని తెలిపారు. చెరువులకు కాలువలు అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు, కార్యక్రమంలో కందర్ప రమణమూర్తి, సీడీమ్ కన్వీనర్ ఈర్ల శ్రీరామ్మూర్తి ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జిల్లా ప్రెసిడెంట్ చదరం నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రామ్‌రాజ్, బుద్ద అమర్నాధ్, మండల ప్రెసిడెంట్ చోడవరం దూది రాజేష్, సీల నాగురాజు, మండల ప్రెసిడెంట్ బుచ్చయ్యపేట మండలం ఊందురు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూగ వే(రో)దన - కన్నీటితో కబేళాకు..

నక్కపల్లి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)



ఐదుగురు కూర్చునే వాహనంలో పది మంది ప్రయాణిస్తూ కుయ్యో మొర్రో అంటూ ప్రయాణిస్తారు. ప్రయాణంలో గంట గంటకు వాహనాలను ఆపి సేద తీరుతుంటారు. అటువంటిది వాహనాల్లో పదుల సంఖ్యలో మమ్మల్ని కుక్కేసి కబేళాలకు తరలిస్తున్నారు. జాలి, దయ లేకుండా మాకంటే హీనంగా ప్రవర్తిస్తున్నారు. కబేళాలకు పశువులను తరలించేవాళ్లకు, తమ బాధలను చూసి అయ్యో పాపం మూగజీవాల ప్రేమికులకు మూగజీవాలు కన్నీటితో వేస్తున్న ప్రశ్న ఇది. తప్పు చేసినవాళ్లను పశువుల్లా ప్రవర్తిస్తున్నారంటూ మాపట్ల హీనంగా మాట్లాడతారు. మీపై అకారణంగా దాడి చేసినవాళ్లను గొడ్డును బాదినట్టు బాదారంటూ మాపై జాలిచూపిస్తారు. మీ జీవనంలో ఒక భాగమైన మమ్మల్ని ఎంతో ప్రేమ, ఆప్యాయలతో సాకుతూ మా అవసరం తీరిన తర్వాత కబేళాలకు పంపేస్తున్నారు. మా శరీరభాగాలు, మలమూత్రాలు మందుల్లో ఉపయోగించుకుంటున్నారు. పుట్టినప్పటినుంచి గిట్టేవరకు మీ జీవితంలో భాగస్వాములుగా ఉన్న మమ్మల్ని కనీసం చనిపోయేముందైనా ప్రశాంతంగా చావనివ్వడంలేదు. చంపే ముందైనా మమ్మల్ని ప్రశాంతంగా చావనివ్వండంటూ...

**కబేళాలకు వాహనాల్లో కిక్కిరిసి వెళ్లే మూగజీవాల వ్యధ ఇది... పాలిచ్చే పశువులు కబేళాలకు..**

దేశ, విదేశాల్లో పశు మాంసానికి మంచి గిరాకీ ఉంది. వీటిని చంపడంద్వారా వచ్చే చర్మం, కొమ్ములు, ఇతర శరీర భాగాలకు మంచి ధర పలుకుతోంది. స్థానికంగా ఉన్న కబేళాలతో పాటు కార్పొరేట్ కంపెనీల్లో పెద్దయెత్తున పశువధ జరుగుతోంది. వయస్సు మళ్లిన ఆవులు, గేదెలతోపాటు వట్టిపోయినవాటిని కబేళాలకు అమ్మేస్తున్నారు. కబేళాలకు తరలించే పశువులకు ఎక్కువ మొత్తంలో ధరలు రావడంతో పలువురు రైతులు, వ్యాపారులు పశువులను కబేళాలకు అమ్మడానికి ఆశక్తి చూపిస్తున్నారు. పశువుల సంతల్లో ధరలే కబేళాలకు తరలించే పశువులకు కూడా ఉండడంతో కబేళాలకు పశువుల తరలింపు అధికంగా ఉంది. వాస్తవానికి వయస్సు మీరిన పశువులను మాత్రమే కబేళాలకు తరలించవలసి ఉన్నప్పటికీ ఇటీవల పాలిచ్చే పశువులను కూడా కబేళాలకు తరలించేస్తున్నారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఉత్తరాంధ్ర జిల్లాలనుంచి ఎక్కువగా తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడితోపాటు పలు ప్రాంతాలకు పశువుల తరలింపు జరుగుతోంది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఉన్న పెద్ద కబేళాలకు కూడా ఎక్కువ సంఖ్యలో పశువులను తరలిస్తున్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో పశువులను వధించి మాంసాన్ని ఇతర శరీర భాగాలను ఎగుమతులు చేసే ముఠా పోలీసులకు పట్టుబడింది.

**చిన్నవాహనంలో పదుల సంఖ్యలో పశువులు...**

కబేళాలకు తరలించే వాహనంలో పశువులు కన్నీరు పెడుతున్నాయి. చిన్న వాహనంలో ఎక్కువ సంఖ్యలో పశువులను కుక్కి కబేళాలకు తరలిస్తున్నారు. దీంతో వాహనంలో పశువులు గాయాల పాలవుతున్నాయి. వాహనంలో కుదుపుల్లో ఒక పశువుపై మరో పశువు పడిపోయి శరీరమంతా రక్తమయమవుతోంది. నీరు, తిండిలేక రోజులతరబడి వాహనాల్లో అల్లాడుతున్నాయి. జాతీయరహదారిపై వాహనాల్లో ఇటువంటి సంఘటనలు నిత్యం దర్శనమిస్తుంటాయి. మండుతున్న ఎండలతో గుక్కెడు నీళ్లకోసం బిక్కచూపులు చూస్తున్నాయి. వాస్తవానికి కబేళాలకు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పశువులను తరలించేటపుడు వాటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవలసిఉంది. వాహనాల్లో తక్కువ సంఖ్యలో మాత్రమే పశువులను తరలించవలసి ఉంది. వాహనంలో పశుగ్రాసంతో పాటు నీటి తొట్టెను ఏర్పాటుచేయాలి. ఒక పూట వాహనంలో ప్రయాణించిన పశువులకు కొంతసేపు నీడ ఉన్న చోట విశ్రాంతి నివ్వవలసి ఉంది. పశువుల రవాణాదార్లు మాత్రం ఇవేమీ పట్టించుకోవడంలేదు. రెండు మూడురోజుల పాటు తిండి, తాగునీరు లేకుండా వాహనాల్లో పశువులను ఉంచడంతో కొన్ని పశువులు మృత్యువాత పడుతున్నాయి. పోలీసులు కూడా వాహనాల్లో పశువుల తరలింపు తమ దృష్టికి వచ్చినపుడు మాత్రమే స్పందిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పలువురి సమాచారం మేరకు జాతీయరహదారిపై పశువుల వాహనాలను అదుపులోకి తీసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తున్నారు.



## అందరి కృషితోనే ఎంపి.. భవిష్యత్‌లో ఎమ్మెల్యే కావచ్చేమో?

### 'అందలం' కన్నా అభిమానం' మిన్న - ఆత్మీయ సమావేశంలో ఎంపి భర్త శివప్రసాద్



కొయ్యూరు, ఏప్రిల్ 13, ప్రభావార్త

అందరి సహకారం, కృషితోనే గొడ్డేటిమాధవి అరకుపార్లమెంటుసభ్యురాలు అయిందని, భవిష్యత్‌లో ఎమ్మెల్యే కావచ్చునేమోనంటూ? అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. గురువారం ఆయన ఫౌండేషన్ ప్రతినిధులు, స్నేహితులుతో కలిసి మండలంలోని కాట్రగెడ్డలో ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు పదవులుకన్నా అభిమానం ముఖ్యమన్నారు. తమను అభిమానించే విలేకరులంటే తమకు ఎనలేని అభిమానమని, అందునా ఎంపి మాధవి సొంతమండలమైన కొయ్యూరు విలేకరులంటే మరింత అభిమానమన్నారు. అందుకే రూ.1లక్షతో మండలవిలేకరుల సంక్షేమనిధి ఏర్పాటుచేయనున్నట్టు వివరించారు. ఈ నిధిని విలేకరులకు అనారోగ్యం ఏర్పడినప్పుడు అత్యవసర చికిత్సకై వినియోగించవచ్చునన్నారు. తను ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఎటువంటి రాజకీయకోణం లేదని, తమకు మద్దతివ్వడం, ఇవ్వకపోవడమనేది ఎవరిష్టం వారిదన్నారు. ఇదిలా ఉండగా అరకుఎంపి మాధవి రానున్న ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీబరిలో ఉండనున్నట్టు ఇటీవలప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఆమె భర్తచేసిన ఈ వ్యాఖ్యలు కొంత ఆసక్తినిరేకెత్తిస్తున్నాయి. నేనుసైతం పేరుతో నిత్యం సేవాకార్యక్రమాలు చేస్తుండటంతో స్థానికంగా అరకు ఎంపి మాధవి, ఆమె భర్త శివప్రసాద్‌ల పట్ల ప్రజల్లో సదభిప్రాయం ఉన్నమాట వాస్తవమే. ఈ కార్యక్రమంలో వైసిపినేత సురేష్ పట్నాయక్, బిఎస్ఎన్ఎల్ అడ్వయిజరీ కమిటి సభ్యుడు నర్సి కిరణ్, ఫౌండేషన్‌ప్రతినిధులు, స్నేహితులు పాల్గొన్నారు.

## ఈదురుగాలుల బీభత్సం.. మండల కేంద్రం అతలాకుతలం

కొయ్యూరు, ఏప్రిల్13, ప్రభాతవార్త



గురువారం సాయంత్రం మండలకేంద్రంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల్లో ఈదురుగాలు భీభత్సం సృష్టించాయి. భారీ ఉరుములు, మెరుపులతో పాటు భీభత్స మైన ఈదురుగాలు వీయడంతో రాజేంద్రపాలెం, శింగవరం, సూరేంద్రపాలెం, కొయ్యూరు గ్రామాల్లోని పలువురిఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. రాజేంద్రపాలెంలో అప్పుడే అపిన ఉగ్గినరవికి చెందిన ఆటోపై భారీచింతచెట్టుపడి ధ్వంసమైపోయింది. కేవలం నిమిషాలముందు చింతచెట్టు ఆటోపై పడిఉంటే ప్రాణనష్టం సంభవించిఉండేది. అలాగే విద్యుత్‌వైర్లపై పలుచోట్ల చెట్లుపడిపోవడంతో విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అలాగే మామిడి, జీడిమామిడి నేలరాలి పోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇదిలా ఉండగా సుమారు గంటపాటు ప్రజలెవరూ బయటకు రావడానికి సాహసించలేకపోయారు.

## ఉపాధి కూలీలకు బడ్జెట్‌లో నిధులు పెంచాలి

### సిఐటియు నాయకులు గణిశెట్టి

పరవాడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



ఉపాది హామీ పథకంలో కూలీలకు ఇస్తున్న వేతనాలకోసం నిధుల కేటాయింపు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలో గల వెన్నలపాలెంలో ఉపాది హామి పథకంలో పనులు చేస్తున్న కూలీలతో సిఐటియు నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా గణిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతు ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో సంవత్సరానికి రెండు లక్షల నలభై వేల కోట్లు కేటాయించాలని సంవత్సరానికి ప్రతి కుటుంభానికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కూలీలకు రోజుకు 600 వందలు కూలిగా ఇవ్వాలని, సమ్మర్ అలవెన్సు, గునపాముపార, మంచినీటి కోసం ప్రత్యేక అలవెన్సులు మంజూరు చేయాలని మస్టర్ పద్ధతిని ప్రవేశపెట్టి కూలీలకు రోజు చీటీలు అందించాలని కోరుతున్నామని అన్నారు. పని ప్రదేశంలో కూలీలకు నీడ కరువైయ్యిందని, వెంటనే టెంట్‌లు మంజూరు చేయాలని అన్నారు. ఇంకా ఉపాది హామి కూలీలు ఏదుర్కొంటున్న న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలని తాము ఆందోళన చేస్తున్నామని అన్నారు.

## ఎస్టీసెల్ అధ్యక్షుడ్ని పరామర్శించిన ఎస్టీ కమిషన్‌మెంబర్



కొయ్యూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

గతరెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మండల ఎస్టీసెల్అధ్యక్షుడు రీమెలగంగాధర్‌ను రాష్ట్రఎస్టీకమిషన్ మెంబర్ మత్యరాస విశ్వేశ్వరరాజు ఫోన్‌లో పరామర్శించారు. ప్రస్తుతం ఎండలతీవ్రత అధికంగా ఉన్నందున ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధతీసుకోవాలని, ఆరోగ్యం కుదుటపడ్డాక పార్టీకార్యక్రమాల్లో పాల్గొనాలని గంగాధర్‌కు ఫోన్‌లో సూచించారు. కార్యక్రమంలో మండలవైసిపినేతలు నీలాపుసూరిబాబు, ఉల్లిరామ్మూర్తి, గోకిరిగ్రామ సచివాలయ కన్వీనర్ రామరాజు తదితరులు ఎస్టీసెల్ అధ్యక్షులు గంగాధర్ ఇంటికివచ్చి పరామర్శించి వెళ్లారు.

## రానున్న విద్యాసంవత్సరంలో 40 లక్షల మంది పిల్లలకు జగనన్న విద్యాకానుక సీఎం లక్ష్యం

### రాష్ట్ర సమగ్ర శిక్షసంచాలకులు జినాంచారయ్య

పాయకరావుపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త



రానున్న విద్యాసంవత్సరంలో రాష్ట్రప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 40 లక్షల మంది పిల్లలకు జగనన్న విద్యాకానుక అందచేస్తున్నట్టు రాష్ట్ర సమగ్రశిక్ష సంచాలకులు జినాంచారయ్య తెలియజేశారు. పాయకరావుపేటలో ఈ సంధర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ 1వ తరగతి విద్యార్థులకు వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు తెరచేనాటికి వీటిని అందచేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గాంధీ, మండల పీటీఐల అధ్యక్షులు బిగోవిందరావు పాల్గొన్నారు.

## జగన్ పరిపాలన సువర్ణయుగం

### ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



పాయకరావుపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్ళ కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్ళులా జనరంజకంగా పరిపాలన సాగించారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. పాయకరావుపేట మండల కార్యాలయం ఆవరణలో రూ 61.80 లక్షల నిదులతో నిర్మించిన గ్రామసచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు, గ్రామసచివాలయం సిబ్బంది ద్వారా ప్రజలకు ప్రభుత్వపథకాలు నేరుగా అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ పరిపాలన స్వర్ణయుగం కంటే మించిన సువర్ణయుగంగా చెప్పారు. అన్ని సామాజిక వర్గాలను ఒకేత్రాటిపైకి తీసుకువచ్చి వారికి అవసరమయ్యే సంక్షేమ అభివృద్ధిపథకాలను అందచేస్తున్నట్టు తెలిపారు. నిరుపేదల గుండెల్లో జగన్ చిరస్మరణీయులుగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి లంకసూరిబాబు, జిల్లాపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, వైకాపానాయకులు గారాప్రసాద్, పెదపాటి మేఘరంజన్, కాదా రామకృష్ణ, కేశనకుర్తి సత్తిబాబు, దోమాడ సుందరరావు, ఎంఆర్ఓ జయప్రకాష్, ఎండీఓ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో ఒకరు మృతి : మరొకరికి తీవ్రగాయలు

మాకవరపాలెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు సంభవించిన విద్యుత్ ఘాతానికి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఈమేరకు గురువారం మృతినికి కుటుంబ సభ్యులు స్థానికులు అందించిన సమాచారం ప్రకారం మండలంలోని ముసిడిపాలెం గ్రామంలో ఒక ఇల్లు నిర్మాణ సమయంలో పనిచేస్తున్న కార్మికులకు విద్యుత్ తీగలు తగలడంతో ఘోరప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బుచ్చన్నపాలెం గ్రామానికి చెందిన రుత్తల కన్నబాబు(35) అక్కడ కక్కడే మృతిచెందగా చామంతిపురం గ్రామానికి చెందిన షేక్ రహీమ్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. తీవ్రగాయాలు అయిన రహీమ్‌ను విశాఖపట్నం కెజిహెచ్‌కి తరలించారు. కాగా మృతుడు కన్నబాబు భార్య రుత్తల చెల్లయ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు కేసునమోదు చేసారు. మృతుని శవపంచనామా చేసి నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. దీనికి సంబందించి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## జగన్ ప్రభుత్వంలో లబ్ధి పొందని కుటుంబమనేది లేదు



మాకవరపాలెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త

జగనన్నే మన భవిషత్ కార్యక్రమంలో భాగంగా తామరం గ్రామంలో వైసిపి నాయకులు హారిబాబు అధ్వర ంలో ప్రతీ ఇంటికి వెళ్లి సర్వేచేసారు. ఈమేరకు గురువారం మండలంలోని తామరంలో జరిగిన కార్యక్రమంలో హారిబాబు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పధకాలు అందని కుటుంబమే లేదన్నారు. అన్నివర్గాలు వారు సంతృప్తి చెందేలా ఎన్నో విన్నూతనమైన సంక్షేమ పధకాలు తీసుకువచ్చిన ఘణత ముఖ్యమ ంత్రి జగన్‌కే చెల్లిందన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు పథకాలు అందాలంటే దళారీ వ్యవ్యస్థ ఉండేదనా న్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి పథకం ప్రారంభిస్తే అసొమ్ము నేరుగా అబ్ధిదారులని ఖాతాలో జమ అవుతున్న విషయం ప్రతీ ఒక్కరూ గమనించాలన్నారు. కార్య క్రమంలో భాగంగా తామరంలోని గడప గడపకు తిరిగి మరీ పధకాలు వివరాలు అమలు తీరుపై క్షుణంగా చెబుతున్నారు. కార్యక్రమంలో పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గోన్నారు.

## కించిలిలో ఆడంబరంగా 'జగనన్న మా భవిష్యత్'

### వైసిపి సంక్షేమ పాలనే శ్రీరామరక్ష -వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ

కొయ్యూరు, ఏప్రిల్13, ప్రభాతవార్త



గురువారం మండలంలోని ఆడాకుల పంచాయితీ, కించిలిలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పిలుపు మేరకు వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వేజగన్' కార్యక్రమాలను ఆడంబరంగా నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి గత టిడిపిప్రభుత్వపాలనకు, ప్రస్తుత వైసిపిప్రభుత్వపాలనకు మద్యగల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమపధకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని అడిగితెలుసుకున్నారు. వైసిపిపాలనే పార్టీకి, రాష్ట్రప్రజలకు శ్రీరామరక్షఅని వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ అభిప్రాయపడ్డారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరలా సిఎంగా జగన్‌నే ఆశీర్వదించాలని కోరారు. ప్రతిఇంటిపై మా నమ్మకం నువ్వేజగన్ స్టిక్కర్లను అంటించారు. ఇందులోని నెంబర్‌కు మిస్‌డ్‌కాల్‌చేసి ప్రభుత్వానికి సూచనలు,సలహాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ గాడిఅచ్చిరాజు, పిఎసిఎస్ చైర్మన్ అప్పనగజ్జయదొర, గృహసారధులు, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

## నేల బాగుంటేనే పంట బాగుంటుంది

### వ్యవసాయ అధికారి ఉమాప్రసాద్



నక్కపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

రైతులు భూసారపరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులు యాజమాన్యం పాటించుకోవాలని మొక్కల పెరుగుదలకు 16 పోషకపదార్థాలు అవసరమని మోతాదుకు మించి ఏపోషకపదార్థామైనా వాడితే ఖర్చు ఎక్కువై దిగుబడి తగ్గి ఆదాయం తగ్గుతుందని వ్యవసాయశాఖాఅధికారి ఉమాప్రసాద్ తెలిపారు. అందువల్ల ఏపోషకపదార్థం ఎంత వెయ్యాలి అన్న విషయం తెలుసుకుని వ్యవసాయం చేస్తే దిగుబడిపెరిగి ఆదాయం పెంచుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. మట్టినమూనాను సేకరించేటప్పుడు నేలరంగును బట్టి రకాన్ని బట్టి మెరకపల్లాలను అనుసరించి నమూనాను సేకరించాలని అన్నారు. ఐదుఎకరాలకు ఒకనమూనాను సేకరించాలని తెలిపారు. నమూనా చేను దున్నిన తర్వాత ఎరువు వేయకముందు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన ఎరువులను వాడటం వల్ల పర్యవరణం కాపాడుకోవచ్చునని తెలిపారు. వీటిపై గురువారం దేవవరం రైతుభరోసా కేంద్రంలో ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. తదుపరి క్షేత్రస్థాయిలో మట్టినమూనాలు తీసే విధానం వివరించారు.

# మంత్రసాని లేదా మిడ్‌వైఫ్ పేరు పెద్దగా ఇప్పుడు గ్రామాల్లో వినబడుతోందా?

5వ పేజీ తరువాయి

తోడ్పడేవారు ఇప్పుడు ఈ పనిని ఆసుపత్రుల్లో శిక్షణపొందిన నర్సులు లేదా నర్స్ కం మంత్రసానులు అంకితభావంతో చేస్తున్నారు. ఇంగ్లీషులో మంత్రసానిని మిడ్‌వైఫ్ అని పిలుస్తారు. రాష్ట్రంలో దేశంలో ఎంబీబీఎస్ చదివాక గైనకాలజి కూడా పూర్తి చేసిన వైద్యులు అందుబాటులో లేని రోజుల్లో మంత్రసానులే కాన్పులు చేసేవారు. ఇంకా చేస్తున్నారు. ఇప్పుడు దేశంలోని ఆధునిక ఆసుపత్రుల్లో నర్సు మిడ్‌వైఫ్ పేరుతో 20లక్షల మందికి పైగా పనిచేస్తున్నారు. ఇంకా ఆగ్సియలరీ నర్స్ మిడ్ వైఫ్ (ఏఎంఎం-సహాయక నర్సు మంత్రసానులు) పేరుతో దాదాపు 9 లక్షల మంది పనిచేస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్యూహెచ్ ఓ) అంచనా ప్రజారోగ్య రంగంలో మంత్రసానితనానికి ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం 2023 చివరి నాటికి మరో 85వేల మంది మిడ్ వైఫ్ ను నియమించాలని నిర్ణయించింది. మంత్రసానుల సేవల వ్యవస్థను బలోపేతం చేయడానికి నిధులు సమకూర్చడం అనేది అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యసాధనకు పెట్టుబడులు పెట్టడం వంటిదని కూడా డబ్ల్యూహెచ్ఓ ప్రశంసించింది. శిశు, బాలింత మరణాల నివారణకు తోడ్పడుతున్న మంత్రసానులు ఇండియాలో ఏటా 35వేల మంది గర్భంతో ఉన్నప్పుడు కాన్పు సమయంలో ప్రసవం తర్వాత మరణిస్తున్నారు. తల్లి గర్భంలో 2,72,000 శిశువులు కన్నుమూస్తుండగా, 5,62,000 మంది పసికందులు చనిపోతున్నారు. ఈ మరణాల్లో చాలా వరకు సంబవించకుండా ఉండాలంటే మంత్రసానుల సేవలు గర్భిస్థాయిలో వినియోగిచుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. గర్భిణులుగా ఉన్న సమయం మొత్తంలో ప్రసూతి, ప్రసవం తర్వాత స్త్రీలకు వెన్నంటి ఉండే మిడ్ వైఫ్స్ నమ్మకస్తులైన స్నేహితులుగా సేవలందిస్తున్నారు. ఆరోగ్యకరమైన గర్భధారణకు ప్రసవం ఆడపడుచులకు సానుకూల అనుభవంలా ఉండడానికి మంత్రసానులు కీలకపాత్ర పోషిస్తున్నారు.సురక్షితమైన శక్తివంతమైన మంత్రాసానితనంతో 83 శాతం బాలింత మరణాలు, గర్భస్థ శిశు మరణాలు, ముక్కుపచ్చలారని నెలల పిల్లల చావులను నివారించవచ్చని ప్రపంచవ్యాప్తంగా మన అనుభవాలు చెబుతున్నాయి. మళ్లీ ఉగాండా మహిళ ఇవా రంగాలో విషయానికి వస్తే ఆమె తన 23ఏళ్ల సర్వీసులో అక్కడ ఆసుపత్రుల్లో ప్రసవాలు బాగా పెరగడానికి, కాన్పులు, ఎలాంటి చిక్కులు లేకుండా పూర్తవడానికి ఎనలేని సేవలు అందించారు. మంత్రసానితనం అనేది ఇవాకు కేవలం వృత్తి మాత్రమే కాదు, ఇది అమెకు జీవన సాఫల్యం నేను పెరిగి పెద్దయ్యాక మంత్రసాని కావడానికి దేవుడు నన్ను సృష్టించారు. మిడ్ వైఫ్‌గా పనిచేయడానికి శిక్షణ పొందాను. ఇది నా డీఎన్ఏ లోనే ఉంది అదే నేను, అంటూ బిల్ గేట్స్‌తో అన్నారు. ఇవా నంగాలో ఇవా చేసిన అనన్య కృషి ఫలితంగా పేద ఆఫ్రికా దేశమైన ఉగాండాలో మంత్రసానుల సంఖ్యతోపాటు వారి పని పరిస్థితులు చాలా చాలా మెరుగయ్యాయని గేట్స్ తన బ్లాగులో వివరించారు. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువ ఉన్న ఇండియాలో కూడా మంత్రసానుల సేవలు ఇంకా విస్తరించి ఈ ఆరోగ్య సేవల వ్యవస్థను బలోపేతం చేస్తే మహిళలకు శిశువులకు ఎంతో మేలు జరగుందనడంలో సందేహం లేదు.

# లేళ్లకు ఝలక్...

5వ పేజీ తరువాయి

ఫ్యామిలికి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కట్టబెట్టడం జరిగింది. వార్డులోని వైసీపీ కార్యకర్తలకు వేధింపులు ఇంకా ఉండవని పార్టీలోని అందరూ ఒకతాటిపైకి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో గాజువాక నియోజక వర్గంలో అత్యధిక మెజార్టీ తేవడానికి వార్డు నుంచి శక్తివంతమైన కృషి చేస్తామని కార్యకర్తలు దామా అభిమానులు తెలియపరుస్తున్నాను దామా తనయుడికి కమ్మ డైరెక్టర్ పదవి రావడం కార్యకర్తలు, సంబరాలు, నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా వైసీపీ పెద్దలు నిజమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులకు న్యాయం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### వైవి సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దామా కుటుంబం

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా దామా సుమంత్‌చౌదరి నియమించారు. ఈ నేపథ్యంలో మూడు జిల్లాల ఇంచార్జి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అధికార పూర్వకంగా పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ విధంగా తన తనయుడు సుమంత్‌చౌదరిని కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ వై.వి.సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో దామా సుబ్బారావు మాట్లాడుతూ వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీ కొరకు కష్ట పడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2024లో తిరిగి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రావటానికి కృషి చేస్తామని తెలిపారు.

# శరవేగంగా సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం బూడి

5వ పేజీ తరువాయి

వ్యయంతోను విజయనగరం జిల్లా ముశిరం నుంచి కొత్త భూమి సెంటర్ కలుపుతూ కోట్ల రూపాలయలతో నిర్మస్తున్న తారురోడ్ల పనులను ఆయన కాలినడకన బైక్‌పై వెళ్ళి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను ఎక్కడ అసంపూర్ణంగా ఉండటానికి వీలులేకుండా పనులు సాగాలని క్రమబద్ధంగా పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పనులను పరిశీలిస్తున్న మంత్రి వెంటా ఎంపిపిరెడ్డి, జగన్‌మోహన్ మండల ఇంజనీర్ బాలాజీ, పింద్రంగి గ్రామ సర్పంచ్ రామలక్ష్మమ్మ ఎంపిపి నెక్కల గోపి తదితరులు పాల్గొన్నారు.

# స్కాముల్లో జగన్‌రెడ్డి ఆరితేరిపోయారు

5వ పేజీ తరువాయి

హయాంలో అడ్డుకోవాలని చూశారు కాని అది జరగలేదు జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి రామానాయుడు స్టూడియో స్థలంపై కన్ను పడింది ఇప్పుడు 17 ఎకాలు జీవీఎంసీ కమిషనర్‌కి ఆపర్ ఆఫ్ అటార్నీ ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది అని అన్నారు. దగ్గుపాటి సురేష్ జీవీఎంసీ కమిషనర్‌కి మార్ట్ గేజ్ ఎలా ఇస్తారు అని ప్రశ్నించారు. అసలు దీని ఆంతర్యం ఏంటి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్టూడియో ప్రమోషన్ కిచ్చిన స్థలాన్ని లేఅవుట్ ఎలా ఇస్తారు రెండేళ్లుగా ప్రయత్నించి ఈనెల 10న రిజిస్ట్రేషన్ జరిపించారు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్‌కి సురేష్ బాబు లే అవుట్ సబ్మిట్ చేశారు. ఇద్దరిలో ఎవరిది తప్పయితే వారిని అరెస్ట్ చేయ్యాలి. తప్పు చేసిన కమిషనర్‌కి కలెక్టర్‌కి ప్రమోషన్ ఇచ్చింది. ప్రభుత్వం జగన్ స్కామ్‌ల్లో ఇదో పెద్ద స్కామ్ అని అన్నారు. కీ వ్యహారంపై టీడీపీ న్యాయ పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ వ్యవహారాంపై టీడీపీని బెదరించి విశాఖలో విలువైన స్థలాలు లాక్కుంటారు. దేశంలో గొప్ప పెదవాడిగా జగన్ పేరు తెచ్చుకున్నాడు. రాష్ట్రంలో నడిచేది ప్రభుత్వమా లేక ఫిష్ మార్కెట్టా అని ఎద్దేవా చేశారు.

# గడప గడపలో సంక్షేమం సంతోషం...

5వ పేజీ తరువాయి

ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేట్టలేదని ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకు వెళ్లి ప్రజలును కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని పరిస్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు 48వ వార్డు ఇంచార్జి నీలిరవి, డైరెక్టర్ రాయుడు శ్రీను, 46వ వార్డ నాయకులు బలిరెడ్డి గోవింద్, చిన్న దుర్గాభవాని, శ్రీను, యన్ వి రమణ, యస్ రామారావు కె.రామారావు నారాయణరెడ్డి అప్పలరెడ్డి, రమణారెడ్డి దేవి, విజయలక్ష్మీ సీనియర్ నాయకులు షేక్, బాబ్జి, వెంకటేష్ గురువోజి, కృపా తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి

5వ పేజీ తరువాయి

జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాకా అమ్మఒడి వల్ల చదివించుకోగలుగుతున్నాం అవ్వా తాతయ్యలు, ఫించన్ ఒకటో తేదీన ఇంటికి తెచ్చి ఇస్తున్నారు చిరు వ్యాపారానికి జగనన్నే చేయూత ఇంటి వద్దకే వైద్యసేవలు అందించడం ఇలా ఒకటి కాదు ఎన్నో పథకాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేవిధంగా అమోఘమైన పరిపాలన చేస్తున్నారు. అని ప్రజలే మాట్లాడటం చాలా ఆనందంగా ఉంది. అంతేకాదు రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్‌సీపీ 175 స్థానలలో గెలిపించుకోని మరలా జగన్మోహన్‌రెడ్డిని సీఎంగా ఉండాలని ప్రజలందరితో నేను కూడా కోరుకుంటున్నానని కాయల వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# ఉక్కు ప్రైవేటీకరణ నేను ఆపలేను

5వ పేజీ తరువాయి

తీసుకోవలసిన నిర్ణయం కాదని పాలసీ మేటర్ గనుక కాబినెట్‌కి మాత్రమే అధికారం ఉందని తేల్చి చెప్పేసరికి యూనియన్ నాయకులు కంగు తిన్నారు. మంత్రి మాట్లాడిన మాటల్లో ప్రైవేటీకరణ తమ తక్షణ ప్రాముఖ్యత కాదని స్పష్టంగా చెప్పారు. దీన్ని మీడియా తప్పుగా అర్థం చేసుకుని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయిందని వార్త ఇచ్చింది. ఉక్కు ప్రైవేటీకరణ అంశాన్ని కేంద్రం నిజంగా వెనక్కు తీసుకుంటే అటువంటి ప్రకటన ప్రధాని మోడీనో, హోమ్ మంత్రి అమిత్‌షా నో ప్రకటిస్తారు గాని ఇలా సాదా సీదాగా ఒక సహాయ మంత్రి నోటి ఎలా ఈ ప్రకటన వస్తుందని అనుకున్నారంటూ సీనియర్ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# చెరువు గట్టు ఆక్రమణదారులపై చర్యలకు వెనకంజ

5వ పేజీ తరువాయి

చెరువు సర్వే చేయకపోవడంతోనే ఆక్రమణపై నిర్ధారణకు రాలేకపోతున్నామని రెవెన్యూ సిబ్బంది అంటున్నారు. దీనిపై తహశీల్దార్ ప్రకాశరావును వివరణ కోరగా చెరువు గట్టు భూమి ఆక్రమణకు గురి అయ్యిందని తమకు వచ్చిన ఫిర్యాదులు మేరకు తమ సర్వెయిర్‌ను వెంటనే చెరువు భూములు సర్వే చేసి హద్దులు నిర్ణయించమని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. మండలంలో ప్రభుత్వ భూములు, వాగులు, గెడ్డలు ఆక్రమించిన వాటిని తొలగించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టనున్నామని తెలిపారు.

# పోలవరం ప్రాజెక్ట్‌లో పనులను వేగవంతం చేసిన అధికారులు

**పోలవరం ప్రభాతవార్త.** పోలవరం ప్రాజెక్ట్‌లో అతిముఖ్యమైన దయాఫ్రాంవాల్ సమీపంలో ఇసుకతో పుల్‌ఫిల్లింగ్ ఈ సీజన్‌లో పూర్తి చేసే విధంగా పనులు వేగవంతం చేసారు. భారి సంఖ్యలో లారీలను ఏర్పాటు, ఇక్కడ పనులను వేగవంతం చేసారు. ఈ సీజన్‌లో 75శాతం పనులు పూర్తి చేస్తామని జలవనరుల శాఖా మంత్రి రాంబాబు తెలిపారు. తీనికి సుమారుగా 20వేలకోట్ల దాక ఖర్చు అవుతందని మీడియా సాక్షిగా తెలిపారు. అయితే ఈ సీజన్‌లో గోదావరి వరద వచ్చినప్పటికి ఎగువ కాఫర్ ధాంలు పూర్తి చేయడం వల్ల ఇక్కడ పనులకు అడ్డం ఉండదని ఇరిగేషన్ అధికారులు తెలియజేసారు. ఇక్కడ పనులు పూర్తయిన అనంతరం ఢయాఫ్రం వాల్ పనులు కుడా మొదలు పెడాతామని అధికారులు తెలియజేసారు. పోలవరం ప్రాజెక్ట్‌లో మట్టి కట్ట పనులు రాయి కట్టుబడి పనులు జరుగుతున్నాయి, పోలవరం ప్రాజెక్ట్‌లో పనులు వెగవంతంగా చేసినప్పటికి80 టిఎంసిల గోదావరి వరదనీరు ట్విన్ టన్నెల్స్‌ద్వారా కుడి కాలువ ద్వార కృష్ణనదికి చేరాలి. 2009సం.లో అగిపోయిన టన్నెల్ పనులు ఈ ప్రభుత్వంలో మొదలుపెట్టారు. దేవరగొంది నుండి మామిడిగోంది 826మీ.ల కోండ గృహ పనులు మొదలు పెట్టి వేగవంతం చేస్తున్నామని డిఈ బాలకృష్ణ తెలిపారు. మామిడిగోంది నుండి తోటగోంది వరకు 750మీ.ల పనులకు సంబంధించి పనులు కుడా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఉత్సాహాంగా జాతీయస్థాయి ఒంగోలు గిత్తల బలప్రదర్శన

**వినుకొండ (పల్నాడుజిల్లా), ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** వినుకొండ మండలంలోని మదమంచిపాడు గ్రామంలో ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఒంగోలు గిత్తల బలప్రదర్శన ఉత్సాహంగా ప్రారంభమయ్యా.ఇ బుధవారం రెండు పాల పళ్ళ సైజు విభాగంలో పోటీలు జరిగాయి. మొత్తం 32 జతలు పాల్గొనగా మొదటి 10 స్థానాల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు, షీల్డ్‌లు కమిటీ నిర్వాహకులు అందజేశారు. మొదటి బహుమతి గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండబాలవారిపాలెంకు చెందిన జీపీ చౌదరి, గూడవల్లి లక్ష్మీ వీక్షితా చౌదరి ఎడ్ల జత కైవసం చేసుకుంది. 650 కిలోల బండను 10 నిమిషాల్లో 4వేల అడుగుల దూరం లాగి రూ. 24 వేలు సొంతం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పత్తిపాడు, పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామాలకు చెందిన పమిడి అంజయ్య, నక్కా బాలరామకృష్ణయాదవ్‌ల జత 3750 అడుగులు లాగి ద్వితీయ బహుమతి పొందాయి. అలాగే కృష్ణా జిల్లా గన్నవరంకు చెందిన జొన్నలగడ్డ తాతారావు ఎడ్లు 3వ స్థానం, 4వ స్థానంలో నంద్యాల డోన్, కర్నూలు జిల్లా కృష్ణగిరికి చెందిన వెంకటేశ్వర్లు, వినయ్‌యాదవ్ ఎడ్లు, కడవ జిల్లా కలశపాడుకు చెందిన బట్టిపోతుల శంకరయ్య ఎడ్లు 5వ స్థానం, 6వ స్థానంలో నర్సరావుపేటకు చెందిన పోతురాజుయాదవ్ ఎడ్లు, 7వ స్థానంలో పల్నాడు జిల్లా యడ్లపాడుకు చెందిన పోపూరి వెంకట సుబ్బారావు ఎడ్లు విజేతలుగా నిలిచాయి. తదుపరి నాలుగు పళ్ల విభాగంలో పోటీలు జరగనున్నట్లు కమిటీ సభ్యులు సుబ్బారావు, కృష్ణారెడ్డి, కుంటా కోటిరెడ్డి, హనుమంతరావు పేర్కొన్నారు.

# టిడిపి క్యాడర్‌లో ఉత్సాహాన్ని ఇచ్చిన నారా లోకేష్ పర్యటన

## - ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన

## -23 రోజులు, 303 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర

**అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టిన పాదయాత్రకు మంచి స్పందన లభించింది. టిడిపి క్యాడర్‌లో జోష్ నింపింది. టిడిపి ద్వితీయ, జిల్లా స్థాయి నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23 రోజుల పాటు యువగళం పాదయాత్ర కొనసాగింది. జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, స్థానిక ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ పాదయాత్ర కొనసాగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 46వ రోజు అంటే మార్చి 18న నారా లోకేష్ పాదయాత్ర మొదలై 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 23 రోజుల పాటు 303 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. హిందూపురం, మడకశిర, కళ్యాణదుర్గం, రాయదుర్గం, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలు మినహా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని శాసనసభ స్థానాలను టచ్ చేస్తూ లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రకు టిడిపి నాయకులు, కార్యకర్తల నుండి మంచి సపోర్ట్ లభించింది. ఇటీవల మూడు పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాలను టిడిపి మద్దతుదారులు గెలుచుకున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఇక వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని బావనతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి నేతలు సర్వశక్తులు ఒడ్డారు. రోజుకు దాదాపు 20 లక్షల రూపాయలు పాదయాత్రకు ఖర్చు చేసుకున్న టిడిపి నేతలు కూడా వున్నారు. టికెట్లు తమకే దక్కాలనే ఉద్దేశ్యంతో కొన్ని నియోజకవర్గాల్లో పోటీపడి లక్షలకు లక్షలు ఖర్చు చేసి చేయివాత పెట్టుకున్న టిడిపి నేతలు కూడా వున్నారు. ఈ నేపథ్యంలో యువగళం పాదయాత్రలో లోకేష్ దృష్టిలో పడేందుకు నియోజకవర్గాలకు చెందిన యువనాయకులు గట్టిగా ప్రయత్నించడం విశేషం. సీనియర్ టిడిపి నాయకులు కూడా లోకేష్ కనుసన్నల్లో వుండేందుకు పాదయాత్రలో కొందరు జోరుగా ప్రయత్నాలు చేయడం తరుచూ కలిసేందుకు, తరుచూ పాదయాత్రలో పాల్గొనేందుకు ప్రయత్నం చేయడం టిడిపిలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టిన పాదయాత్రతో టిడిపిలో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లు అయింది. ఇదిలా వుండగా నారా లోకేష్ పాదయాత్రలో ప్రతి వంద కిలోమీటర్లకు ఒక వరం ఇస్తూ ముందుకు సాగారు. కదిరి నియోజకవర్గం చిన్నయ్యగారిపల్లి వద్ద పాదయాత్ర 600 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆ ప్రాంతంలో టెంపుల్, టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పెనుకొండ నియోజకవర్గం గొట్టూరు వద్ద 700 కిలోమీటర్లు చేరిన సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాలకు హంద్రీనీవా నుండి తాగునీరు, సాగునీటి కోసం ఎత్తిపోతల పథకాన్ని అమలు చేస్తామని హామి ఇచ్చారు. శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మర్తాడు వద్ద 800 కిలోమీటర్లు పాదయాత్ర చేరిన సందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే చీనీ ప్రాసింగ్‌యూనిట్ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. ఇదిలా వుండగా గతంలో టిడిపి అధికారంలో వున్నప్పుడు చేసిన పథకాల వద్ద ఒకవైపు సెల్ఫీ తీసుకున్నారు. పెనుకొండ సమీపంలోని కియా ఫ్యాక్టరీ వద్ద లోకేష్ సెల్ఫీ తీసుకుని తమ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఇది తీసుకొచ్చాము మీరేమి చేశారని సవాల్ విసిరారు. ఇదేవిధంగా ధర్మవరం, తాడిప త్రి ప్రాంతాల్లో ఇసుకను అక్రమంగా తరలించి ఎమ్మెల్యేలు కోట్లు సంపాదిస్తున్నారని ఇసుక టిప్పర్ల వద్ద, ఇసుక తవ్వకాల వద్ద నారా లోకేష్ సెల్ఫీ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్ర సందర్భంగా నియోజకవర్గాల వారిగా వివిధ సామాజికవర్గాల వారిని కలుసుకుంటూ కుప్పలు తెప్పలుగా హామీలు ఇస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అమలు చేసిన పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను కొనసాగిస్తామని నారా లోకేష్ చెబుతూ రావడం గమనించతగ్గ విషయం.

# 17న సిఎం జగన్ నార్పలకు రాక భారీ ఏర్పాట్లలో అధికారయంత్రాంగం

**అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 17వతేదీన అనంతపురం జిల్లా నార్పలకు వస్తున్నారు. జగనన్న వసతిదీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఎం రానున్నారు. నారా లోకేష్ పాదయాత్ర జిల్లాలో ముగిసిన నేపథ్యంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనకు వస్తే ఏమి మాట్లాడతారో అన్నది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సిఎం పర్యటన అధికారికంగా ఖరారైంది. వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 17న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 8.30గంటలకు బయలుదేరి 8.50 గంటలకు సిఎం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 9 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి బయలుదేరుతారు. ఉదయం 10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో అనంతపురం జిల్లా నార్పలలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 10.20 నుండి 10.30 గంటల వరకు అక్కడే ప్రజాప్రతినిధులను కలుసుకుంటారు. ఆ తరువాత నార్పల క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసే సభకు కారులో బయలుదేరుతారు. ఉదయం 11 నుండి 12.30 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 12.45 గంటలకు నార్పలలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని కొంతసేపు ప్రజాప్రతినిధులతో మాట్లాడుతారు. మధ్యాహ్నం 1.10 గంటలకు హెలికాప్టర్‌లో నార్పల నుండి పుట్టపర్తికి వెళ్లి అక్కడినుండి ప్రత్యేక విమానంలో గన్నవరం వెళతారు. మధ్యాహ్నం 2.50 గంటలకు సిఎం తన నివాసానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి నేతృత్వంలో అధికారయంత్రాంగం సిఎం సభ విజయవంతానికి భారీ సన్నాలుచేస్తోంది. సిఎం సభ విజయవంతానికి గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు.

# గురుదక్షిణామూర్తికి విశేషాలంకారాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. గురువుకు దండాలు పెడుతూ వరాలకై మొకరిల్లారు భక్తులు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరిం చారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్ఓ శ్రీనాథ్, శ్రీనివాసరాజు, సురేష్ భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# చెరువుల వద్ద మొక్కలు నాటిన అధికారులు.... సంపద కేంద్రం పరిశీలన..



నక్కపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మండలంలోని కాగిత ఊర చెరువు వద్ద ఉన్న గట్లపై మొక్కలను మండల స్థాయి అధికారులు గురువారం నాటారు. చెరువుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవోపీఆర్డి వెంకట నారాయణలు వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు. చెరువులను ముందుగా పరిశీలించి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టమని, మండలంలోని ప్రధానమైన చెరువుల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తెలిపారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి మండల కేంద్రంలో సుందరంగా తీర్చిదిద్దిన చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని వారు పరిశీలించారు. కార్యదర్శి పివిపి రాజశేఖర్‌కు నిర్వహణ విషయమై పలు సూచనలు చేశారు. గ్రామంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాగిత కార్యదర్శి నరసింహారాజు సచివాల సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించాలి

## జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నివారణ అధికారి



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ఖచ్చితంగా వైద్య సిబ్బంది నిర్వహించాలని జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నివారణ అధికారి టి.విశ్వే శ్వరరావు నాయుడు అన్నారు. మండలంలో పరిధిలో గల కిలగాడ, రూడకోట పిహెచ్‌సీలను గురువారం జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నివారణ అధికారి టి.విశ్వేశ్వరరావు నాయుడు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మలేరియా క్షయ, కుష్టు, టైఫాయిడ్ వ్యాధుల నమోదు రికార్డులను తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో మాట్లాడి గిరిజన గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం ముంచంగిపుట్టు సిహెచ్‌సి ఎస్ఎన్‌సీయూ కేంద్రంను పరిశీలించి, రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. సీహెచ్‌సీలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నివారణ అధికారి టి.విశ్వేశ్వరరావు నాయుడు మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానం గిరిజన గ్రామాల్లో ఖచ్చితంగా నిర్వహించాలని వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండడం వల్ల సత్వరమే వైద్యం అవసరమైన మందులు అందించే అవకాశం ఉంటుందని, వ్యాధులతో నడవలేని, కదలలేని రోగుల పరిస్థితి ముందే గుర్తించి ఆసుపత్రులకు తరలించాలని ఆయన అన్నారు. రానునన్న ఎపిడమిక్ సీజన్ కోసం ముందస్తుగానే మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు నమోదు అయ్యే గ్రామాలను గుర్తించి స్ప్రేయింగ్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని, వైద్య సేవలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో కైలాష్, వైద్యాధికారి రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ సమాన హక్కులు



చోడవరం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

భారతదేశానికి చెందిన మనమంతా అంటూ భారత రాజ్యాంగం ప్రారంభమవుతుందని ప్రేమ సమాజం ప్రసాదరాజు, ముఖ్య అతిధి అడ్వకేట్ వెంకటరావు, ముఖ్య వక్త కందర్ప విశ్వనాథ్ డీన్ ఆంధ్ర యూనివర్సిటీ తదితరులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమంతా అన్న మాటకు ఎంతో లోతైన అర్థముందని, భాషలకు అతీతంగా ఎలాంటి వివక్షతకు తావులేని సామాజిక సమానతను, అందరకిఈ సమాన అవకాశాలను, సమాన హక్కులను భారత రాజ్యాంగంలో కల్పించిందన్నారు. మతం, కులం ఆధారంగా వివక్షచూపడాన్ని నిషేధించడం, ఉపాధి సంపాదించడంలో నమూనావకాశాలకు పూచీ పడడతో పాటు రాజ్యాంగంలోని అధికరణం 15(4), 16(4), 16(ఎ) సామాజికంగా విద్యపరంగా వెనుక బడిన కొన్ని వర్గాల వారికి ప్రత్యే సదుపాయాలు కల్పించారని తెలిపారు.

# ఆర్థిక అవసరాలను తీర్చే నువామ వెల్త్ మేనేజ్‌మెంట్

జగదాంబ, ఏప్రిల్ 13,ప్రభాతవార్త

సంపన్న వర్గాల ఆర్థిక అవసరాలను తీర్చే నువామ వెల్త్ మేనేజ్‌మెంట్ వ్యక్తిగత సంపద విభాగం నువామ వెల్త్ నేడు తన ఎయుఎని రూ.2.5లక్షల కోట్లకు చేర్చే లక్ష్యంతో ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించింది. నువామా వెల్త్‌హెడ్ అధ్యక్షుడు రాహుల్‌జైన్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సిఎంఐఈ నివేదిక ప్రకారం భారతదేశం ఈ దశాబ్దం చివరికి 10 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారేందుకు సిద్ధంగా ఉందన్నారు. టైర్1 నగరానికి వెలుపల మనం చూస్తున్న వ్యవస్థాపక గ్రోత్ ఇంజిన్ దీనికి ప్రధానంగా దోహదపడుతుంది. నువామా వ్యాపారాలు వినియోగదారులకు సంపద సృష్టి ఉత్పాదక అవకాశాలను నిజంగా ఊహించడానికి సరైన తెలివితేటల దృక్పథాన్ని అందించగలదని తెలిపారు. నువామా వెల్త్ ఒకే ఉత్పత్తి కేంద్రీకృత పంపిణి ఫ్రాంచైజీ నుంచి పూర్తిస్థాయి సంపద నిర్వహణ విభాగానికి మారందన్నారు. హైబ్రిడ్ సర్వీసింగ్, మల్టీప్రొడక్ట్ సేవలు కూలీకరించిన పరిష్కారాల చుట్టు దాని ప్రధాన ఫిలాసఫీ ద్వారా ఉన్నతమైన నుభవాన్ని అందిస్తుందని తెలిపారు.

# ఘనంగా అంబేడ్కర్, పూలే జయంతి వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

స్థానిక రామచంద్ర థియేటర్ జంక్షన్ అంబేడ్కర్ సర్కిల్ వద్ద మహాత్మాపూలే -భారతరత్న అంబేడ్కర్ జయంతి వేడుకలు హిందూ షెడ్యూల్‌కులాల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోనిగణేష్ ఆధ్వర్యలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు భారత రిజర్వేషన్ల ఉపరిరక్షణ సమితి అధ్యక్షుడు గుడాల సత్యనారాయణ మురిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధులుగా తెలుగదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీస్, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి పీలా గోవిందసత్యనారాయణ హాజరై జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ ఈ మహానీయుల త్యాగఫలితమే నేడు ఈ దేశ ప్రజలు పొందుతున్న స్వాతంత్ర్య ఫలాలు పొందుతున్న స్వాతంత్ర్య ఫలాలు అన్నారు. పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ అంబేడ్కర్, పూలేలు ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి సబ్బవరపు గణేష్, టిడిపి వాణిజ్య విభాగం కార్యదరిశమారే సతీష్, లంబా శ్రీనివాస్, చెన్నామూర్తి, మాదికొండ మాణిక్యాలరావు, పూడి త్రినాధరావు, పోలారపుత్రినాధరావు, బోడి వెంకట్రావు, కుప్లిఇ జగన్, కోల్ని రామకృష్న, మళ్ళ శివనారాయన, గంగాధర్ యోగరాజు, మరియమ్మ, కాకర కనకరత్నం, ఆదిలక్ష్మి తదితరు దళిత నాయకులు పాల్గొన్నారు.

# గడివేములలో గుప్త నిధుల కోసం తవ్వకాలు

**గడివేముల, ఏప్రిల్13, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని గని గ్రామ సమీపంలో ఉన్న గ్రామ సరిహద్దులో ఎరమల కొండలలో వెలిసిన స్వయంభూ రంగస్వామి ఆలయ ఆవరణలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన సంఘటన గురువారంనాడు వెలుగులోకి వచ్చింది. ఆలయ చైర్మన్ నల్లల ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగస్వామి ఆలయం వైపుగా గొర్రెలు మేపడానికి వెళ్లిన వ్యక్తులకు ఆలయం వద్ద గల పెద్ద కోనేటి ఉత్తర దిశలో గల ప్రహారీగోడ పడిపోయిందన్న సమాచారం తనకు అందించారని, వెంటనే ఆలయం వద్దకు చేరుకొని పరిశీలించగా ఆలయం వద్ద ఉన్న పెద్దకోనేరు ఉత్తరభాగం ప్రహారీగోడ నందు తవ్వకాలు జరిగాయని, గత మూడు రోజులక్రితమే ఈ సంఘటన జరిగినట్లు ఉందని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు అనుమానం ఉందని వ్యక్తం చేశారు. గతంలో కూడా ఉండుట్ల రంగస్వామి ఆలయం వద్ద గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. గతంలో కూడా ఆలయ ఆవరణలో గుప్త నిధుల తవ్వకాలు జరిగాయని, పురాతన ఆలయాలకు రక్షణ కరువు అయ్యిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందని, ఇటువంటి సంఘటనలు పునరావృత్తంగాకుండా అధికారులు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో గురువారం గాంధీగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ, వాల్తేర్ రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి, మనోజ్ సాహూ తదితరులు

## కొత్తపాలెం జంక్షన్‌లో చలివేంద్రం ప్రారంభం



యలమంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ కొత్తపాలెం జంక్షన్ లో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండుతున్న ఎండలకు ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు అవసరమని మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం రోడ్డు జంక్షన్‌లో గురువారం ఆర్ట్ ఆఫ్ లివింగ్, కొత్తపాలెం యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్త, స్థానిక కౌన్సిలర్ రాపేటి సంతోష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగానే ప్రారంభమైన ఎండల కారణంగా వడగాల్పులు పెరగడంతో ప్రజలకు అవసరమైన మంచినీటి చలివేంద్రాలు ప్రారంభించి ప్రజలను సేద తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ ఆడారి గంగాధర్, గ్రామ పెద్దలు ఆడారి భాస్కర్, దేవాలయ కమిటీ చైర్మన్ రాపేటి గణేష్, వీఆర్వో మంగపతి రావు, గ్రామస్తులు ఆడారి జోగేశ్వరరావు, దాడి లక్ష్మణరావు, పిల్లా శ్రీను, రాపేట్ నాగు, రాజాన నాగు, మల్ల రమణ, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీ వ్యూహ లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవం

యలమంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



యలమంచిలి మండలం ములకలాపల్లి గ్రామం మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) నందు శ్రీశ్రీ వ్యూహ లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పదకొండవ బ్రహ్మోత్సవంలో భాగంగా రెండవ రోజు ఉదయం 8గం.కు యాగ శాలలో ద్వారా ఆరాధన చతుస్థానార్చన మహాకుంభ స్థాపన అగ్ని ప్రతిష్ట మూలమంత్ర హవన పారాయణాదులు ఉదయం 10:30 నుండి నవ కలశ స్వప్న తిరుమంజనము మధ్యాహ్నం 12 గంటల నుండి తీర్థ ప్రసాద గోష్ట సాయంత్రం ఐదు గంటలకు నుండి త్యాగశాలలో నిత్యారాధన మూలమంత్ర ఆవన పారాయణధులు రాత్రి 7గం.కు శ్రీనివాస కళ్యాణం ఉత్సవం సందర్భంగా ఎదుర్కోలు ఉత్సవం రాత్రి 8గం.కు హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద నిర్వహించారు. ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ విహెచ్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమం మై హోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు కుమారి దంపతుల చేతులమీదుగా నిర్వహించడం జరుగుతుందని వైస్ చైర్మన్ జూపల్లి వినోద్ కుమార్ భార్గవి దంపతులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు. శుక్రవారం స్వామివారి కళ్యాణోత్సవం అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ప్రమాదవశాత్తు నదిలో పడిన వ్యక్తి మృతి

యలమంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

యలమంచిలి మండలం జంపపాలెం గ్రామంలో శారదా నదిలో పడి ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలియజేసిన వివరాలు ప్రకారం గురువారం జంపపాలెం గ్రామానికి చెందిన వెలగా అప్పారావు(47) మధ్యాహ్నం శారదా నది ఒడ్డున కాళ్ళు చేతులు శుభ్రం చేసుకోవడానికి దిగగా ప్రమాదవశాత్తు నదిలో పడటంతో ఈతరాక మునిగి చనిపోయినట్లు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపారు.

## యధేచ్ఛగా నల్ల ఇసుక దోపిడీ.. చోద్యం చూస్తున్న అధికారులు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

సముద్ర తీర ప్రాంతంలో ఉండే నల్ల ఇసుక దోపిడీ దొంగల అక్రమాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడం దేనికి సంకేతమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అతి విలువైన, సహజ సిద్ధమైన నల్ల ఇసుక కొంతమంది అక్రమార్కుల చేతుల్లోకి వెళుతుందని దీనివలన పర్యావరణానికి తీవ్రమైన ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని గంటా నూకరాజు అన్నారు. అతి విలువైన ఖనిజాలకు నిలయాలు నల్ల ఇసుక అని అన్నారు. ప్రభుత్వ అధికారుల నియంత్రణ లోపం కారణంగా నల్ల ఇసుక దోపిడీకి గురవుతుందని అన్నారు. తీరంలో ఇసుకరేణువులు ఉండటం కారణంగా సముద్రం ముందుకు చొచ్చుకు రాకుండా ఉంటుందని, మత్స్య సంపద కూడా విస్తారంగా ఉత్పత్తి అవుతుందని గంటా నూకరాజు తెలిపారు. అంతేకాకుండా నల్ల ఇసుక అనేక విలువైన ఖనిజ లవణాలు కలిగి ఉంటుందని ఇన్ని ఉపాయోగాలు కలిగిన ఇసుక ఇంత దోపిడీకి గురవుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. కోస్తా తీర ప్రాంతంలో విస్తారంగా లభించే అతి విలువైన ఖనిజ సంపద కలిగిన నల్ల ఇసుకపై అధికారులు తగిన పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ఖనిజాలు వెళ్లకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలకు అధికారులు మౌనం వెనుక అంతరార్థం ఏమిటనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని, ఇప్పటికైనా అధికారులు మౌనం వీడి తగినవారిపై చర్యలు తీసుకోవాలని గంటా నూకరాజు అధికారులను కోరారు.

## ఉద్యాన సహాయకులకు మట్టి పరీక్ష శిక్షణ



భీమునిపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

భీమిలి మండలం, మజ్జివలస రైతు భరోసా కేంద్రంలో ఉదయం భీమిలి మండల గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు మట్టి పరీక్ష శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం క్షేత్ర స్థాయిలో రైతులు సమక్షంలో మట్టి నమూనా సేకరణ విధానాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరములుగా భూసార పరీక్ష సేకరణ కార్యక్రమం జరగలేదని, ఇపుడు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఈ సీజన్ నుంచి మట్టి నమూనాలు సేకరించి వాటి ఫలితాలు ఆధారంగా రైతులు సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటించేటట్లు చేయాలని తెలిపారు. అలాగే ప్రతీగ్రామంలో రైతుభరోసా సిబ్బంది మట్టి నమూనాలు ఎలా సేకరించాలి భూసార పరీక్షలు అనుసరించి తద్వారా ఎరువుల వాడకంను తగ్గించి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలి అంటే ప్రతి ఒక్క రైతు భూసార పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు. ప్రతి గ్రామ వ్యవసాయ సహాయకులు విధిగా క్షేత్ర స్థాయిలో మట్టి నమూనాలు సేకరించాలని అదే విధంగా భూసారం పరిరక్షణలో ప్రతి రైతు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. భూసార పరీక్ష ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మన్మథరావు, జిల్లా శిక్షణ అధికారి సి.హెచ్.సుబ్రమణ్యం, జిల్లా భూసార పరీక్ష విభాగం ఎడిఎ శ్రీదేవీ, భీమిలి మండల వ్యవసాయాధికారి బి.శివకోమలి పాల్గొన్నారు.

## ఉన్నత చదువులతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

భీమునిపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



ఒకటవ వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట సందర్శన సమయంలో మండల విద్యాశాఖాధికారిణి బాలామణి మాట్లాడుతూ బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు తన స్వచ్ఛంద సంస్థ సాయి సంహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని ఐదవ తరగతి విద్యార్థులకు అలాగే మండలంలోని మరి కొంతమంది ఐదో తరగతి విద్యార్థులకు 30 మందికి తన సొంత జీతంలోని డబ్బులతో నవోదయ మెటీరియల్, నవోదయ పరీక్ష ఫీజు అలాగే ఉచితంగా నవోదయ హాల్ టికెట్ సుమారుగా రూ.15వేలతో సహాయం అందించడమే కాకుండా ప్రతిరోజు పాఠశాల అనంతరం అదనంగా గంట నుండి రెండు గంటల వరకు ఉచిత నవోదయ శిక్షణ కూడా అందిస్తున్నారని తెలిపారు. ఒకపక్క ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూ, మరోపక్క సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం బాలామణి విద్యార్థులకు నవోదయ మెటీరియల్‌తో పాటు హాల్ టికెట్ అందించారు. ఉపాధ్యాయుల విద్యార్థులతో పాటుగా మధ్యాహ్న భోజనాన్ని భుజించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి ప్రతి తరగతిలోని విద్యార్థులతో ముచ్చటించారు. సంగ్రహణాత్మక మూల్యాంకనం-2కి విద్యార్థులను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్‌లో దాదాపు 20 వేల మంది ప్రజలు సమావేశమవ్వగా, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తున్న వారిపై కాల్పులు జరపగా వందలమంది మరణించారని తెలియజేస్తూ జలియన్ వాలాబాగ్‌లో అమరులైన వారిని ఒకసారి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిన్నింటి నాగమణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికిల మానసాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి స్టీల్ గేట్లు ఏర్పాటు



పద్మనాభం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం ఎంపీపీ కే.రాంబాబు తనసొంత నిధులతో రూ.57వేలను వెచ్చించి మద్ది గ్రామంలో ఉన్న రామాలయానికి గురువారం స్టీల్ గేట్లని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది గ్రామ సర్పంచ్ బి.సన్యాసమ్మ, బి.సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బి.శ్రీను, మద్ది గ్రామ ఆరో వార్డు మెంబర్ తాలాడ శ్రీను, వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు బి.ఎర్నాయుడు, కనకల ప్రకాష్, బక్క మోహన్ పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పద్మనాభం ఎంపీడీవో

పద్మనాభం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో ఉన్న రెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని గురువారం పద్మనాభ ఎంపీడీవో ఎం.విజయ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ముందుగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టీలు పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా చేపట్టిన నవరత్నాలు లబ్ధిదారులకు చేరవుతున్న విషయాలను పరిశీలించారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్‌లు లబ్ధిదారులకు సకాలంలో చేరుతున్నవి లేనివి తెలుసుకున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాల మంజూరులో అలసత్వం ప్రదర్శించకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలలో ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ ఈఓఆర్ డి.ఉషారాణి పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 1600 కేజీల రేషన్ బియ్యం పట్టివేత

పద్మనాభం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామం జంక్షన్లో బుధవారం అర్ధరాత్రి వేళ అక్రమంగా తరలిస్తున్న 1600 కేజీల రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు పద్మనాభం క్రైమ్ ఎస్ఐ ఆర్ మల్లేశ్వర రావు తెలిపారు. వివరాలు ప్రకారం విశాఖపట్నం పూర్ణ మార్కెట్ చెందిన గొర్లె దేవరాజు, భీమిలికి చెందిన కిలారి అభిషేక్‌లు ఇరువురు అశోక్ లేలాండ్ ఏపీ 39టియు 6014 వాహనం ద్వారా 40 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వేళ నైట్ డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బంది వాహనం చెక్ చేయగా అందులో 40 బస్తాల రేషన్ బియ్యం ఉన్నవని వెంటనే ఈ వాహనాన్ని పోలీస్ స్టేషనుకు తీసుకువచ్చి కేసు నమోదు చేశామని పద్మనాభం క్రైమ్ ఎస్సై ఆర్ మల్లేశ్వర రావు తెలిపారు.

## ముత్యాలమ్మ ఉత్సవ సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్

### టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఫినునివేర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లీగల్ అడ్వైజర్ సుర్ల అప్పారావు పిలుపు

చింతపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



మన్యం ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాన్ని పురస్కరించుకుని వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని ఫినునివెర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లీగల్ అడ్వైజర్ సుర్ల అప్పారావు గురువారం తెలిపారు. ఈనెల 17 నుండి 20 వరకు నిర్వహించనున్న ముత్యాలమ్మ ఉత్సవం సందర్భంగా 16, 17 తేదీలలో రెండు రోజులపాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నామని, ఈ క్రీడలలో పాల్గొనేందుకు కేవలం చింతపల్లి మండలంలోని ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 15వ తేదీ లోపు టీమ్‌ల పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ రుశుము రూ.500గా నిర్ణయించడం జరిగిందని, విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5వేలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకై 8985373650, 9492259766 నంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## సీతంలో జై భీమ్ జయంతి వేడుకలు



మాధవధార, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలనకై పోరాడిన వీరుడు, రాజ్యాంగ శిల్పి డా.భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల గ్రంథాలయ అధికారిణి డా.లెంక సత్యవతి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నవ సమాజ, సమ సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేయాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తదితర సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఎన్నో ఇబ్బందులను, వివక్షతను, పేదరికాన్ని ఎదుర్కొంటూనే దేశ విదేశాలలో అత్యున్నత విద్యను అభ్యసించి, డాక్టరేట్ పట్టానందుకొని, భారత రాజ్యాంగాన్ని ప్రగతి పట్టాలెక్కించిన డా.భీమ్‌రావ్ చిరస్మరణీయుడు, ఆరాధ్యనీయుడు అని పేర్కొన్నారు. ఈ సభలో పలువురు విద్యార్థులు ఎస్.హేమలత, జె.వి.కె.హిమశ్వేత, బి.నందిని డా.భీమ్‌రావ్ జీవిత ఘట్టాలను ప్రశంసిస్తూ విద్యార్థులు భీమ్‌రావ్ గుణగణాలను అలవర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డా.మజ్జి శశి భూషణ్‌రావు ప్రసంగిస్తూ డా.భీమ్‌రావ్ దీక్షను స్వీకరించి ఆచరించిన ప్రతి విద్యార్థి ఒక ఉత్తమ వ్యక్తిగా మాత్రమే కాక అత్యున్నత శక్తిగా ఎదగగలడని తన ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటిస్తూ సభకు హాజరైన విద్యార్థులకు, సిబ్బందికి తీపి గుర్తుగా మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని డా.భీమ్ రావ్ చిత్రపటాన్ని పూలదండలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఇంతటి స్ఫూర్తి గల సభను ఏర్పాటు చేసినందుకు గాను సిబ్బందిని అభినందిస్తూ కళాశాల అధినేత బొత్స సత్యనారాయణ, సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ సందేశాలు పంపారు.

## శ్రీకృష్ణ రాయబారం పద్య నాటకాన్ని జయప్రదం చేయండి

మాధవధార, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



శ్రీకృష్ణ రాయబారం పద్య నాటకాన్ని జయప్రదం చేయాలని, హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు కోరారు. ఈ సందర్భంగా గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. విశాఖపట్నం పోర్టు ఆర్థిక సహాయంతో ఈనెల 14న సాయంత్రం 6.30గం.కు సీతారామ కళ్యాణ మండపంలోఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే, బిసిహెచ్ మసీన్, దాడి సత్యనారాయణ హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం ప్రముఖ రంగస్థలం నటులు ఎస్.కె మిశ్రోను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పోర్టు ఉద్యోగులు, డిఎల్‌బి ఉద్యోగులు, పింఛన్‌దారులు, కళాకారులు, కళాభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

## సీతంలో గ్రామరథాన్ కార్యశాల సర్టిఫికేట్ ప్రదానోత్సవం



మాధవధార, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు గ్రామరథాన్ పేరుతో నిర్వహించబడిన ఆంగ్ల కార్యశాలలో భాగంగా విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెనడాకు చెందిన హుయిజాంగ్ యాంగ్, శివ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హుయిజాంగ్ యాంగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే భాష ఆంగ్లం అని అందువలన ఆంగ్లంలో మంచి పరిజ్ఞానం కొత్త దేశాలకు వెళ్లేందుకు మార్గనిర్దేశం చేస్తుందని, అలాగే భాష దేశాల మధ్య అంతరాన్ని దూరం చేస్తుందని, ప్రతిఒక్కరూ విస్తృత గుర్తింపును పొందే అవకాశాన్ని కల్పిస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు జరిగిన వర్క్‌షాప్ క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఆంగ్ల భాషను బాగా అవలోకనం చేసుకోవడం వలన విద్యార్థులు వారి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, డీన్ ఆర్ అండ్ డి డా.నరేంద్ర కుమార్, ఆంగ్ల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు

పాడేరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వర రావు పిలుపు నిచ్చారు. గురువారం కొత్త పాడేరు గ్రామంలో బీజేపీ పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్త పాడేరు గ్రామంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు కలిసి 100 మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణం కాపాడుకోవడానికి తనవంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లల పుట్టిన రోజులు, తదితర సందర్భాలలో మొక్కలు నాటి సంరక్షణ చేపడితే ప్రతి గ్రామం ఉద్యానవనంగా మారుతుందన్నారు. ఉత్తరాంధ్ర గిరిజన మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా, మండల ఉపాధ్యక్షులు దూరు గంగాధర్, 280 బూత్ అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు, 281 బూత్ కార్యదర్శి కిల్లో రమేష్ నాయుడు, సభ్యులు గంగపూజరి సింహాచలం, పాంగి విజయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జిల్లా హాకీ జట్టు ఎంపిక

యలమంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

హాకీ ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంతో హాకీ సత్య సాయి జిల్లా అసోసియేషన్ 13వ హాకీ ఆంధ్రప్రదేశ్ సీనియర్ మెన్ ఇంటర్ డిస్ట్రిక్ ఛాంపియన్‌షిప్ 2023 పోటీలు సత్య సాయి జిల్లా ధర్మవరంలో ఈ నెల ఏప్రిల్ 21 నుండి 24 వరకు జరుగుచున్నందున ఈ పోటీలలో పాల్గొను అనకాపల్లి హాకి జిల్లా జట్టు ఎంపిక పోటీలు వన్ డే టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహణ 14న శుక్రవారం యలమంచిలి ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో మధ్యాహ్నం 3గం.కు జరుగునని జిల్లా జట్టు ఎంపికలో పాల్గొను అనకాపల్లి జిల్లాలోని హాకీ క్రీడాకారులు 1 జనవరి 94 తర్వాత జన్మించిన వారు అర్హులని, అర్హులైన ప్లేయర్స్ ఈ ఎంపిక పోటీలలో పాల్గొనాలని పుట్టిన తేది ధ్రువ పత్రాలు ఆధార్ 10వ తరగతి సర్టిఫికెట్ చూపించాలని అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కో-ఆర్డినేటర్ కొటారు నరేష్ తెలిపారు. జిల్లాకు ఎంపికైన జట్టు 20న బయలుదేరి 21 నుండి జరుగు రాష్ట్ర టోర్నమెంట్‌లో పాల్గొంటుందని తెలిపారు.

## రోణంకి గోపాల క్రిష్ణ సేవలు మార్గదర్శకం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు ఏప్రిల్ 13, ప్రభాతవార్త

గిరిజనాభివృద్ధికి నిబద్ధతతో విధులు నిర్వహించిన ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ సేవలు మార్గదర్శకమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఐటిడిఏ పిఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై అమరావతిలోని ల్యాండ్ సర్వే సెటిల్‌మెంట్ విభాగానికి గోపాలక్రిష్ణకు గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడతూ కొత్తగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతా రామరాజు జిల్లాకు ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఏడాది నుండి చక్కని సహకారం అందిస్తున్నారని చెప్పారు. వివిధ శాఖల అధికారులు ఐటిడిఏ పిఓకు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చక్కని సహకారం అందిస్తున్నారని దానిని కొన సాగించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు మాట్లాడుతూ గోపాల క్రిష్ణ ఐటిడిఏ పిఓగా చెరగని ముద్ర వేసారని అన్నారు. విద్య, వ్యవసాయం, ఉద్యానవనం, సంక్షేమ పథకాల అమలులో సమర్థవంతంగా విధులు నిర్వహించారని చెప్పారు. సివిల్ సర్వీస్ అధికారిగా విధుల్లో చేరిన అనతికాలంలో అభివృద్ధికి విశేష కృషి చేసారని అన్నారు. అన్ని శాఖల అనుబంధంతో అభివృద్ధికి ముందడుగు వేసారని పేర్కొన్నారు. సీనియర్ ఐఎఎస్ అధికారులు సాయిప్రసాద్, సిద్ధార్థ్ జైన్లను ఎప్పుడు కలిసిన పాడేరు గిరిజన ప్రాంతం గురించే మాట్లాడతారని చెప్పారు. ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ రోణంకి గోపాలక్రిష్ణలో అరుదైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయని ప్రశంసించారు. ఆయన చెపట్టిన విద్య, వైద్యం, మిషన్ కనెక్ట్ పాడేరు, మిషన్ ఏకలవ్య కార్యక్రమాలను కొనసాగిస్తానన్నారు. బదిలీపై అమరావతిలోని ల్యాండ్ సర్వే సెటిల్‌మెంట్ విభాగానికి అదనపు సంచాలకులుగా వెళుతున్న రోణంకి గోపాల క్రిష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పని చేయడం గిరిజనులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తానని చెప్పారు. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, ఆచార వ్యవహారలపై అవగాహన పెరిగిందన్నారు. అవకాశం ఉంటే మరొకసారి అల్లూరి సీతారామ రాజు జిల్లాలో సేవలందించాలని ఉందన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్లు వి.వినయ్ చంద్, డా.ఎ.మల్లిఖార్జున, అల్లూరి సీతారామ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నేతృత్వంలో పనిచేసి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ కాంతిలాల్ దండే డైరెక్టర్లు రంజిత్ భాషా, గంధం చంద్రుడు, చిన వీరభద్రుడు. జాహ్నవి మంచి సలహాలు, సూచనలు అందించారని అన్నారు. ఐటిడి ఏ పరిధిలో వివిధ శాఖల అధికారులు అందించిన సహకారంతో విజయవంతంగా విధులు నిర్వహించానని పేర్కొన్నారు. ఏజెన్సీలో మెగా మెడికల్ క్యాంపులు, జిల్లా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతోందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు శాలువాలు కప్పి సన్మానించారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు విఎస్ ప్రభాకర రావు, ఎం.వేంకటేశ్వరరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ ఎం.రాజు, కె.వేణుగోపాల్, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్య పడాల్, ఎస్‌డిసి వి.వి.ఎస్.శర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, పి.హెచ్.ఓ అశోక్, రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు గంగరాజు, గోపాలక్రిష్ణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఐటిడిఏ, వెలుగు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 21న పెన్షన్ అదాలత్ : జిల్లా ఖజానాధికారి ఆర్.ప్రసాద్‌బాబు

పాడేరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



ఈ నెల 21న పాడేరు కలక్టరేట్ సమావేశ మందిరంలో పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానాధికారి ఆర్.ప్రసాద్ బాబు తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న పెన్షన్ కేసులు, జిపిఎఫ్ కేసులను సమీక్షించి, పరిష్కరించేందుకు వీలుగా ఈ పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లా అధికారులు సమర్ధవంతంగా, నాణ్యమైన సేవలు సకాలంలో పింఛనుదారులకు జిపిఎఫ్ చందాదారులకు అందించుటకు డిడిఓలకు అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుండి విచ్చేసే ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ అవగాహన కల్పిస్తారని డిటిఓ వివరించారు. ఆ రోజు ఉదయం 10 నుండి సాయంత్రం 5గం. వరకు జరుగు ఈ అవగాహనా సదస్సును డిడిఓలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా జిల్లాకు చెందిన పింఛనుదారులు వారి కుటుంబ పెన్షనర్లు పెన్సన్, జిపిఎఫ్‌కు సంబంధించిన ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి పెన్షన్ అదాలత్‌కు హాజరుకావచ్చునని డిటిఓ సూచించారు. పింఛనుదారులు ఫిర్యాదు సమర్పించేటప్పుడు వారి పేరు, పదవీ విరమణ చేసిన సమయంలో వారి హోదా, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నంబర్, బ్యాంక్ వివరాలు, పదవీ విరమణ తేదీ, చిరునామాను టెలిఫోన్ నంబర్లతో సమర్పించాలని, పెన్సన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు, బ్యాంకుపాస్ బుక్ ప్రతి జత చేయాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పేదల గడపవద్దకే సంక్షేమ ఫలాలు : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

సీఎం జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైఎస్ఆర్ సిపిజిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ శ్రీకరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రావికమతం మండలం కొత్తకోట సచివాలయం-2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా అవినీతి లేనివిధంగా పథకాలను అందిస్తున్నారని ఈ పథకాలను మరింత సమర్ధవంతంగా పటిష్టంగా అమలు చేసేందుకు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు, సూచనలకోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మశ్రీ ప్రజలకు వివరించారు. అర్హత ఉండి సాంకేతిక, ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింపచేయాలని సంబంధిత శాఖాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలని గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేశారన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా, దళారుల జోక్యం లేకుండా, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా, ఇల్లు కదలకుండా అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**జగనన్న పాలన భేష్... గడప గడపకూ సంక్షేమం అడుగడుగునా ఆనందం**

కుల, మత, రాజకీయాలకు అతీతంగా జగనన్న పాలనలో అర్హులైనవారికి గడప గడపకు సంక్షేమ ఫలాలు అందుతుండడంపై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయంటూ లబ్ధిదారులు ఇంటింటా సంతోషం వ్యక్తం చేసి సీఎం జగన్‌కి శాసనసభ్యులు ధర్మశ్రీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు మండల కన్వీనర్ కంచిపాటి జగ్గారావు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్ముడు సత్యదేవ్ తలారి ఆదిమూర్తి, కోన లోవరాజు, పందల దేవదేవ, శీలం శంకర్రావు, కేదరశెట్టి గున్నాజీ, ఎంపీటీసీలు శంకర్రావు, పూడి దేవ, పైల చిన్నమ్మలు, సచివాలయ సిబ్బంది, స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వాడవాడలా జగనన్నే మా భవిష్యత్తు

మాడుగుల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగన్ అన్న భవిష్యత్ కార్యక్రమం వాడవాడరా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గల పార్టీల వారీగా కన్వీనర్లు గృహసారథులు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు వార్డు సభ్యులు పార్టీ కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా మాడుగులలో ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి, తాటిపర్తిలో సర్పంచ్ అల్లంగి సంజీవరావు గౌరీదేవి, ఎంకే వల్లాపురంలో సర్పంచ్, ఉప సర్పంచ్ కర్ణం రాము ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లిన డోర్ స్టికర్లు అంటిస్తూ కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తున్నారు. వాటిపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ రానున్న రోజుల్లో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మంత్రి ముత్యాల నాయుడుకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరుతున్నారు.

## రామాలయం నిర్మాణానికి రాయపురెడ్డి విరాళం



మాడుగుల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎల్.పొన్నవోలు పంచాయితీ నరసయ్యపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రూ.20,116 విరాళంగా అందజేశారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గురువారం ఆ గ్రామానికి వెళ్ళిన రాయపరెడ్డికి గ్రామస్తులు జనసేన నాయకులు స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి తనవంతుగా విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
శుక్రవారం, 14 ఏప్రిల్ 2023

# జగన్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారు

## – ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. గురువారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో 'జగనన్నే మాభవిష్యత్తు' ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గడచిన నాలుగేళ్ళలో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనేక పథకాలును అమలు చేశారని తెలిపారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలపై సీఎం జగన్ ఎక్కువగా దృష్టి సారించారని ప్రతీ ఏటా బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలను కేటాయిస్తున్నారని తెలిపారు. ఈరోజు ఏప్రాంతంలోకి వెళ్లినా జగనన్నే సీఎంగా ఉండాలని ఆయన తోనే మాభవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. గత చంద్రబాబు పాలనలో అలాగే ప్రస్తుతం జగన్ పాలనలో రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వ్యత్యాసాన్ని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, సర్పంచ్ సుంకరి ఈశ్వర రావు, వైసీపీ నేతలు సుంకరి బుల్లి, రాము, అర్జున్, శివప్రసాద్, గృహసారథులు పాల్గొన్నారు.

# గిరిజనులు వ్యవసాయ రంగంలో ఆర్థిక అభివృద్ధి చెందాలి



**పాచిపెంట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** భారతదేశంలో ఉన్న గిరిజనులందరూ వ్యవసాయ రంగంలో ముందంజ వేస్తూ ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆ దిశగ శాస్త్ర వేత్తల బృందం పనిచేస్తుందని ఎన్‌బిపిఐ ఆర్ బెంగళూరు డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎన్. సుశీల్ అన్నారు. మండలంలో గురువారం ఏజెన్సీ గిరిజన గ్రామమైన చిట్టెలబ గ్రామంలో గిరిజన ఉపప్రణాళికలో భాగంగా ఏరువాక కేంద్రం ఏర్పాటు చేశారు. విజయనగరం ఎన్‌బిపిఐఆర్ బెంగళూరు సమన్వయంతో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఆర్ఎఆర్ఎస్ అనకాపల్లి డాక్టర్ పి.వి.కె.జగన్నాథరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన రైతుల సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.ఎన్.సుశీల్ మాట్లాడుతూ గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి కావలసిన ఉపకారణములు అందిస్తామని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గిరిజన రైతులను కోరారు. పరిశోధన కేంద్రాల ఫలాలను శాస్త్రవేత్తల బృందం రైతుల క్షేత్రాలకు విస్తరిస్తారని వీటిని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని రాబోయే సంవత్సరాలలో కూడా ప్రణాళిక బద్ధంగా గిరిజనుల అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. అనంతరం సభాధ్యక్షులు డాక్టర్ పి.వి.కె.జగన్నాథ రావు మాట్లాడుతూ గిరిజన రైతులు తమ ఆర్థిక అభివృద్ధికి గ్రామాలలో తాము పండించే పంటలలో మెరుగైన సేద్య పద్ధతులు పాటించాలని కోరారు. మూటకూడు చిట్టెలబ తంగలం గ్రామ రైతులతో ఆయా గ్రామాలలో పండిస్తున్న పంటల వివరాలను తెలుసుకుంటూ పనస పిక్కల పొడి మధుమేహ రోగానికి ఎంతో ఉపయోగపడుతుందని ఈ పొడికి విదేశాలలో కూడా మంచి మార్కెట్ ఉందని దీనిని తయారు చేసి మార్కెటింగ్ చేయడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఆ దిశగా గిరిజన రైతులను సమన్వయం చేసుకొని కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల సర్పంచులు, రైతులు మాట్లాడుతూ చిరుధాన్యాలను ఎక్కువగా సాగు చేస్తున్నప్పటికీ తమకు కాఫీ తోటలపై ఎక్కువ ఆదాయం వస్తుందని కాబట్టి సిల్వర్ ఓక్ చెట్లను మరియు కాఫీ మొక్కలను సరఫరా చేయాలని కోరారు. శాస్త్రవేత్త డాక్టర్ కె. శ్రీదేవి మాట్లాడుతూ గిరిజన మహిళలు ఎక్కువగా కష్టపడి పని చేస్తారని పురుషులు, మహిళలు సమన్వయం చేసుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని ఈ ప్రాంత అభివృద్ధికి కావలసిన ఉపకరణాలను సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అందించడం జరుగుతుందని వాటిని వినియోగించే విధానాన్ని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల సహాయంతో ద్వారా తెలుసుకుని వినియోగించి అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం విజయనగరం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె.లక్ష్మణరావు రైతులకు జీవన ఎరువుల వినియోగాన్ని సుడోమోనాస్ ట్రైకోడెర్మా ద్రవరూప నత్రజని భాస్వరం, పొటాష్ ఎరువుల వినియోగాన్ని వివరించారు. ఏరువాక కేంద్రం విజయనగరం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ తేజశ్వరరావు మాట్లాడుతూ రైతులు సాగులో తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను ఏరువాక కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సాగు సమస్యలకు పరిష్కారాలను పొందాలని తమ శాస్త్రవేత్తల బృందం ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. గ్రామాల అభివృద్ధికి రైతులందరూ కలిసి మంచి ప్రణాళికలను సిద్ధం చేసుకుంటే తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికీ ఉచితంగా కొబ్బరి మొక్కలు ద్రవరూప జీవన ఎరువులు లింగాకర్షక బుట్టలు పసుపు పల్లేలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎం.స్రవంతి వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు మూటకూడు గరిసిగుడ్డి తంగలాం సర్పంచులు, రైతులు విఏఏలు కిరణ్ అనిల్, వినోద్ పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి




**పార్వతీపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై ప్రధాన ఎన్నికల అధికారి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు నమోదుకు వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉంటాయని, ఆ సమయంలో మరిన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ అంశం పరిశీలించాలని అన్నారు. డూప్లికేట్ ఓట్లు, ఒకే వ్యక్తికి ఎక్కువ ఎపిక్ కార్డులు, పలు చోట్ల ఓటు హక్కు ఉండటం వంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. 18,19 సంవత్సరాల యువతను ఓటర్లుగా నమోదుకు చర్యలు చేపట్టాలని , జనాభా, ఓటర్ల, జెండర్ నిష్పత్తిని గమనించాలని చెప్పారు. ఓటర్ల తొలగింపు సుమోటగా చేపట్టరాదని, సంబంధిత ఓటరుకు నోటీస్ జారీ చేసి నిర్ధారణ అనంతరం తొలగింపు చేయాలని అన్నారు. రెండు శాతం కంటే ఎక్కువగా తొలగింపులు ఉంటే ఉప తహశీల్దార్ లేదా తహశీల్దార్ విధిగా పరిశీలించాలన్నారు. నాలుగు శాతం కంటే ఎక్కువ నమోదులు ఉంటే ఓటరు నమోదు అధికారులు లేదా సహాయ ఓటరు నమోదు అధికారులు పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు ఉంటే గుర్తించాలని సూచించారు. 1819 సంవత్సరాల వయస్సు గల ప్రతిపాదిత ఓటరు జాబితా, నిరాశ్రయులు, ట్రాన్స్ జెండర్లు, ప్రిమిటివ్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్ జాబితాలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులను తరచూ మార్పు చేయరాదని అన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించి చర్యలు చేపట్టామని, ఓటర్ల తొలగింపును ఎన్నికల సంఘం సూచనల మేరకు చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్‌సి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత



**తెర్లాం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండలంలో 1998 డిఎస్సీ ద్వారా ఎంపిక కాబడిన 18 మంది ఉపాధ్యాయులు గురువారం మండల విద్యాశాఖాధికారి జె.త్రినాద్‌రావు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ ఉపాధ్యాయులందరూ మండలంలో గల వివిధ పాఠశాలలో బాధ్యతలు చేపట్టారు. 25 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఇప్పటికి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకం పొందినవారికి ఉపాధ్యాయ సంఘం తరవున సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనంపై పారదర్శకత తప్పనిసరి

## –స్టేట్ ఫుడ్‌కమిటీ మెంబర్ కాంతారావు



**బొబ్బిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజనంపై పారదర్శకత తప్పనిసరని స్టేట్ ఫుడ్ కమిటీ మెంబర్ కాంతారావు అన్నారు. గురువారం మండలంలో పట్టణంలో ముందుగా తారాక రామాకాలనీలో రేషన్‌డిపోను పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించనందున మెమోలు ఇవ్వాలని అన్నారు. రంగరాయిపురంలో పాఠశాలను పరిశీలించారు. అక్కడ మధ్యాహ్న బోజనం నిర్వహణపై ఆరాతీసారు. అనంతరం విద్యార్థులతో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి విజయలక్ష్మి, పిఓ విజయలక్ష్మి, సిఎస్‌డిటీలు సాయికృష్ణ,ఎస్ఎఓ చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన అవసరం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి, రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన ఉల్లిభద్రలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థు లతో మాట్లాడి ప్రతి తరగతిలో ఉండే పాఠ్యాంశాల మాదిరిగా ఆరోగ్య విద్య పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమని అన్నారు. కాలానుగుణంగా ఎటువంటి అనారోగ్య లక్షణాలు ప్రబలుతాయో, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రక్తహీనతపై అవగాహన కల్పిస్తూ హిమోగ్లోబిన్ శాతం ఎనిమిది కంటే తక్కువగా ఉంటే తీవ్రమైన రక్తహీనతగా పరిగణిస్తామని పరీక్షలు, కొన్ని లక్షణాలు ద్వారా గుర్తించ వచ్చని ముఖ్యంగా అలసట, గోళ్లు,నాలుక తెల్లగా పాలిపోవడం,ఆకలి మందగించటం, కాళ్ళు ఉబ్బడం, కీళ్ల నొప్పులు తదితర వాటి ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో వైద్య సిబ్బంది వెంటనే హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ప్రతిరోజూ వేయించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని, పౌష్టికాహారం తీసుకోవడం ఆవశ్యకమని డిఐఒ జగన్మోహనరావు సూచించారు. అనంతరం విద్యార్థు లకు వైద్య సిబ్బందిచే ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జె.అన్నపూర్ణ(ఇన్‌చార్జి), ఎం.జానకి, సూపర్ వైజర్ జయగౌడ్, ఎఎన్ఎం మాలతమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంవిజిఆర్‌లో ఘనంగా ముగిసిన

# 2023 నేషనల్ టెక్నికల్ స్టూడెంట్ సింపోజియం



**విజయనగరంటౌన్, ఏప్రిల్ 13 (ప్రభాత వార్త) :** ఎంవిజిఆర్ కాలేజీలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ వారు నిర్వహించిన రెండు రోజుల సెమినార్స్- 2023 నేషనల్ టెక్నికల్ స్టూడెంట్ సింపోజియం భారీ విజయంతో ముగిసింది. ఈ ముగింపు వేడుకకు భారత ప్రభుత్వంలోని ఎక్స్‌ప్లోజివ్స్ కంట్రోలర్ బి.రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, శ్రీవేద కన్సల్టెన్సీ సీఈఓ చైతన్య వర్మ, శ్రీవేద కన్సల్టెన్సీ సహ భాగస్వామి రామునాయుడు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. రవి కుమార్ మాట్లాడుతూ కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, పెట్రో కెమికల్స్, ఫార్మా ఇండస్ట్రీలో మంచి మంచి వేతనాలతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తుల కంటే కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థు లకు మంచి మంచి జీతాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేసారు. చైతన్య వర్మ మాట్లాడుతూ ప్రాసెస్ అండ్ సేఫ్టీ గురించి స్టూడెంట్‌కు అనేక విషయాలు గురించి తెలియపరిచారు. ఇండస్ట్రీలో జరిగే అనేక విషయములను, అనుభవాలను విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.ఎం.సి.శేఖర్, కన్వీనర్ ప్రొఫ్. బి.సర్వారావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలి



**పార్వతీపురం రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** స్థానిక శ్రీ సౌజన్య ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి ధవళ భాస్కరరావు గురు వారం ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ బిఎండబ్ల్యు సిబ్బందికి అవగాహన కల్పించారు. వ్యర్థాలను, పసుపు, ఎరుపు, నలుపు, నీలం, బిన్స్‌లో భద్రపరచి రెయిన్‌బో వారి వాహనం ద్వారా డిస్పోజ్ చేయాల న్నారు. ఆసు పత్రి పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సేవల వారీగా ఫీజుల వివరాలు బయట ప్రదర్శించా లన్నారు. మలేరియా, డెంగ్యూ పాజిటివ్ కేసులు వివరాలు డిఎంఅండ్‌హెచ్‌కు ఎప్పటి కప్పుడు తెలియజేయాలన్నారు. ఆయన వెంట వి.సన్యాసిరావు, సిబ్బంది శ్రీధర్, వాసు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల ఆకస్మిక తనిఖీ



**మక్కువ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనులను ఏపీఓ ఈశ్వరమ్మ పెదగాసిలలో మట్టి రోడ్డు నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఏపీఓ వేతనదారులతో మాట్లాడుతూ సమయపాలన పాటించి వేతన దారుడు ఉపాధి హామీ పనులను చేయాలన్నారు. నిర్దేశించిన కొలతల ఆధారంగా ఒక వేతన దారుడు ఒక క్యూబిక్ మీటర్ మట్టిని తవ్వాలని వేతన దారునికి ప్రభుత్వం 272 రూపాయలు చెల్లిస్తుందన్నారు.

# తాగునీటి బోరు ఏర్పాటుకు వితరణ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో గ్రామదేవత ముత్యాలమ్మ గుడి అభివృద్ధి పనుల్లో భాగంగా ఆ గ్రామానికి చెందిన వ్యాపార వేత్త, వైసిపి నాయకుడు ఎం.ఎం.నాయుడు ఉదారత చూపించారు. ఆలయం వద్ద తాగునీటి బోరు ఏర్పాటుకు నిదులు సమకూర్చారు. ఇందుకు సంబంధించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన నాయుడోరి కుటుంబీకులతో పాటు పలువురు గ్రామ పెద్దలు కూడా సహకరించారు.

# అభివృద్ధి చేస్తాం ఆదరించండి : ఎమ్మెల్యే బొత్స



**దత్తిరాజేరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నియోజక వర్గంలో బొత్స అప్పలనర్సయ్య అభివృద్ధి చేశారని ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. గురువారం సాయంత్రం సరయ వలస, పోరలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ అందిస్తున్న పథకాలను చదివి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీల కన్నా ఎక్కువ హామీలు అమలు చేశారని పార్టీలకతీతంగా కులమతాల తేడా లేకుండా అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కొనియాడారు. ప్రతిపక్ష పార్టీ అభివృద్ధి చూసి ఓర్వలేక బురదజల్లుతూ వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. ముఖ్యమంత్రి వచ్చినా ప్రజలలను ఆదరించేవారు ఉండరన్నారు. మీ ఇంటి వద్దకే తిరిగే ఎమ్మెల్యేలు ఎంపీలు ఏ ప్రభుత్వంలో ఉండరని ప్రజలు బాధలను అర్థం చేసుకునే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిని అటువంటి వ్యక్తికి మళ్ళీ సిఎం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, బీసీసెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ ఫణీంద్ర, గ్రామ సర్పంచ్ లక్ష్మి, పెద్దలు పాపారావు, రామునాయుడు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండువుగా కళస పూజ



**లక్కవరపుకోట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలోని సంగంవీధిలో నూతనంగా కోటిన్నర రూపాయల ఖర్చుతో నిర్మించిన శ్రీ పట్టాలమ్మ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం అత్యంత వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. గడచిన మూడు రోజులుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా గురువారం అమ్మవారికి కళస పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో కళశాలతో ఊరేగింపుగా అమ్మవారి గుడికి తరలి రాగ వేదపండితులు అక్కజోష్యుల శ్రీహరి శర్మ మహిళలుతెచ్చిన కళశాలలోని నీటితో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి గుడి నిర్మాణానికి ప్రధాన దాత అయిన సంగం గోవిందరావు, గ్రామం తరపున సన్మానించారు. నిత్యం అమ్మవారి సేవలో పాల్గొనే వెనుకోటి పోము మాస్టర్ దంపతులను, గోవిందరావును, గ్రామ తరపున సన్మానించారు. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అమ్మవారి లీలా విశేషాలను శ్రీహరిశర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# డిక్కీ చోరీలను చేధించిన సిసిఎస్ పోలీసులు



**విజయనగరం క్రైం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** జిల్లాలో రాజాం, కొత్తవలస పోలీసు స్టేషను పరిధిలో మోటారు సైకిళ్ల డిక్కీల నుండి నగదు చోరీకి పాల్పడిన రెండు కేసు లను చేధించి,రూ 7 లక్షలను స్వాధీనం చేసు కున్నట్లు సెంట్రల్ క్రైం స్టేషను ఇన్‌స్పెక్టర్ ఎం.బుచ్చిరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఆదేశాలతో సిసిఎస్ పోలీసు స్టేషను సిబ్బంది కొత్తవలస, రాజాం పోలీసు స్టేషను సిబ్బందితో ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి, ఈ కేసులను చేధించేందుకు దర్యాప్తు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా నగరి మండలం కుప్పం గ్రామానికి చెందిన కె.సుబ్రహ్మణ్యం ముగ్గురు నేరస్తులు ఈ నేరాలకు పాల్పడి నట్లుగా గుర్తించారన్నారు. ఈ నేరస్తులు ఒక బృందంగా ఏర్పడి రద్దీగా ఉన్న బ్యాంకుల్లో కస్టమర్లుగా వ్యవహరించి, బ్యాంకు లావాదేవీలు చేస్తున్న వ్యక్తులను గమనించి, నగదు డ్రా చేసి, మోటారు సైకిళ్ళ డిక్కీల్లో పెట్టుకున్న వ్యక్తులను వెంబడించి, ఏదైనా పని మీద వారు ఆగి, పార్కింగు చేసిన వాహనాల డిక్కీలను మెద్దుగించి, నగదు కాజేస్తారన్నారు. ఇదే తరహాలో రాజాం, కొత్తవలస పట్టణాల్లో నేరాలకు పాల్పడ్డారన్నారు. కొత్తవలస కేసులో రూ. 5లక్షలు, రాజాం కేసులో రూ. 2లక్షలను సిసిఎస్ పోలీసులు రికవరీ చేసి, సుబ్రమణ్యంను గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తు న్నామని సిసిఎస్ ఇన్‌స్పెక్టరు ఎం.బుచ్చిరాజు తెలిపారు. ఈ కేసులో సిసిఎస్ ఎస్ఐ సాగరబాబు, హెచ్సీలు ఎం.డి. ఇమ్మాన్, దాసరి శంకరరావు, రాజాం కానిస్టేబులు శ్రీనివాసరావు, కొత్తవలస కానిస్టేబుళ్ల గౌరినాయుడు క్రియాశీలకంగా పని చేసారని, వారిని డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ గారు అభినందించారని సిఐ ఎం.బుచ్చిరాజు తెలిపారు.

# ఆమె రూటే సెపరేటు!

## – పట్టణంలో హాట్ టాపిక్! – ఎమ్మెల్యే అంటే ఓ లెక్కా!




**విజయనగరం ఏప్రిల్13 (ప్రభాత వార్త) :** ఆ ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే వాలంటీర్లుగానీ, వార్డు సచివాలయ సిబ్బందికానీ పనిచేయాలి. వార్డు పరిధిలో ఏం జరిగినా ఆ ప్రజాప్రతినిధికే తెలియాలి. ఆఖరికి వార్డు పరిధిలో ఏ నిర్మాణం జరిగినా అంతెందుకు.. ఎక్కడ ఇటుక పడినా, మరెక్కడ ఇసుక పడినా.. ఆమెకు తెలియాల్సిందే. వార్డు పరిధిలో ఎవరికి ఏ పథకం మంజూరైనా ఆ వివరాలు ఆ మహిళా ప్రజాప్రతినిధి ముందు ఉండాల్సిందే. అలా జరగకపోతే సంబంధిత సిబ్బందికి మూడినట్లే! అంతా నాఇష్టం.. అంటూ ఇష్టారాజ్యంగా వార్డుని సొంత సామ్రాజ్యంలా భావిస్తున్నది నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధి కాదు. నగరం లోని 43వ డివిజన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఓ మహిళా కార్పొరేటర్ తీరు ఇది. ఆ వార్డు పేరు చెబితేనే చాలు.. సాక్షాత్తు అధికారపక్షం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలే వణికిపోతున్నా రంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆ మహిళా కార్పొరేటర్ అక్కడ ఓ కింగ్‌మేకర్. ఎవరైనా బేఖాతరే. ఎమ్మెల్యే అయినా సరే పట్టింపే లేదు. ఎవరి మాటా వినరు. ఎవరినీ పట్టించుకోరు. బస్తీమే సవాల్ అంటూ వార్డు పరిధిలో హల్‌చల్ చేస్తూ అధికారులకు సైతం చెమటపట్టిస్తున్నారు. ఆ కార్పొరేటర్ తీరు పట్ల స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రజాప్రతినిధి తీరుపట్ల ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. రోజూ ఏదో ఒక సమస్యను సదరు కార్పొరేటర్ సృష్టిస్తున్నారు.

### వాలంటీర్లపై గురి!

సదరు కార్పొరేటర్ వార్డు పరిధిలోని వాలంటీర్లపై గురి పెట్టారు. వాలంటీర్లు చెప్పినట్లు వినాల్సిందే. తనకు రోజు కనిపించాల్సిందే. వివరాలు తెలియజేయాల్సిందే. ఎవరెవరికీ ఏఏ పథకాలు మంజూరయ్యాయో నివేదించాల్సిందే. వీటిలో ఏతేడా వచ్చిన ఆ వాలంటీర్‌కి మూడినట్లే. ఇటీవలనే ఒక వాలం టీర్ ఉసురుతీశారు. చెప్పినట్లు వినడం లేదని ఉద్యోగం తీయించారు. ప్రస్తుతం మరో వాలంటీర్‌పై దృష్టిపడింది. చెప్పినట్లు వినకపోవడమే ఆ వాలంటీర్ చేసిన పెద్ద తప్పు. అంతే... ఉన్న ఫళంగా కార్పొరేట్ వీరావేశంతో ఊగిపోయారు. నగరపాలక సంస్థ కార్యాలయానికి వెళ్లి విశ్వరూపం చూపించారు. ఆ వాలంటీర్ ఉద్యోగం తీస్తారా లేదా అంటూ భీష్మించారు. ఆ వార్డు పరిధిలో వాలంటీర్లు పనిచేయాలంటేనే భయపడిపోతు న్నారు. మానసికంగా ఆందోళనకు గురవుతున్నారు. వార్డు పరిధిలో పలువురు వాలంటీర్లు స్వచ్ఛందంగా తప్పుకునేందుకే నిర్ణయించు కున్నారంటే కార్పొరేటర్ దూకుడును అర్థం చేసుకోవచ్చు. వాలంటీర్లు కాదు.. వార్డు సచివాలయ సిబ్బంది అయినా అంతే. అడ్మిన్ మొదలుకొని ఏ కార్యదర్శి అయినా తన కనుసన్నల్లోనే మెలగాలి. చెప్పినట్లు వినాలి. లేదంటే ఇంతే సంగతులు.

### స్వామి ఇలాఖాలో!

విజయనగరం నియోజకవర్గానికి కోలగట్ల వీరభద్రస్వామి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శాసనసభ ఉప సభాపతిగా అందరి మన్ననలు పొందారు. నొప్పించక, తానొవ్వక అన్న రీతిలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఏ స్థాయి అధికారులనైనా ఒప్పించి తన ఆలోచనలకు అనుగుణంగా నడిపించుకుంటున్నారు. నగరం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన కోలగట్ల అభిరుచి మేరకు అధికారులు సైతం అడుగులు వేస్తున్నారు. అటువంటి ఆయన ఇలాఖాలో ఒక మహిళా కార్పొరేటర్ యథేచ్ఛగా విజృంభించడం సాక్షాత్తు వైకాపా కార్యకర్తలనే ఆశ్చర్యానికి, ఆందోళనకి గురి చేస్తోంది. వాస్తవానికి ఆ మహిళా కార్పొరేటర్ జొన్నగుడ్డికి చెందినవారు. అయినప్పటికీ కోలగట్ల పట్టుబట్టి 43వ డివిజన్ బరిలో దింపారు. స్వామి కార్యంతోనే నగరపాలక సంస్థ కార్పొరేటర్లు గట్టెక్కారనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఆ మహిళా కార్పొరేటర్ మాత్రం ఇందుకు భిన్నంగా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం అధికార పార్టీలోనే చర్చనీయాంశంగా మారింది. విశేషం ఏమిటంటే సాక్షాత్తు ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి సైతం ఆ మహిళా కార్పొరేటర్ తీరుపట్ల అసహనం, అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. పనితీరు మార్చుకోవాలని మందలించినట్లు తెలిసింది. అయినప్పటికీ కూడా ఆ మహిళా కార్పొరేటర్ పనితీరులో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. ఆ మహిళా కార్పొరేటర్ పనితీరు ప్రభావం మొత్తం పార్టీపై పడుతోంది. అటు తిరిగి ఇటు తిరిగి స్వామి మనుషులు ఇంతే అన్న రీతిలో రాజకీయ ప్రచారం జరుగుతోంది. స్వామి అండ లేకుండా ఒక మహిళా కార్పొరేటర్ అంతలా రెచ్చిపోవడం జరగదన్న వాదన వినవ స్తోంది. ఆ మహిళా కార్పొరేటర్ వల్ల కోలగట్ల రాజకీయ భవిష్యత్‌కు మచ్చ తెప్పేట్లు లేదని ఆయన అభిమానులు, కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మహిళా కార్పొరేటర్‌పై పార్టీపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నారు. కానిపక్షంలో అటు నియోజకవర్గంలో ఇటు జిల్లా వైకాపాపై ప్రభావం తప్పదని కొందరు ఆ పార్టీ అభిమానులు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు.

## ప్రజలు మనసులను గెలుచుకున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి



పాచిపెంట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రమైన పాచిపెంటలో గురువారం పలు వీధుల్లో ఎండను లెక్కచేయకుండా వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి డోల బాబ్జి ఇంటింటికి వెళ్లి సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను పలువురు కార్యకర్తలతో, ఆలయం సచివాలయం కన్వీనర్లు వాలంటీర్లు గృహసారథులు సంయుక్తంగా కలిసి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా ప్రజలకు వివిధ రకాల పథకాలను అందించారని గమనించి ప్రజలు నా ప్రియతమ నాయకుడని మరోసారి ఆదరించి సీఎంగా చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజలను కోరారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సహాయ సహకారాలు అందించారని ప్రజలకు వివరించారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు ప్రజల సమస్యలు వాలంటీర్ల ద్వారా తెలుసుకొని ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం నడిపిస్తుందని ఆయన అన్నారు. జగన్ అన్నే మా భవిష్యత్తు నువ్వే మా నమ్మకం జగనన్న అనే కార్యక్రమం పాచిపెంట మండలం పాచిపెంట గ్రామం లో నల్లి, వీధి,నాయుడు వీధి,తులసి నాయుడు వీధి వరకు హుషారుగా జైజైలు పలుకుతూ ప్రతీ గడప గడపకు సాగింది. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాచిపెంట ఏఎంసీ సభ్యులు డి.ఏడుకొండలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దండి ఆదినారాయణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలపై వ్యవసాయ సిబ్బందికి శిక్షణ



సంతకవిటి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు తాళాడ రైతు భరోసా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రాజాం వ్యవసాయ సహాయక సంచాలకులు కొల్ల చంద్రరావు అధ్యక్షత వహించి పలు అంశాలపై క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. పొలంలో మట్టి నమూనాల సేకరణ విధానము, చతుర్భుజాకార పద్ధతిలో మట్టి నమూనా తీసి సమాచార పత్రం జతచేసి ప్రయోగశాలకు పంపడం మొదలైన అంశాలను వివరించారు. భూసార పరీక్ష అవసరాన్ని చెప్పారు. సంతకవిటి మండల వ్యవసాయాధికారి నవీన్ మాట్లాడుతూ వివిధ నేల రకాలు, వాటి భౌతిక, రసాయనిక లక్షణాలను తెలిపారు. భూసార పరీక్షా కేంద్రంలో నిర్వహించే పరీక్షలు, అందుకు అనుగుణంగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు.

## విజయభేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



### సిపిఎం, సిపిఐ నాయకులు

రాజాం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : దేశంలో నరేంద్రమోడీ సంపన్నుల చేతిలో కీలుబొమ్మగా మారాడని సిపిఎం, సిపిఐ నాయకులు ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మోద, రాజకీయాలకు, చరమ గీతం పాడి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సిపిఎం, సిపిఐ తలపెట్టిన విజయభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు, రాజాం కాంప్లెక్స్ ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎన్.నాగభూషణం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శులు ఉల్లాకుల. నీలకంఠేశ్వర్ యాదవ్, ఎస్. కనకరాజు, కృష్ణ, గంగారావు, అప్పారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో వేతనదారి పార్వతి మృతి



గరుగుబిల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ఉపాధి పనులు చేస్తూ ముగింపు సమయంలో మార్గమధ్యంలో నడుస్తూ హెచ్చర్లపార్వతి (46) వేతనదారు నేలకొరిగి పడి మృతి చెందింది. వివరాల్లోకి వెళితే నాగూరు గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలో ఉన్న సవక చెరువు మట్టి పనులు, ఉపాధిలో చేస్తూ పని ముగించే సమయంలో మార్గమద్యంలో నడుస్తూ మృతి చెందింది. ఎండలు మెండుగా ఉన్న సమయంలో మిగిలిన వేతదారులు ఆమె మృతితో కంగారు పడ్డారు. ఉపాధి పనుల్లో మస్తర్లులో పేరు రాసుకుని సుమారు 10.30గంటలకు ఎచ్చర్ల పార్వతి మృతి చెందింది. ఈమె రజక కులస్తురాలు, ఈమెకు భర్త సత్తిశెట్టి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఉపాధి పనుల్లో చేస్తునన వేతనదారుల మృతి చెందితే వారికి యాభైవేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం వారు ఆర్థిక సాయం అందిస్తారని ఎపిఒ టంకాల రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పైడితల్లి, మాజీ సర్పంచ్ కె.కూర్మినాయుడు, వెస్సార్ నాయకులు అక్కెన వెంకటినాయుడు గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



బొబ్బిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : అనాడు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం 1998 ఎంపికైన ఉపాధ్యాయులకు ఉద్యోగ నియమాకాలు జరిపామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక పార్టీకార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆనాడు సుధీర్ఘ పాదయాత్రలో 1998 డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు నేడు ఉపాధ్యాయ కొలువులు పొందారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారంగా వారికి ఒక్కరూపాయ ఆశించకుండా అందజేశారు. లబ్బిదారుల ఇష్టం మీద ఇంటి స్టిక్కర్లు పెడుతుంటే మధ్య నీకేమి బాధని చంద్రబాబునాయుడుపై విరుచుకుపడ్డారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత మన వైఎస్ఆర్ జగన్మ్మోనరెడ్డిదేనన్నారు. మేము పెట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో గెలుపునకు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, సచివాలయ కన్వీనర్ రేజేటి విస్స పాల్గొన్నారు.

## బదిలీ ట్రాఫిక్ ఎస్ఐలకు ఘనంగా వీడ్కోలు



విజయనగరం క్రైం, ఏప్రిల్ 13 (ప్రభాత వార్త) : విజయనగరం ట్రాఫిక్ పోలీసు స్టేషనులో ఎస్ఐలుగా పని చేసి, గరివిడి, గుర్ల పోలీసు స్టేషనుకు బదిలీ అయిన ఎస్ఐలకు బుధవారం రాత్రి ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహించడం చాలా కష్టమని, రహదారులు విశాలంగా లేకపోవడం, వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడం, ఫుట్ పాత్, తోపుడు బండ్ల వ్యాపారాలతో ముఖ్య కూడళ్ళు రద్దీగా ఎప్పుడూ ఉంటాయన్నారు. అంతేకాకుండా, తీవ్రమైన ఎండలు, వర్షాలతో ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొని విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. బదిలీ అయిన ఎస్ఐలు దామోదర్, హరిబాబు నాయుడులు ఎప్పటికప్పుడు సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించేవారన్నారు. యువకులైన ఇద్దరు ఎస్ఐలు ఒకేసారి బదిలీ కావడం ట్రాఫిక్ పోలీసు స్టేషనుకు ఇబ్బందికరమైనప్పటికీ జిల్లాలో కీలకమైన గరివిడి, గుర్ల పోలీసు స్టేషనుల శాంతిభద్రతల విభాగానికి బదిలీ కావడం, వారి పనితనానికి నిదర్శమన్నారు.ట్రాఫిక్ నుండి గరివిడికి బదిలీ అయిన దామోదరరావు, గుర్లకు బదిలీ అయిన హరిబాబు నాయుడులను డిఎస్పీ ఎల్.మోహనరావు శాలువలతో సత్కరించి, పుష్ప గుచ్ఛాలను అందజేసి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, ట్రాఫిక్ ఎస్ఐలు లోవరాజు, త్రినాధరావు, గరివిడి ఎస్ఐ దామోదర్, గుర్ల ఎస్ఐ హరిబాబు నాయుడు, ట్రాఫిక్ ఎఎస్ఐలు నూకరాజు, నాగాదిత్య, రామకృష్ణ, ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరశిర్లంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి



మక్కువ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండలంలో దేవరశిర్లంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు సాలూరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుమ్మడి సంధ్యా రాణి ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలను కోరారు. సాలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా తానే పోటీ చేయడం జరుగుతుందని తనను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. డి.శిర్లం పంచాయతీలో చాకేటి నాయుడు నాయకత్వంలో సంక్షేమ పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో మక్కువ మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలరావు, దబ్బగడ్డ మాజీ ఎంపిటిసి మింది సింహాచలం, మార్కొండపుట్టి మాజీ ఎంపిటిసి బొంగు వాసుదేవనాయుడు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి నమూనా సేకరణపై అవగాహన



రామభద్రపురం, మార్చి 13 ప్రభాతవార్త : మండలం స్థానిక రైతుభరోసా కేంద్రం పరిధిలో మండలస్థాయి మట్టి నమూనా సేకరణ, విశ్లేషణ మీద వర్క్‌షాప్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. వెంకటయ్య మాట్లాడుతూ రైతుల పొలంలో మట్టి నమూనా సేకరణ ఎలా తీయలో వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

### అంబేద్కర్ జన్మదినం సందర్భంగా

## నేడు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు



కొత్తవలస, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : మండలంలో బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా కొత్తవలస మండల అధ్యక్షులు బోణి రాంబాబు మాట్లాడుతూ శ్రీశ్రీనివాస కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఉచిత వైద్య శిబిరం బిపి, సుగర్ టెస్ట్‌లు హైటెస్ట్‌లు, బ్లడ్ టెస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే భోజనం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కాబట్టి కొత్తవలస మండల ప్రజలందరూ హాజరు కావాల్సిందిగా వారు కోరారు.

## ఏజెన్సీలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతంలోని రోజురోజుకు ఉష్ణోగ్రతలో పెరుగుతున్నాయి. భగభగమంటున్నా ఎండలకు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మొన్నటి వరకు అకాల వర్షాలతో సేద తీర్చుకున్న ప్రజలు ఒకేసారి ఎండలో పెరగడంతో తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సూర్య భగవానుడు తమ ప్రతాపాన్ని చూపిస్తుండటంతో ప్రజలు తమ పనులు ముగించి మధ్యాహ్నం 12 గంటలకు ఇళ్లకే చేరుకుని సాయంత్రం చల్లబడితే గాని రాలేని దుస్థితి నెలకొంది. ఏప్రిల్ నెలలోనే ఈ ఎండలో ఇలా కాస్తుంటే రాబోయే రోజుల్లో ఎలా ఉంటాయని ప్రజలు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ వర్ధంతి



విజయనగరం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : బీసీల ఆరాధ్య దైవం బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ వర్ధంతిని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయనగరంలో ఉన్న శ్రీ రాధాకృష్ణ జిల్లా యాదవ కళ్యాణ్ మండపంలో బీసీ సంఘం నాయకులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దాడ మధు మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు వచ్చినా బీసీ రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత బీసీ మండల్‌కి దక్కుతుందని, మాజీ ముఖ్యమంత్రిగా బీసీ కమిషన్ చైర్మన్‌గా ఆయన తీసుకున్న నిర్ణయాలు అట్టడుగు వర్గాలలో నున్న బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన చేసిన కృషి బీసీల గుండెల్లో సుస్థిరంగా నిలిచారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు అవనాపు లక్ష్మణరావు, రౌతు భాస్కర్ రెడ్డి, గొంప అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి నమ్మి ప్రసాద్, బీసీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మైదాన సతీష్, కోట్ల పైడిరాజు, జిగులు జనార్ధన్ గండబోయిన శేఖర్ తదితర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగు.. నేలతల్లి బాగు..



పాచిపెంట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న వర్షాలను రైతు వినియోగించుకోవాలంటే ఏకైక మార్గం నవధాన్యాల సాగు అని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని పి.కొనవలస రైతుభరోసా కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన నవధాన్య విత్తన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న, పత్తి పంట అధికంగా సాగవుతుందన్నారు. వీటిని రైతులు జూన్ మొదటి వారంలో విత్తుకునే అలవాటు ఉన్నందున అత్యధిక దిగుబడులు పొందాలన్నా చీడపీడల ఉధృతి తక్కువగా ఉండి నాణ్యమైన దిగుబడి పొందాలన్నా భూసారం పెరగడానికి ప్రస్తుత వర్షాలకు నవధాన్య పంటలు రైతులు సాగు చేయాలని ఆయన అన్నారు. పచ్చిరొట్ట విత్తనాలను చల్లుకుని ప్రధాన పంట నాటే ముందుగా కలియ దున్నుకుంటే భూమిలో సేంద్రీయ పదార్థం పెరిగి భూమి సారవంతమై నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు.

**నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలు అనగా ఏమి :** పశువుల పెంట లభ్యత లేని ప్రస్తుత పరిస్థితులలో భూసారం పెరగడానికి ఏకైక మార్గం నవధాన్య పచ్చిరొట్ట విత్తనాలను కలియ దున్నడం. రైతులు సాధారణంగా జనుము జీలుగా లేదా పిల్లి పెసర వంటి విత్తనాలను పచ్చిరొట్ల విత్తనాలుగా వినియోగించి కలియ దున్ని భూసారాన్ని పెంచుకుంటారు. ప్రత్యామ్నాయంగా పై మూడు రకాలతో పాటుగా రాగులు జొన్నలు కొర్రలు వంటి చిరుధాన్యాలు నువ్వులు వంటి నూనె గింజలు ఉలవలు పెసర మినుము వంటి అపరాలు తోటకూర గోంగూర వంటి ఆకుకూరలు చిక్కుడు రాజ్మా చిక్కుడు వంటి చిక్కుళ్ళు మెంతులు ఆవాలు వంటి సుగంధ ద్రవ్యాలు బంతి చామంతి వంటి పూల మొక్క విత్తనాలు గోగు వంటి నార విత్తనాలు అన్నీ కలిపి ఎకరానికి 12 నుండి 15 కిలోలు చల్లుకొని ప్రధాన పంటకు ముందుగా కలియ దున్నుకోవాలి వీటినే నవధాన్యాలు అంటారు.

**నవధాన్యాలు ఉపయోగాలు :** భూమిలో జీవవైవిద్యం పెరుగుతుంది. వాన పాములు సూక్ష్మజీవుల వృద్ధి చెందడం వల్ల భూమిలో గాలి నీరు సమపాలలో నిలవ ఉంటుంది. భూమిలో ఆర్గానిక్ కార్బన్ పెరగడం వల్ల నేల సారవంతమవుతుంది. బహుళ పంటలు కల్పి చల్లడం వల్ల కలుపు ఉధృతి గణనీయంగా తగ్గుతుంది. భూసారం పెరగడం వల్ల ఆరోగ్యవంతమైన పంట పెరిగి ప్రధాన పంటకు చీడపీడల ఉధృతి తగ్గుతుంది. వేసవికాలంలో కూడా పశువులకు నాణ్యమైన పశుగ్రాసం లభిస్తుంది. భూమి లోపల వివిధ రకాల వేరు వ్యవస్థలు ఉండడం వల్ల ఎక్కువ రకాల సూక్ష్మజీవుల వృద్ధి జరిగి భూమి యొక్క భౌతిక స్థితి మెరుగుపడుతుంది. బహుళ పంటల వలన భూమి లోపల మరియు భూమికి పైన కూడా జీవ వైవిద్యం పెరుగుతుంది. ఇంటికి కావలసిన కూరగాయలు ఆకుకూరలు కూడా లభిస్తాయి. మిత్ర పురుగుల సంఖ్య వృద్ధి చెందుతుంది. ఏక పంట విధానానికి విరామం లభించడం వలన స్థిరమైన దిగుబడులు పొందవచ్చు. ఏకపంట విధానంలో చీడపీడల ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున బహుళ పంటల నవధాన్య విత్తనాల సాగు ప్రధాన పంటపై ఆశించే పురుగుల తగ్గిస్తుంది. వేసవికాలంలో భూమిని చల్లగా ఉంచి పర్యావరణాన్ని మెరుగుపరుస్తుంది. రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలను సంప్రదించడం ద్వారా గాని లేదా ప్రకృతి సేద్య సిబ్బందిని సంప్రదించడం ద్వారా గాని పొందవచ్చును. ఈ విత్తనాలు ఈనెల 15వ తారీకు నుండి రైతులకు అందుబాటులో ఉంటాయని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ నాగమణి, ప్రకృతి సేద్య సిబ్బంది యశోదమ్మ, తిరుపతి నాయుడు, ఐసిఆర్‌పిలు సురేష్, విజయ్ రైతులు పాల్గొన్నారు.

## ప్రధాన జంక్షన్ల అభివృద్ధికి వడివడిగా అడుగులు



విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : నగరం కొత్త అందాలను సొంతం చేసుకుంటుంది. నూతన విగ్రహాలతో విద్యుత్ దగదగలతో కాంతి లీనమవుతోంది. ప్రధాన జంక్షన్ల అభివృద్ధితో కార్పొరేట్ హంగులు అద్దుకుంటుంది. అభివృద్ధి చెందిన నగరాలతో పోటీపడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పనే కాకుండా ప్రధాన జంక్షన్ల అభివృద్ధికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. గతానికి భిన్నంగా ఎటు చూసినా కొత్త అందాలతో నగరం శోభాయమానంగా శోభల్లుతోంది. పండుగ వస్తే గాని అలంకరణ దీపాలు అమర్చలేని పరిస్థితుల నుండి అనునిత్యం రంగురంగుల విద్యుత్ కాంతులతో మెరిసిపోతూ ప్రజలను మురిపిస్తుంది విజయనగరం. ఈ మధ్యనే స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించే ఉప్పు సత్యాగ్రహం దండి మార్చ్ విగ్రహావిష్కరణ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా గావించబడింది. నేడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంశ్య విగ్రహాన్ని బాలాజీ జంక్షన్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహాలు ఏర్పాటే కాకుండా వాటి చుట్టూ ఫౌంటెన్లను అమర్చుతూ కొత్త అందాలను సంతరింప చేస్తున్నారు. పురపాలక సంఘం నుండి నగరపాలక సంస్థగా రూపాంతరం చెందిన తర్వాత నగర స్వరూపం పూర్తిగా మారిపోతుంది. కార్పొరేషన్ కు దీటుగా అభివృద్ధి చెందుతూ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. 13.05 లక్షల రూపాయలతో బాలాజీ జంక్షన్లో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నేడు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ లాంఛనంగా ప్రారంభించనున్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొని విగ్రహావిష్కరణలో పాల్గొనున్నారు. ఇక్కడ కూడా విగ్రహం చుట్టూ ఫౌంటెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారు నగరపాలక సంస్థ అధికారులు. రానున్న రోజుల్లో ఈ జంక్షన్ కూడా మరింత శోభాయమానంగా రూపుదిద్దుకోగలదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే నగరానికి స్వాగతం పలుకుతూ ఉండే ఎత్తు బ్రిడ్జి జంక్షన్లో రాజీవ్ గాంధీ విగ్రహం చుట్టూ వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలను ఆకర్షించే విధంగా వివిధ రకాల చేపల అక్వేరియం ఏర్పాటు చేశారు. అలాగే విజయనగరం పేరిట జలపాతాన్ని తలపించే విధంగా వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలను నెలకొల్పారు. పాలకొండ విజయనగరం రోడ్డుకు స్వాగతం పలికే జంక్షన్ వద్ద మినీ జలపాతాన్ని ఏర్పాటు చేశారు. కొత్తపేట జంక్షన్ లో రాధాకృష్ణుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణంగా తీర్చిదిద్దారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని రింగ్ రోడ్డు రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసి ఆ ప్రాంతమంతా సుందరవందనంగా తీర్చిదిద్దారు. ఫోర్ట్ సిటీ స్కూల్ జంక్షన్ వద్ద ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థూపాన్ని ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ప్రధాన జంక్షన్ వద్ద ఏదో ఒక రూపాన్ని ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే చారిత్రక కట్టడమైన గంట స్తంభాన్ని అద్భుతంగా రూపుదిద్ది రకరకాల విద్యుత్ దీపాలతో అలంకరించి ఎంతో అందంగా తీర్చిదిద్దారు. చుట్టూ వాటర్ ఫౌంటెన్ తో ప్రతి ఒక్కరిని కట్టిపడేసే విధంగా ఏర్పాటు చేశారు. అక్కడ సెల్ఫీలు తీసుకుని ఎంతోమంది ముచ్చట పడుతున్న సందర్భాలు ఉన్నాయి. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వీయ పర్యవేక్షణలో నగరపాలక సంస్థ అధికారులు నిధులను వెచ్చించి ప్రధాన జంక్షన్ లను అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా వాటి సక్రమ నిర్వహణకు కూడా ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తున్నారు.. రానున్న రోజుల్లో నగరం మరిన్ని అందాలతో మెరిసిపోతూ చూపరులను మరింత కట్టిపడేసే విధంగా మారగలదని ఆశిద్దాం.

### ఘనంగా శ్రీ షిరిడి సాయి బాబా

## ఆలయ ప్రథమ వార్షికోత్సవం

వంగర ఏప్రిల్ 13 ప్రభాతవార్త : వంగర గ్రామంలో శివాలయం ప్రాంగణంలో కొండపైన నిర్మించబడిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రథమ వార్షి కోత్సవానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు. మాజీ హోంమంత్రి కిమిడి. కళా వెంకట్రావు, సినీ యాక్టర్ శ్రీకాంత్‌తో పాటు, మరి కొంతమంది హాస్యనటులు వస్తున్నట్లు ఆలయం ధర్మకర్తలు బొత్స వెంకట నాయుడు, లక్ష్మి సింహాచలం, కుటుంబ సభ్యులు, ఆలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పురజనులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం 6 గంటల నుండి శుక్రవారం ఉదయం 6 గంటల వరకు సాయి నామ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు. కావున భక్తులు యావన్మంది విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి, శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయం ధర్మకర్తలు కోరారు.

## ఎండల తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి



### – బిటివాడ పిహెచ్‌సి వైద్యాధికారి మానస

వీరఘట్టం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండలంలోని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస అన్నారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం ఎండ తీవ్రత దృష్ట్యా బయటకు రావడం తగ్గించాలని ఇంటివద్దనే ఉండేందుకు ప్రయత్నించాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆమె సూచించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఆసమయంలో సాధ్యమైనంత వరకు బయటకు రాకుండా ఉండటం మంచిదన్నారు. బయటకు వచ్చేవారు తెల్లని వదులుగా ఉండే దుస్తులుధరించాలని, గొడుగు లేదా టోపి ధరించి బయటకు వెళ్లడం ఉత్తమమని అన్నారు. ఉపాధి పనులకు వెళ్లే వారందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రత్యక్ష సూర్యకాంతిలో పని చేయకుండా ఉండటం మంచిదన్నారు. ఓఆర్ఎస్‌కలిపిన నీళ్లు, కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు, నిమ్మరసాలు వంటి ఎక్కువ ద్రవపదార్థాలు తీసుకోవాలన్నారు. ఇలా చేయడం వలన వడదెబ్బకు దూరంగా ఉండవచ్చన్నారు. ఎవరికైనా వడదెబ్బ తగిలి మూర్ఛపోయినా ఏమైనా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నా తప్పనిసరిగా వైద్యాన్ని సంప్రదించాలని డాక్టర్ మానస సూచించారు.

## ఉత్తరాంధ్ర పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి మెట్ట రామారావు పిలుపు



విజయనగరం, ఏప్రిల్13 (ప్రభాత వార్త) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అయితే రాయలసీమ.. లేదంటే తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకులే మొదటి నుంచి పరిపాలిస్తున్న కారణంగా ఉత్తరాంధ్ర పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఉత్తరాంధ్ర పార్టీ నాయకులు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి మెట్ట రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సహజ వనరులున్న ఉత్తరాంధ్ర అభివృద్ధికి నోచుకోకపోగా ఇక్కడి సంపదను కొల్లగొట్టి తమ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్న రాయలసీమ.. తెలంగాణ నాయకులు ఆ రూపంగా తమ సంపదలు పెంచుకున్నారన్నారు. విశాఖలో కూడా వ్యక్తిగతంగా ఆస్తులు సమకూర్చుకున్న నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిపై ఏనాడూ దృష్టి పెట్టలేదన్నారు. వాస్తవానికి అటు హైదరాబాద్.. ఇటు విజయవాడ కంటే ముందే అభివృద్ధిపథంలో ఉన్న విశాఖ ఆయా నాయకులు మోసపూరిత విధానాల వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన మిగిలిపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం సైతం విశాఖకు రాజధానిని మరలిస్తామనే నెపంతో ఓటు బ్యాంకు రాజకీయాలను నడుపుతోందన్నారు. విశాఖలో రాజధాని ఏర్పాటు తథ్యమని చెబుతూ మోసపూరిత విధానాలతో ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా సీట్లు గెలిచి మరోసారి అధికార పీఠంపై తిష్ట వేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యూహమన్నారు. అందుకే రాజధాని తరలింపు విషయంలో సరైన నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తూ ముఖ్యమంత్రి ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్‌తో ఆడుకుంటున్నారన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా ఈ పార్టీని ఏర్పాటు చేశారన్నారు. రాజ్యాధికారంతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యం అనే నినాదంతో మొదలైన ఈ పార్టీ అదే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో అనతికాలంలో సఫలీకృతం కాగలిగిందన్నారు. పార్టీ ఇప్పటికే విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో తన బలం పెంచుకుంటూ నిర్మాణ వ్యవహారాల్లో ప్రగతి సాధించే దిశగా వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు కలిగి ఉన్న ఉమ్మడి విజయనగరం జిల్లాలో పార్టీ నిర్మాణ బాధ్యతలను విశ్రాంత తహశీల్దార్ పేడాడ జనార్ధనరావు చేబట్టి అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి సహకరించాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకు సరైన తరుణం 2024 ఎన్నికలలని వ్యాఖ్యానించారు.

## పేద విద్యను ప్రోత్సహించడమే అంబేద్కర్ మనమిచ్చే అసలైన నివాళి

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



పేద, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యను నిస్వార్థంగా ప్రోత్సహించడమే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు మనమిచ్చే అసలైన నివాళిని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం జరగనున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చినవాల్తేరు జీవీఎంసీ వాల్తేర్-2 ప్రాథమిక పాఠశాలలో గురువారం పిల్లలకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని పేద బడుగు బలహీన వర్గాల సేవకు అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలకు మేయర్ చేతుల మీదు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫారం పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబును మేయర్ అభినందించారు.



ఏపీ బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డా.గొండు సీతారాం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. రాజ్యంగ నిర్మాణంలో అన్ని వర్గాల వారికి సముచ్చిత స్థానం కలి ్పంచారని తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టా రమేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజ సేవ కోసం పట్టా ఫౌండేషన్కు సహకరిస్తున్న వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అల ్లపల్లి రాజాబాబు, జీవీఎంసీ పాఠశాల రైల్వే న్యూ కాలనీ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ధ్యేయంగా శిక్షణా కార్యక్రమాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



మహిళలు స్వశక్తితో జీవించే విధంగా వారిలో మానసిక చైతన్యాన్ని పెంపొందించడం తోపాటు వివిధ వృత్తి కళలను నేర్పించి వారికి స్వయం ఉపాధిని కల్పించడంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ముందంజలో ఉందని ప్రధాన మోటివేటర్ టి అరుణకుమారి తెలిపారు. గురువారం ఉదయం దొండపర్తిలో గల నిరంజన మెడిటేషన్ సెంటర్లో చర్మ మరియు శిరోజాల సంరక్షణపై మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్రముఖ బ్యూటిషియన్ శోభారాణిచే ఉచితశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 50మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ తాము ఉచిత కట్టుశిక్షణా కేంద్రం వివిధ చేతివృత్తుల్లో మహిళలకు శిక్షణ, మహిళా సాధికారిత బాలిక సంరక్షణ వంటి అనేక అంశాలపైన ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల జీవితాలలో వెలుగు రేఖలు నింపుతున్నామన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న భారత్ నిధి సంస్థ వ్యవస్థాపకులు డబ్బీరు గోపికృష్ణ తగు రీతిన ప్రోత్సహిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శారద వల్లి, పలువురు విద్యార్థులు మెడిటేషన్ యోగా టీచర్లు, పాల్గొని ఆరోగ్య రహస్యాలు చిట్కాలు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రతినెల మొదటి గురువారం అన్నసమారాధన



విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

కెప్టెన్ రామారావు కూడలి రేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ప్రతీ గురువారం భక్తులకు స్థానికులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాదాపు 400మందికి అమ్మవారి అన్నప్రసాదాన్ని అందజేస్తున్నారు. ఈసందర్భంగా శుభప్రభ హోల్డింగ్స్ సంస్థ తమ వంతు సాయంగా ప్రతినెల మొదటి గురువారం అన్నదానానికి ఆర్థిక సహాయం అందించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్స్ లక్ష్మీగణపతి కుమార్, సూర్య పవన్ అనుసిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ కొరిన కోర్కెలు తీర్చే రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ కార్యక్రమంలో పలుపంచుకునే అవకాశం కల్పించిన ఆలయ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కార్యదర్శి బొడ్డు పోలరావు మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రారంభమై అన్నధాన కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ఆలయకమిటీ గౌరవ అధ్యక్షుడు పీలా వెంకట అప్పలనాయుడు, అధ్యక్షుడు కర్రీ నీలకంఠం సలహాదారులు బొడ్డేటి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పంపాన గణేష్, జాయింట్ సెక్రటరీ బడే నాగరాజు కోశాధికారి వాసుపల్లి నారాయణ, సహా కోశాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ హస్తకళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

### నాబార్డ్ ఎపి డిజిఎం కెవిఎస్ ప్రసాద్

జగదాంబ, ఏప్రిల్ 13,ప్రభాతవార్త



గ్రామీణ హస్త కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను పట్టణాల్లో విక్రయించి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నాబార్డ ఆంధ్రప్రదేశ్ డిజిఎం కెవిఎస్‌ప్రసాద్ తెలిపారు. హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను నాబార్డ్ ఆర్థిక సహకారంతో నేస్తం సంస్థ ఆధ్వర్యంలో స్టాల్ ఇన్‌మాల్ పేరిట పట్టణాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి వాటిని సరసమైన ధరలకే విక్రయిస్తున్నట్టు చెప్పారు. నగరంలోని సిఎంఆర్ సెంట్రల్‌లో స్టా ఇన్‌మాల్ పేరుతో పలు స్టాల్స్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కెవిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జూలై 12వ తేదీ వరకు హస్తకళాకారుల ఉత్పత్తుల విక్రయాలు జరుగుతాయని అన్నారు. హస్తకళాకారులకు స్టాల్స్ ఏర్పాటుచేయడంతో పాటు ఉచితంగా వసతి సదుపాయం కూడా కల్పిస్తున్నామని తెలియజేశారు. హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు. నేస్తం ఎన్జీఓ సంస్థ సురేష్‌లు మాట్లాడుతూ ఈ స్టాల్స్‌లో హస్తకళాకారులు తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులు ప్రజలకు లభిస్తాయని, కళాకారులను ప్రోత్సహించి ఆదరించాలన్నారు.

## ప్రీమెచ్యూర్ బేబికి మెరుగైన చికిత్స అందించిన అపోలో వైద్యులు

ఆరిలోవ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



నెలలు నిండకముందే పుటిన ఓ ప్రీమెచ్యూర్ బేబికి ఆసుపత్రి అపోలో వైద్యులు మెరుగైన చికిత్స అందించారు. దీంతో ఆ తల్లిదండ్రులు ఆనందంతో అపోలో వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే సత్యకుమారి అనే మహిళ 27 వారాల గర్భధారణతో కాకినాడలోని ఓ ఆసుపత్రిలో 750 గ్రాముల అతి తక్కువ బరువు గల శిశువుకు అత్యవసర ఎల్ఎస్‌సిఎస్ ద్వారా జన్మనిచ్చింది. గర్భం ప్రేరిత రక్తహీనత మరియు బేబీలో ఐయుజిఆర్‌కి కారణమయ్యే డయాస్టోలిక్ ఫ్లో రివర్స్ కారణంగా ఎమర్జెన్సీ ఎల్ సి ఎస్ చేయవల్సి వచ్చింది. బేబీ మెకానికల్ వెంటిలేషన్ అండ్ సర్ఫాక్టెంట్ అవసరమయ్యే విపరీతమైన శ్వాస కోస సమస్యను కలిగి ఉండడంతో కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కోసం ఆరిలోవ అపోలో ఆసుపత్రిలోని డాక్టర్ ఫజాలా మెహనాజ్‌కు సంప్రదించారు. బేబిని డాక్టర్ ఫజాలమెహనాజ్, డాక్టర్ సతీష్ పర్యవేక్షణలో చికిత్స అందించారు. దీంతో బేబి అడ్మిట్ అయ్యేటప్పటికీ ప్రీమెచ్యూర్ యొక్క ఆస్తియోపీనియో, నియోనేటల్ కామెర్లు, నియోనేటల్ సెప్సిస్, రక్తహీనత మొదలైన సమస్యలతో కలిగి ఉంది. దీంతో బేబికి మెరుగైన వైద్యం అందించిన అనంతరం బేబి క్రమంగా మెరుగుపడి ఫీడింగ్ తట్టుకుంటుంది. క్షేమంగా నాలుగు నెలల శిశువు 2.2 కిలోల బరువుతో డిశ్చార్జ్ అయింది. చిన్నారి తల్లిదండ్రులు చిన్నారి పట్ల డాక్టర్లు చూపించిన అత్యంత శ్రద్ధకు అపోలో యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సంపత్ వినాయగర్ ఆలయాన్ని సందర్శించిన డిసిపి





విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ ఆలయాన్ని నగర డిసిపి విద్యాసాగర్ నాయుడు తన కుటుంబంతో కలిసి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయన భార్య భవ్య కూడా దర్శించుకున్నారు. శ్రీ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్

### కలింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ పద్మావతి

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 10వ వార్డు ఇందిరానగర్ కాలనీ, వివేకానందనగర్ కాలనీ, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో స్థానిక ఇంచార్జి జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో కలింగ వెల్ఫేర్ అండ్ డెవలపె ్మంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్ఆర్సిపీ మహిళా జోనల్ ఇంచార్జి పదా ్మవతి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న పార్టీ సచివాలయ కన్వీనర్లు గృహ సారథులతో ఇంటింటికి వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలిసి మమ్మల్నీ మా జగనన్నపంపారు. మీతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథఖాల అమలుపై ప్రభుత్వ పనితీరుపై మీ అభిప్రాయాలను తెలుసుకునేందుకు వచా ్చం అని చెబుతూ ఇంటింటికి వెళ్లినప్పుడు మీకు మా ప్రభుత్వం ద్వారా ఏమేమి అందాయి గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా ఏమి గమనించారు. అని తదితరప్రశ్నలను అడిగి వారికి గత టిడిపి ప్రభుత్వానికి ప్రస్తుత తమ ప్రభుత్వ పాలనకు పోల్చి చెప్పే కరపత్రాలను అందించి ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారికి డోరు మొబైల్ స్టిక్కర్లు ఇచ్చామని పద్మావతి తెలిపారు. అంతేకాకుండా 8296082960 నెంబర్‌కు మిస్ ్డ కాల్ ఇవ్వాలని వారిని కోరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సచావాలయం సిబ్బంది, కన్వీనర్లు కనకల కృష్ణ తులసీరామ్ గవర సూరిబాబు వాలంటీర్లు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం న్యాయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం




రుషికొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారికి న్యాయపరమైన సహాయ సహకారాలు అందించడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం స్కూల్ ఆఫ్ లా మరియు జిల్లా లీగల్ సర్వీసెస్స్ అధారిటి సంయుక్తంగా స్థానిక తిమ్మాపురం పరిసర ప్రాంతాలలో గురువారం ఇంటింటికి తిరుగుతూ ఉచిత న్యాయ సహాయాన్ని అందించారు. గీతం న్యాయ కళాశాల విద్యార్థులు ఫ్యాకల్టీ సభ్యులతో పాటు జిల్లా న్యాయ స్థానం నుంచి సబ్‌జడ్జి బుల్లికృష్ణ పాల్గొని చేపల తిమ్మాపురం, గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయ పరమైన అంశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్స్ ఆధారిటి ప్రజలకు ఏ విధంగా సహాయ పడుతుందో తెలియజేశారు. ఈ ప్రాంత గ్రామస్తులకు ప్రతి శుక్రవారం గీతం న్యాయ కళాశాల ఆధ్వర్యంలో ఉదయం 10 నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు లీగల్ ఎయిడ్ క్లీనిక్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జెసిఎం జాహ్నవి బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

అనకాపల్లి సంయుక్త కలెక్టర్‌గా ఎం.జాహ్నవి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆమె జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. చార్జి తీసుకున్న వెంటనే డిఆర్ఓ ఆమెకు అనకాపల్లి జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు చార్జి తీసుకున్న వెంటనే డిఆర్ఓ ఆమెకు అనకాపల్లి జిల్లా ప్రొఫైల్‌ను అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో ఎంతమంది తహశీల్దార్లు ఇతర సిబ్బంది పనిచేస్తున్నారు ఎన్ని ఖాళీలు ఉన్నాయి అని ఆరా తీసారు. తరువాత కలెక్టర్ కార్యాలయం పర్యవేక్షకులతో మాట్లాడారు జిల్లా అధికారుల సంఘం తరపున సిపిఓ జి రామారావు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి కళ్యాణి ఇతర సిబ్బంది ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్డీవో సాయిబాబా జిల్లా ఉద్యావనవన శాఖ అధికారి ప్రభాకర్‌రావు, డిపిఓ శిరీష రాణి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకరమణ తదితరులు పాల్గొన్నారు.

## దేవునిసేవ, ఆధ్యాత్మిక సేవలను కొనియాడిన జాన్‌వెస్లీ

### ఆకట్టుకున్న క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలు

జగదాంబ, ఏప్రిల్ 13,ప్రభాతవార్త



ఫెయిత్ చర్చ్ కాంపౌండ్‌లో ఫెయిత్ చర్చి డబ్ల్యు ఎంఎఫ్ ఇండియా 49వ వార్షిక రక్షణ మహోత్సవాలు మొదటి సభను తాడేపల్లి గూడెం, కొండయ్యచెరువు, ఫెయిత్ చర్చ్ కాంపౌండ్‌లో మొదటి సభ కన్వీనర్ రెవరెండ్ ఆనంద్ పర్యవేక్షణలో జరిగింది. ఈకార్ మూడురోజుల ఉజ్జీవ కూటములలో భాగంగా మొదటిరోజు కూటమి ఘనంగా ప్రారంభమైంది. ఈ కూటమికి ముఖ్యఅతిథిగా ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ముఖ్య ప్రసంగీకులుగా రెవరెండ్ జ్యోతిఆనంద్ వ్యవహరించారు. కార్యక్రమానికి ముందుగా క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను మధురంగా ఆలపించారు. అనంతరం ముఖ్యఅతిథి బొల్లవరపు జాన్‌వెస్లీని కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెయిత్‌చర్చ్ డబ్ల్యు ఎఫ్ఎం ఆఫ్ ఇండియా ద్వారా రక్షణ ఆనందం వారి తనయుడు జ్యోతిఆనంద్ కుటుంబాల ద్వారా జరుగుతున్న దేవునిసేవ, సామాజికసేవలను జాన్‌వెస్లీ కొనియాడారు. ఉజ్జీవ కూటములు ఎందుకు నిర్వహించాలి వాటి వలన మానవునికి కలిగే లాభమేమిటి అనే అంశాలను వివరిస్తూ, మట్టితో తయారైన మానవుడు చివరికి మట్టిలోనే కలిసిపోతాడని ఆత్మమాత్రమే పరలోకానికి చేరుతుందని, పుట్టుకకు, చావుకు మధ్యలో మనం చేసే పనులే మనంస్వర్గానికి వెళ్ళామా, నరకానికి వెళ్ళామా అని ఏమతమైనా దేవడిని వెతుక్కుంటూ వెళుతుందని, క్రైస్తవ మతంలో మాత్రం దేవుడే మనుష్యులనువెతుక్కుని ఈ భూలోకానికి వచ్చి మనందరిపాపాల కోసం ఆయన మరణించాడని, అటువంటి విశిష్టత కల్గిన వ్యక్తిగా అందరిలోను ఆకర్షణీయంగా ఉండగలగాలని ఇతరులలో లేనిప్రేమ, దయ, జాలి, కరుణ సమర్పణగల హృదయం ప్రతి క్రైస్తవుడిలోను ఉండాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్‌జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవుల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలుచేస్తున్నారన్నారు. క్రైస్తవులపట్ల మన ముఖ్యమంత్రికి ఉన్న నిబద్ధత చిత్తశుద్ధిల్లే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స అసోసియేషన్‌నాయకులు రెవరెండ్ డిఆర్‌కె మోజెస్, ఫాదర్ ఆనంద్‌బాబు, రెవరెండ్ ఇస్రాయిల్, శామ్యూల్‌పాల్, రెవరెండ్‌కృపావరం, రెవరెండ్ ఐజక్‌రాజు, అధికసంఖ్యలో క్రైస్తవ మతపెద్దలుక్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నారు.

## మే 15న అందుబాటులోకి ఆక్వా స్పోర్ట్స్ ఈత కొలను

### పనుల్ని పర్యవేక్షించిన మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



వచ్చే నెల 15న బీచ్‌రోడ్డులో ఉన ్న జీవీఎంసీ ఆక్వాస్పోర్ ్ట ఈతకొలను అందుబాట్లోకి వస్తుందని మేయర్ గొలగాని హరివెంకట కుమారి స్పష్టం చేశారు. కరోనా అనంతరం ఇన్నాళ్లా ఈత ప్రియులు, క్రీడాకారులకు దూరంగా ఉన్న ఈ కాంప్లెక్సును గురువారం ఆమె చీఫ్ ఇంజనీర్ రవికృష్ణరాజు, కార్యనిర్వహణ ఇంజనీర్ సుధాకర్ తదితరులతో కలిసి సందర్శించారు. చాన్నాళ్లుగా ఈతకొలను అందుబాట్లో లేకపోవడంతో నగర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ కోచింగ్ తీసుకుని క్రీడల్లో పాల్గొనేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. అంతేకా కుండా ఇక్కడ శిక్షణ పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడి యంత్ర పరికరాలు మరమ్మత్తులకు చేరాయి. దీంతో కొన్నాళ్లుగా జరుగుతున్న పనుల్ని మేయర్ పర్యవేక్షించారు. ముద్ధప్రాతి పదికన పనులు ముగించి తక్షణమే ప్రజలకు అందుబాట్లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా మేయర్ ఆదేశించారు. అందుకోసం సిరామిక్ టైల్ ్స కోసం రూ. 19.20 లక్షలతో అంచనా వేశారు. న్యూ ఇన్‌లెట, ఔట్‌లెట్ పైప్‌లతో పాటు మరిన్ని మరమ్మత్తుల కోసం రూ. 9.60 లక్షలు, పాతవి తీసేసికొత్త వాటిని అమర్చేందుకు రూ. 17.60 లక్షలు (మొత్తం సుమారు రూ. 65 లక్షలతో) పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లకు అప్పగించారు ఈ నేపథ్యంలో ఎలాగైనా ఈనెలాఖరుకు పనులు పూర్తి చేసి మే 15వ తేదీ నాటికి ప్రజలకు బీచ్‌రోడ్డులో ఉన్న ఆక్వా స్పోర్ట్స్‌కాంప్లెక్స్ (సిమ్మింగ్ పూల్)ను అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ ఆదేశించారు.



## 15న మనసా కవ్వించకే నన్నిలా పేరిట ఎస్పీ కోదండపాణి చిత్రగీతాలు

### పోస్టర్ ఆవిష్కరించిన మేయర్ గొలగాని హరివెంకటకుమారి

జగదాంబ, ఏప్రిల్ 13,ప్రభాతవార్త



కళ్యాంజలి సినీ సంగీత సాంస్కృతిక సంస్థ ఆద ర్యంలో ఈనెల 15న జరగనున్న సినీ సంగీత విభారిని విజయవంతం చేయాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పిలుపునిచ్చారు. ప్రముఖ సినీ సంగతత దర్శకులు ఎస్పీ కోదండపాని 49వ వర్ధంతి సందర్భంగా కళాంజలి సినీ సంగీత సాంస్కృతిక సంస్థ నిర్వర్తిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళ్యాంజలి అధ్యక్షుడుకె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 15న సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రం ఆడిటోనియంలో మనసా కవ్వించకే నన్నిలా శీర్షికన ఎస్పీ కోదండపాణి చిత్రగీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టుచెప్పారు. ర్యారోషన్‌లాల్ ఆర్కెస్ట్రా బృందం సంగీత సారధ్యం వహిస్తున్న ఈ విభావరిలో కె.రాజంద్రప్రసాద్, శంబరజోగారావు, ఫణిభూషణ్,రమేష్‌పట్నాయక్, కెవెస్ ప్రకాష్ మూలా శ్రీలత, పద్మజ, అక్కినపల్లి శైలజ వంటిగొప్పగాయకులు కోదండపాణిస్వర పరిచిన గీఆలు ఆలపించ నున్నారన్నారు. కార్యక్రమంలో విశఖ సంగీ కళాకారుల సంక్షేమ సంఘం అద్యఓఉలు మహమద్‌ఖాన్, సీనియర్‌న్యాయవాది ఎసశ్రీక్షస్ఎన్ రాజు, ఘంటసాలస్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్‌వ్యవస్థాపకులుచెన్నా తిరుమలరావు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న దేవదాయ శాఖ అధికారులు



జగదాంబ, ఏప్రిల్ 13,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీనూకాంబిక అమ్మవారిని గురువారం దేవాదాయ ధర్మదాయ శాఖ కాకినాడ ఆర్‌జెసి ఎం.వి. సురేష్‌బాబు, అమలాపురం సహాయ కమిషనర్ కె.ప్రసాద్ ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

## ఎపిఇపిడిసిఎల్ ఈఈ (ఆపరేషన్)గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.రాజశేఖర్‌ను అభినందించిన అఖిలపక్ష నాయకులు

జగదాంబ, ఏప్రిల్ 13,ప్రభాతవార్త



అనకాపల్లి ఎపిఇపిడిసిఎల్ డివిజన్ కార్యాలయంలో కశింకోట ఇస్కో ఇఇకె.రాజశేఖర్ బాధ్యతలు చేపట్టిన కె.రాజశేఖర్ మాట్లాడుతూ కశింకోట రిస్కో స్థాపించి నాలుగు దశాబ్దాలయ్యిందన్నారు. సుదీర్ఘ అనుభవం కల్గిన అధికారులు కార్మికులచే ఇంకా మెరుగైన సేవలు స్థానిక వినియోగదారులకు కలి ్పస్తారని అగనంపూడి ప్రాంతం విద్యుత్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని గతంలో అగనంపూడి అభివృద్ధి కమిటీ అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన వినతిపత్రం నేపథ్యంలో ఈ వారంలో అగనంపూడి ఇండోర్ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవిఎ నుండి 10 ఎంవిఎ సామర్థ్యం గల ట్రాన్స్‌పార్మర్ వినియోగంలోకి తేవడం జరుగుతుందని అంతేకాకుండా అగనంపూడి పునరావాస కాలనీలో మరో విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుదన్నారు. అగనంపూడిప్రాంత విద్యుత్ వినియోగదారులు సోలార్ విదుయత్‌లో వాడుకొని మిగులు విద్యుత్తుతను రిస్కోకు అమ్ముకున్నట్టయితే మీరు వాడిన విదు ్యతత్తును బిల్లు అడ్జస్ట్ చేసి విద్యుత్ ఇస్తామని అన్నారు. మిగిలిన మీరు ఇచ్చిన సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెల్తామన్నారు. ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి ప్రాంతంలో విద్యుత్ ఇబ్బందులు లేకుండా తమరు తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు తెలియచేసారు. 2018 సంవత్సరంలో అదనపు లోడుకు చాలామంది విద్యుత్ వినియోగదారులు డబ్బులు కట్టడం జరిగిందన్నారు. సింగిల్‌పేస్ నుండి థర్డ్‌పేస్ అప్లైడ్‌చేయలేదని అన్నారు. అగనంపూడి ప్రాంత తెల్లరేషన్ కార్డు కల్గిఇన పేదవారికి కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న దీనదయాల్ విద్యుత్ మీటర్లు కల్పించాలని, అగనంపూడి జాతీయ రహదారి సిగ్నల్‌నుండి దువ్వాడ రైల్వేస్టేషన్ వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటుకు జివిఎంసి వారికి ఎస్టీమేషన్ ఇవ్వాలని రిస్ ్కో ఉద్యోగులకు ఎపిఇపిడిసిఎల్ కార్మికుల వలే వయోపరిమితి పెంచాలని కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తునన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికారప్రతినిధి నెల్లిశ్రీనివాసరావు సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో విశాఖ జిల్లా లైన్స్‌క్లబ్ పర్సనల్ ఇన్‌చార్జి కడిమి హనుమంతరావు, వైయస్ ఆర్సీసి నుండి బొబ్బది అర్జున్‌రావు విశాఖజిల్లా టిడిపి కార్యదర్శి తలారి వెంకటరమణ, గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీనాయకులు మజ్జి శ్రీనివాసరావు, బిజెపి స్టేట్‌కౌన్సిల్ సభ్యులు అంగుళూరు ఈశ్వరరావు, అగనంపూడి పునరావాసకాలనీ నిర్వాసితుల యూత్‌నాయకులు ఎలమంచిలి అప్పలరాజు (బుల్లి) తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతోత్సవాలను ఆత్మగౌరవ పోరాటదినంగా పాటించాలి

జగదాంబ, ఏప్రిల్ 13,ప్రభాతవార్త



డాక్టర్ బాబాసాహెబ్ 132వ జయంతోత్సవాలను విశాఖ ఆత్మగౌరవ పోరాట దినంగా పాటించాలని సీనియర్ న్యాయవాది, అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్రకన్వీనర్ పిలుపునిచ్చారు. ఈనెలలో బాబు జగజ్జీవన్‌రామ్, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతోత్సవాన్ని భారీగా జరుపుకోవడం ఆనవాయితీ, దేశవా ్యప్తంగా ఈ మహానుభావుల జయంతి కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలు, దళితులు పాల్గొంటారన్నారు. ప్రతి ఒక్కరు అంబేడ్కర్ ఆశయ సాధనకు విద్యాధికులు, ఉద్యోగులు,న్యాయవాదులు, రాజ్యాంగపరంగా అనుభవిస్తున్న వారంతా మహానుభావుల ఆశయ సాధనకోసం, హక్కుల సాధనకోసం పోరాటం చేయాలన్నారు. నిమ్నజాతులు అణగారిన వర్గాలు గ్రామాలో అ అవమానాలకు, అస్పృశ్యతకు ఆర్థిక అసమానతలకు గురౌతున్నారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రాయితీలను ఎవరైతే ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారో వారి మీద గురుతర భాధ్యత ఉందని వారు బడుగుబలహీనవర్గాలు గ్రామీణ, మురికి వాడల్లో పాఠశాలలు, వైద్యాలయాలు ఆరోగ్యకేంద్రాలు స్థాపించాలన్నారు. అంతేకాకుండా న్యాయవ్యవస్థలో రూల్‌ఆఫ్ రిజర్వేషన్ పాటించాలన్నారు.

## ఉపాధి పనుల ప్రగతిపై సమీక్ష



చోడవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఇ.సందీప్ గురువారం బుచ్చయ్యపేట మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ప్రగతి పై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న భూరక్షలో భాగంగా సర్వే రాళ్ళు పాతడం పైన కూడా సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణ రాజు, తహశీల్దార్ అంబేద్కర్, ఏపీడి శ్రీనివాస్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కరక గ్రామంలో జరుగుతున్న సర్వే రాళ్ళు నాటే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## లక్ష్మీపురం రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



చోడవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

చోడవరం నుంచి లక్ష్మీపురం వెళ్లే రహదారిలో జిమ్ము వద్ద ఒక గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. గురువారం ఉదయం అటుగా వెళుతున్న కొందరు వ్యక్తులు చూసి విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ అప్పలనాయుడు సిబ్బంది సంఘటన స్థలం చేరుకుని పరిస్థితి పరిశీలించారు. అయితే ఈ వ్యక్తి వివరాలు తెలియకపోయినప్పటికీ ఇతడు శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన వాడని, నెల రోజులుగా ఈ ప్రాంతంలో ఉంటూ తాపీమేస్త్రిగా పనిచేస్తుంటాడని మద్యం సేవిస్తుంటాడని స్థానికులు కథనం. అయితే ఇతను ఏ విధంగా మృతి చెందడం అది తెలియరాలేదు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. ఎవరికైనా ఈ వ్యక్తి ఆచూకీ తెలిసే తమకు సమాచారం అందించాలని ఎస్సై అప్పల నాయుడు తెలిపారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ



ఆనందపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల్ గ్యాస్ ఉచిత కనెక్షన్ గ్రామ సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అత్యధికంగా మంజూరైన మండలంగా, ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామం తో కలిపి 1000 మందికి పైగా, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా ఆనందపురం మండలంలో మండల ప్రజలు, ఈ పథకాన్ని ఎక్కువమంది ఉపయోగించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, బుత్తల రాజు, గ్రామ పెద్దలు బుత్తల రమణ, కోరాడరాము గ్రామ వాలంటీర్స్, ఈదు మరదేస్, బుత్తల సందీప్, శ్రీ సత్య సాయి భజన మండలి కో-కన్వీనర్, డి.పి.రాజు సచివాలయం సిబ్బంది, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎరుకమాంబ జాతరకు గవిరెడ్డి విరాళం



మాడుగుల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మాడుగుల మండలం వీరవల్లి అగ్రహారం గ్రామంలో గురువారం గ్రామదేవత శ్రీ ఎరుకు మాంబ అమ్మ వారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుర ప్రజలు భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుములు సమర్పించి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఎడ్లబల పోటీలను వాడుక మాజీ ఎమ్మెల్యే గంగిరెడ్డి రామానాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మొదటి బహుమతిగా రూ.12వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి అగ్రహారం గ్రామ మాజీ ఎంపీటీసీ పాచిలా రమణ, పాచిల నాగేష్, దొండ వీరబాబు, సాలపు ముత్యాలు నాయుడు, పాచిల గుణజీ, దాడి రాజు, మజ్జి శ్రీను, సుంకరి బాబులు, విస్సరాపు సత్తిబాబు, సుంకరి వెంకట అప్పారావు, కోన దుర్గమ్మ, భోగాది త్రినాథ్, కోన రవి, రేఖ రమణ, తలారి రామన్న దొర, తలారి మాధవ్, సుంకరి లక్ష్మిరావు, సత్యన్నారాయణ, రాజేశ్వరరావు, సాలపు రాము, తాటికొండ మహేష్, త్రినాథ్, సంజీవ్, కార్యకర్తలు ముఖ్య నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం వనబసింగి పంచాయితీ స్థానిక వనబసింగి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున గ్రామ సచివాలయ కన్వీనర్లు గృహసారధుల ఆధ్వర్యంలో గ్రామంలో 64గృహాలను సందర్శించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్ల మనం ఎంతో నష్టపోయామని కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మనమంతా సుఖంగా ఉన్నామని రానున్న ఎలక్షన్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి మల్లికార్జున పాటు వైసిపి సోషల్ మీడియా మండల కన్వీనర్, ధారెల గ్రామ సచివాలయ కన్వీనర్, పాంగి పులిరాజు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గోల్లూరి సింహాద్రి, బాలకృష్ణ, వైసీపీ స్థానిక నాయకులు జయదేవ్, జగన్నాథం, అర్జున్, మోహన్, చంటి, గృహసారధులు, మర్రి రాజు కరింగ గోపి గబుడు నాగేశ్వరరావు, సోనాయి మత్యరాజు, లబుదు భవాని, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఎఫ్ అండ్ ఆర్ఓఎఫ్ఆర్ పోడుభూమి పట్టాల పంపిణీ కార్యక్రమం



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీలో స్థానిక దారేలా గ్రామంలో 2023 సంవత్సరమునకు గాను రెండవ గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో పంచాయితీలో గల పోడు భూముల్లో సాగు చేసే రైతులకు 99 మంది అర్హులైన లబ్ధిదారులకు ఓఆర్ఎఫ్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమం, స్థానిక సర్పంచ్ పాండురంగ స్వామి, ఎంపీటీసీ మల్లికార్జున, గ్రామ సచివాలయ కన్వీనర్ పులిరాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పట్టాలు అందించారు. గ్రామ సభలో సమస్యలను ముఖ్యంగా (మంచి నీరు సిసి రోడ్లు) పరిష్కారం కొరకు తీర్మానం చేసి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య ఎక్కడైతే ఉందో దాన్ని పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. పట్టాల పంపిణీ కార్యక్రమంలో పంచాయితీ గ్రామ పెద్దలు, స్థానికులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం

### లక్కవరపుపేటలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించిన పోలీసుల బృందం : ముఖ్య అతిథిగా హాజరైన సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మండలంలో లక్కవరపేట పంచాయితీ తూరుమామిడి గ్రామంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ ఏ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని జీకేవీధి పోలీసుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజల కొరకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఏమైనా సమస్యలు ఉంటే పోలీసులను నేరుగా సంప్రదించవచ్చని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన గంజాయి పంట జోలికి పోవద్దని వాటికి బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపి సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించి అత్యధిక లాభాలు పొందే అవకాశాలు ఉంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి పంటకు ప్రత్యామ్నాయంగా విత్తనాలు పంపిణీ చేస్తుందని అందుకు మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న ప్రజలకి చీరలు వంట పాత్రలు గొడుగులు పుస్తకాలు టీ షర్టు వాలీబాల్, క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఇన్స్పెక్టర్ ఖలీల్, జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ వితరణ



యలమంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మనం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు భాగంగా యలమంచిలి పట్టణంలో కొఠారి కాంప్లెక్స్ వెనుక నివాసం ఉంటున్న ఒక ఒంటరి మహిళకు కొద్దికాలం క్రితం యాక్సిడెంట్ వల్ల కాలు విరిగి ఏ దిక్కు లేక జీవనం సాగిస్తూ ఎక్కడికైనా వెళ్లేందుకు ఇబ్బంది పడుతూ ఉండటం మనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చూసి ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ అయిన శరపాక సతీష్, విజయ దంపతుల ఆర్థిక సహాయంతో ఒక ట్రై సైకిల్ కొని యలమంచిలి టౌన్ ఎస్సై పాపి నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పాపినాయుడు మాట్లాడుతూ ఆ మహిళ ఉంటున్న పరిస్థితి చూసి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఇటువంటి అనాథలకు సహాయం చేస్తున్న మనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మనం చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మురుకుర్తి గోపి, వైస్ ప్రెసిడెంట్ శరపాక సతీష్, కార్యదర్శి పండూరి సురేష్, కర్రి వీరు నాయుడు మాస్టారు, సూరకాసుల శివప్రసాద్, దొడ్డి వెంకటేష్, తంగేటి సూర్య ప్రకాష్, అల్లు రత్నరాజు మాస్టారు దైవ కాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చెరువులు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వైసీపీ ప్రభుత్వం ముందంజ : అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలో మారుమూల ప్రాంతమైన ఎర్ర చెరువుల గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడంలో వైసిపి ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్ర ప్రగతిని ప్రపంచానికి చాటి చెప్పాలనే సంకల్పంతో సీఎం పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు సప్ప గడ్డ ఆనంద్, లోత దేముడు, మండల సచివాలయ కన్వీనర్ పోతురాజు కృష్ణమూర్తి, ఎంపీటీసీ సత్యనారాయణ, వాలంటీర్లు గృహసారథులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో జియో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం..

### చరవాణి సంకేతాలకు అంతరాయం

### -విద్యుత్ శాఖ చొరవతో మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మండలంలో రింతాడ పంచాయితీ దుచ్చరపాలెం గ్రామంలో వాతావరణంలో మార్పుల కారణంగా కురుస్తున్న వర్షాలకు పిడుగుపాటుకు గురై జియోటవర్ ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా ధ్వంసమైంది. దాంతో గత రెండు రోజులుగా ఆ ప్రాంతంలో చరవాణి సంకేతాలు నిలిచిపోయాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్‌ని తొలగించి మరో ట్రాన్స్ ఫార్మర్‌ని ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించడంతో యధావిధిగా చరవాణి సంకేతాలు అందుబాటులోకి వచ్చాయని గ్రామస్తులు తెలిపారు.

## జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంపై ఎమ్మెల్యే సమీక్ష



నర్సీపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న జగనన్న మా భవిష్యత్ కార్యక్రమంపై గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నర్సీపట్నం నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, మండల సచివాలయం కన్వీనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మండలాధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, గొలుగొండ మండలాధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

## 17న శ్రీలలితా నర్సింగ్ హోమ్‌లో ఉచిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్



నర్సీపట్నం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఈ నెల 17న నర్సీపట్నం శ్రీలలితా నర్సింగ్ హోమ్‌లో ఉచిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్త్రీ వైద్య నిపుణులు డా.శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సియాన్ క్యాన్సర్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో రేడియేషన్ లేకుండా, నొప్పి లేకుండా తాకకుండా 40సం.ల వయసు దాటిన వారికి రొమ్ములో గడ్డలు ఉన్నట్టు అనిపించిన వారు తప్పకుండా రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలన్నారు. 17న సోమవారం ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు ఉచిత రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరుగుతుందన్నారు.

## రాష్టానికి పట్టిన కర్మ పోవాలంటే చంద్రబాబు సీఎం కావాలి మాజీ మంత్రి అయ్యన్న



నర్సీపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

రాష్ట్రానికి పట్టిన కర్మ పోవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం సాయంత్రం నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామ పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనకు 2024 ఎన్నికల్లో చమరగీతం పాడి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడమే పనిగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, జెడ్పీటీసీ సుకల రమణమ్మ, సీనియర్ నాయకులు బోళెం రామప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని జీతభత్యాలు నిలిపివేయడం తగదు

అరకులోయ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మండల ప్రాథమిక పాఠశాల లిట్టిగూడ గ్రామంలో ఎస్‌జిటిగా పనిచేయుచున్న ఉపాధ్యాయుడు ఎల్.బి చంద్రశేఖర్ జీతభత్యాలు మండల విద్యాధికారిణి ఎటువంటి సహాయక కారణం లేకుండా నిలుపుదల చేయడం తగదని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కె.రఘునాథ్, ఎం.బాబురావు అన్నారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఇదే విషయంపై ఎంఈఓను యుటిఎఫ్ నాయకులు సంప్రదించగా సప్లిమెంటరీ బిల్లు పెట్టిస్తానని హామీ ఇచ్చారని, అయినప్పటికీ ఈరోజు వరకు సదరు ఉపాధ్యాయుని జీతాల బిల్లు చేయకుండా తాత్సారం చేస్తూ ఉన్నారని వారు తెలిపారు. దీనివలన ఉపాధ్యాయుడు మానసికంగా, ఆర్థికంగా వేదనకు గురి అవుతున్నారన్నారు. జీతాలు నిలుపుదల చేయడం వలన ఉపాధ్యాయుని కుటుంబమంతా తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల జీతభత్యాలు ఆపడం ఏ నిబంధనలో భాగమని వారు ప్రశ్నించారు. చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయుల జీతభత్యాలు ఆపి ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం ఎంఈఓకి తగదని యుటిఎఫ్ నాయకులు అన్నారు. తక్షణమే ఉపాధ్యాయుని జీతభత్యాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు పునరావృతం అయితే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. యుటిఎఫ్ అరకు వేలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం విజయ రావు, ఎస్ రామచందర్‌లు పాల్గొన్నారు.

## సంతల్లో సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు అరకు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రమేష్ వినతి



అరకులోయ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ ఆదేశాల మేరకు గురువారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను అరుకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్ మర్యాదపూర్వకం గా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అరకులోయ నియోజకవర్గం పరిధిలోని వారపు సంతల్లో నెల కొన్న పలు సమస్యలను వివరించి వాటిని పరిష్క రించాలని కోరారు. ఈ సందర్భంగా అరకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రాజా రమేష్ బోస్ మాట్లాడుతూ గడచిన నాలుగు నెలలుగా నియోజక వర్గంలో గల అన్ని సంతలను పరిశీలించామని, సంతల్లో అతి ప్రాముఖ్యమైన అవసరతలను గుర్తించి కలెక్టర్‌కు వివరించి, వాటిని తక్షణమే పరిష్కారం చూపవలసిందిగా కోరినట్లు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వారపు సంతలలో రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన అటవీ ఫలాలు, ఇతర సరుకులను క్రయ, విక్రయాలు జరుపుకోవ డానికి ఎటువంటి షెడ్డు సౌకర్యాలు లేనందున రైతులు చాల ఇబ్బంది పడుతున్నారని, వర్షాకాలంలో సరుకులు తడిసి ముద్దవడం వలన రైతులు నష్టపోతున్నారని, వారి సౌకర్యార్థం షెడ్లును ఏర్పాటు చేయాలని, అలాగే రైతులకు మార్కెట్లలో తాగునీరు, స్వలాబ్ కాంప్లెక్స్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. అదేవిధంగా సంతలల్లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని, రైతుల సౌకర్యార్థం అరకలోయలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నిర్మించుటకు 10 సెంట్లు స్థలం కేటాయించాలని కోరినట్లు చెప్పారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా చైర్మన్ రాజా రమేష్ బోస్ తెలిపారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో మార్కెట్ యార్డ్ డైరక్టర్ బిబి సొర్రు, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జగన్, కుంతురల సర్పంచ్ చిన్నారావు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చరాదాని పంచాయితీలో తీర్మానం చేసిన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దారేల పంచాయితీలో సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అధ్యక్షతన పంచాయితీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ఎవరైతే బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాకూడదని గ్రామ తీర్మానం చేయడం జరిగిందని అదే విధంగా గిరిజన ప్రాంతంలో కొండ కుమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని కూడా గ్రామ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ చిన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జలియన్ వాలాబాగ్ సంస్మరణ దినోత్సవం



అరకులోయ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జలియన్ వాలాబాగ్ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. శాంతియుతంగా సమావేశమైన సామాన్య ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధులపై జనరల్ డయ్యర్ సైన్యంతో కాల్పులు జరిపిన దురాగతాన్ని చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి విద్యార్థులకు వివరించారు.

## కొత్తపాలెం రెవెన్యూలో శాశ్వత భూహక్కు పథకంలో సర్వే రాళ్లు ఏర్పాటు



గొలుగొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

సమగ్ర భూ సర్వేలో భాగంగా మొదటి దశలో సర్వే పూర్తి చేసుకున్న కొత్తపాలెం రెవెన్యూలో నిర్ధారించిన సరిహద్దు ప్రకారం సర్వేరాళ్లు ఏర్పాటు కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు గురువారం ప్రారంభించారు. మండలంలో సమగ్ర భూ సర్వేలో మోడల్ విలేజ్‌గా ఎంపిక చేసిన కొత్తపాలెం రెవెన్యూలో సర్వే పూర్తయితే ఇప్పటికే పూర్తి స్థాయి రెవెన్యూ రికార్డును సిద్ధం చేసిన అధికారులు సరిహద్దు నిర్ధారించి రాళ్లను ప్రతి కార్యక్రమం తహశీల్దార్ జి.ఆనంద్ రావు ఆధ్వర్యంలో చేపట్టారు. రెవెన్యూలో ఉన్న రైతులందరికీ వారి వారి భూముల నిర్ధారించిన స్వరాజ్య ప్రకారం ప్రభుత్వం ద్వారా సరఫరా జరుగుతున్న హద్దు రాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూలో ఉన్న 20 మంది రైతులు, 38 ఎల్పిసి నెంబర్‌లో ఇలా సర్వేలో గుర్తించామని అన్నారు. ఒక నెంబర్ వివాదంలో ఉందని అది రైతులకు రైతులకు ఒప్పందానికి వస్తే అది కూడా పూర్తి చేస్తామన్నారు. అయితే ప్రస్తుతం జగనన్న శాశ్వత భూ హక్కు పత్రంగా ఈ పనులు పూర్తి చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర భూ సర్వే డిటి బాలు దొర, మండల్ సర్వేర్ చినబాబు, ఆర్ఐ నాగరాజు, సచివాలయ సర్వే సిబ్బంది, సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆ గ్రామానికి మంచినీటిని సమస్య లేకుండా చూడండి... ఎంపిటిసి వినతి



నక్కపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు శివారు కొత్తూరు గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే స్పందించి ఆ గ్రామానికి మంచినీటి అందించాలని ఎంపీటీసీ సభ్యులు కుంచె మధు కోరారు. ఈవిషయమై ఆ గ్రామస్తులు యువత వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఎంపీటీసీ మధు మండల అభివృద్ధి అధికారి దెందుకురి సీతా రామరాజు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎంపీడీఓ మే నెల నాటికి (చేతి పంపు) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మధు తెలిపారు.

## జనసేన నుంచి వైకాపాలో చేరిక



ఎస్.రాయవరం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

జనసేన పార్టీ నక్కపల్లి పట్టణ నాయకులు అల్లాడ రమణబాబు వైకాపాలో గురువారం సాయంత్రం చేరారు. అడ్డు రోడ్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ నాయకులు శ్రీరామ్ నరసింహమూర్తి, యలమంచిలి తాతబాబు, గొర్ల నరసింహమూర్తి, సొరకాసుల గోవిందు, గొర్ల నాగ అప్పలరాజు, ఎరిపల్లి ముసలయ్య, మెరుగు కొర్లయ్య అల్లు రమణ, ఎరుపల్లి నగేష్‌ల సమక్షంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు రమణబాబుకు పార్టీ కండువా వేసి పార్టీలో చేర్చారు. ఈ కార్యక్రమంలో కరణం ఈశ్వరరావు, కర్రీ చిన్నబ్బాయి, వెలగా బాబ్జి, గొర్ల బాబురావు, తంగేళ్ల హనుమంతు, పల్లా చిన్నబ్బాయి, చొప్ప శీను తదితరులు ఉన్నారు.

## పీవో రోణంకికి ఘనంగా వీడ్కోలు పలికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, ఏప్రిల్ 13,ప్రభాతవార్త

పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ బదిలీ అయిన నేపథ్యంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నరసింగరావు సంయుక్తంగా గురువారం ఘన వీడ్కోలు పలికారు. ఇంతకాలం తమ గిరిజనులకు సేవలందించినందుకు గానూ కృతజ్ఞతలు తెలిపారు.

## మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు

భీమునిపట్నం, ఏప్రిల్, 13, ప్రభాతవార్త

జీవిఎంసి 4వ వార్డులో మొదటిరోజు గడప గడపకు మన ప్రభుత్వంలో పర్యటనలో భాగంగా 260 ఇళ్ళు గడప గడపకు తిరిగి నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు కోసం మహిళలకు వివరించారు. మహిళలతో అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ధనికులు కోసం పని చేస్తే వైసిపి ప్రభుత్వం పేదలు మధ్యతరగతి బుడుగు బలహీన వర్గాల కోసం మహిళలు అభ్యున్నతి కోసం పాటు పడుతూ వారి కళ్ళల్లో ఆనందమే చూడాలన్నదే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం అన్నారు. నిడుగొట్టు, మెట్ట మీద కోలనీ, పెదబసలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా నిడుగొట్టులో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బోయిలూరులో వాటర్ ట్యాంక్ చర్చి దగ్గర నిర్మాణం చేపట్టాలని, పెదబసలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని అవంతి దృష్టిలో పెట్టగా సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, 4వ వార్డు కార్పొరేటర్ దౌలిపల్లి కొండబాబు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వార్డు ప్రెసిడెంట్‌లు, ఆయా.. ఆయా పదవుల్లో ఉన్న వారు ముఖ్యనాయకులు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, ఆయా పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 16న నమామి సాయి శత రుద్రీయంనకు ఏర్పాట్లు

### శ్రీ సత్య సేవా సంస్థలు జిల్లా అధ్యక్షులు పిఆర్‌ఎస్‌ఎన్ నాయుడు

పీఎం పాలెం, ఏప్రిల్ 13, ప్రభతవార్త

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగాఈ నెల 16న ప్రపంచ శాంతి, లోక కళ్యాణార్థం పీఎం పాలెంలో గల శ్రీ సత్య సాయి బాబా మందిరంలో 38వ నమామి సాయి శత రుద్రీయం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీ సత్య సేవా సంస్థలు విశాఖ జిల్లా అధ్యక్షులు పిఆర్‌ఎస్‌ఎన్ నాయుడు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేదాధ్యయన విభాగం, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు విశాఖ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈ నెల 16న ఆదివారం ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తామన్నారు. కావున యావన్మంది ఆస్తిక మహాశయులు విచ్చేసి శ్రీ సత్యసాయీశ్వరుని లింగమునకు స్వయంగా అభిషేకం చేసుకొని ప్రసాదం స్వీకరించి శ్రీ సత్య సాయీశ్వరుని దివ్య కృపాశీస్సులు పొందాలని జిల్లా అధ్యక్షులు పి ఆర్ఎస్ ఎన్ నాయుడు, పీఎం పాలెం భజన మండలి శ్రీ సత్య సాయి భక్తులు కోరుతున్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



అరకులోయ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల జాతీయ సేవా పథకం యూనిట్ 1,2, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ మన దేశానికి మంచి రాజ్యాంగాన్ని రచించిన గొప్పవ్యక్తి అంబేద్కర్ అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, పి.చలపతిరావు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన మహనీయుడు అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి స్వయంకృషితో అత్యున్నత స్థానాన్ని అలంకరించిన మహనీయుడు కావున విద్యార్థులు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఐక్యూఎసీ కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, జి.సుజాత, పి.సుందరీ రాణి, ఎవిఆర్ ప్రసాద రావు, ఎన్.నాగేశ్వరరావు, బి.గుర్రయ్య, ఎం.అనితకుమారి, జి.గోవిందరాజు, బి.అంబేత్ కుమార్, బి.రాజా, కె.గోపాలకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## నేడు పాయకరావుపేట నియోజవర్గంలో ఎమ్మెల్యే బాబురావు పర్యటన



నక్కపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ గొల్ల బాబురావు పలుచోట్ల ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాయకరావుపేట నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో ఆయన పర్యటించనున్నారని పార్టీ వర్గాలు తెలిపారు. ఎస్.రాయవరం మండలంలోని ఉదయం 8గం.లకు కోరుప్రోలు, భీమవరం, వొమ్మవారం, లింగరాజుపాలెం, గోకుపాడు గ్రామాలతో పాటు నక్కపల్లి మండలంలోని శుక్రవారం ఉదయం 9:30గం.కు నక్కపల్లి, నక్కపల్లి ఎంపీడీఓ కార్యాలయం, డొంకడా, పాయకరావుపేట మండలంలోని 10:30గం.కు పాయకరావుపేట టౌన్, సత్యవరం గ్రామాల్లో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎమ్మెల్యే బాబురావు పాల్గొనే కార్యక్రమాల్లో ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు గురువారం కోరారు.

14-04Pg5exHMNWJQEP:Layout 1 4/14/23 12:59 AM Page 1



# పిడుగు వల్ల భూమిపై కొత్తరకం పాస్ఫరస్!



**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అమెరికాలో ఇటీవల ఓ చెట్టుపై పడిన పిడుగు వల్ల భూమిపై గతంలో ఎన్నడూ కనిపించని సరికొత్త పాస్ఫరస్ ఏర్పడటానికి కారణమైంది. ఫ్లోరిడా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త మాథ్యూ పసెక్ దానిని గుర్తించారు. నూతన పాస్ఫరస్ పదార్థం ఘన రూపంలో ఉన్నదని పసెక్ తెలిపారు. దానిని ఓ శిలలో గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఫ్లోరిడాలోని న్యూపోర్ట్ రిచే ప్రాంతంలో ఓ చెట్టుపై పడిన పిడుగు దాని వేర్లపై పోగుపడిన ఇనుమును..చెట్టు లోపల ఉన్న కార్బన్‌ను అధిక ఉష్ణోగ్రతలో మండించింది. ఫలితంగా జరిగిన రసాయనిక చర్యల వల్ల కొత్త రకం పాస్ఫరస్ పదార్థం ఆవిర్భవించిందని పసెక్ తెలిపారు. అంతరిక్షంలో మాత్రమే ఇలాంటి పదార్థాల ఉనికికి అవకాశముంటుందన్నారు.

# ఒకే నియోజకవర్గం నుంచి అన్నాతమ్ముళ్ల పోటీ

## మాజీ సిఎం బంగారప్ప నియోజకవర్గంలో విచిత్రం



**శివమొగ్గ, ఏప్రిల్ 13:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత ఎస్ బంగారప్ప కుమారులు ఇపుడు రెండుపార్టీలతరపున ఒకే నియోజకవర్గంలోపోటీకి దిగారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలనుంచి ఇద్దరు సోదరులు పోటీచేస్తుండటం ఇపుడు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది వచ్చేనెల పదవ తేదీ ఎన్నికలకు వెళుతున్న కర్ణాటకలో కుమార్ బంగారప్ప, మధుబంగారప్పలు ఒకరిపై ఒకరు ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. శివమొగ్గజిల్లాలోని సోరబా నియోజకవర్గంనుంచే వీరిద్దరూ పోటీకి దిగారు. ఆయన తండ్రి బంగారప్ప 1967నుంచి 1994లవ రకూ ఇదే నియోజకవర్గంనుంచి ప్రాతి నిధ్యం వహించి తర్వాత లోక్‌సభకు ఎన్నికయ్యారు. కుమార్ బంగారప్ప బిజెపినుంచి పోటీచేస్తు సోరబానుంచి మళ్లీ ఎన్నికయ్యేందుకు కృషిచేస్తుంటే ఆయన తమ్ముడు మధుబంగారప్ప కాంగ్రెస్ టికెట్‌పై ఇక్కడినుంచే పోటీలో ఉన్నారు. 2018 ఎన్నికల్లో కుమార్ బంగారప్ప మధును 3286 ఓట్లతో ఓడించారు. 2018 ఎన్నికల సమయంలోనే కుమార్ బిజెపిలోచేరి పోటీచేసారు. కాంగ్రెస్‌కు రాజీనామాచేసి బిజెపి టికెట్‌పొంది పోటీచేసి గెలిచారు. అప్పటికి మధు సోరబానుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. జెడిఎస్‌నుంచి మళ్లీ ఎన్నికయ్యేందుకు కృషిచేస్తూ 2021లో కాంగ్రెస్‌లో చేరారు. సోదరుల పోటాపోటీలమధ్య ఎన్నికల సమరం ఆసక్తికరంగా మారింది. కుటుంబ వివాదాలుకూడా ప్రచా రంలోకి వచ్చాయి. రెండు వైపులా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ప్రారం భించారు. 2004నుంచి ఈ సోదరులు ఎన్నికల ప్రత్యర్థులుగా ఉన్నారు. అప్పటికే బంగారప్ప జీవించి ఉన్నారు కూడా. కుమార్ బంగారప్ప సోరబానుంచి నాలుగు పర్యాయాలు గెలిచారు. మంత్రిగాకూడా వ్యవహరించారు.

మధు బంగారప్ప 2013లో గెలిచారు. కన్నడ చలన చిత్ర రంగంలోకూడా వీరు చిరపరిచితులే.

కుమార్ నటుడిగా కొన సాగితే మధు నటుడిగానే కాకుండా నిర్మాతగా కూడా పని చేసారు. వారి తండ్రి తరహా లో నే ఇద్దరూ రాజకీయాల్లోకి రావాలన్న లక్ష్యంతో రెండు పార్టీలనుంచి ప్రాతినిధ్యం వహి స్తున్నారు. కుమార్ కాంగ్రెస్‌లో ఉంటే మధు బిజెపి, జెడిఎస్, సమాజ్ పార్టీల నుంచి కూడా పోటీచేసిన సందర్భాలున్నాయి.

# బిబిసి ఇండియాపై ఇడి కేసు నమోదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ప్రముఖ మీడియా సంస్థ బిబిసి ఇండియాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) కేసు నమోదు చేసింది. విదేశీ నిధుల వ్యవహారంలో ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఈ కేసులో ఆర్థిక లావాదేవీల వివరాలు సమర్పించాలని బిబిసి ఇండియాను ఆదేశించింది. అలాగే విదేశీ రెమిటెన్సుల(ప్రవాసుల నుంచి అందిన నిధుల) వివరాలు పరిశీలిస్తున్నట్లు ఇడి వర్గాలు తెలిపాయి. బిబిసి ఇండియా కార్యాలయంలో కొద్ది నెలల క్రితం ఐటిశాఖ తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కొన్నిరోజులపాటు నిర్వహించిన ఆ తనిఖీలను సోదాలు కాదు..సర్వే అని అధికారులు ఆ సందర్భంగా పేర్కొన్నారు. అయితే, 2002 గుజరాత్ అల్లర్ల వెనుక అప్పటి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత ప్రధాని మోడీ హస్తం ఉన్నదంటూ బిబిసి వివాదాస్పద డాక్యుమెంటరీని ప్రసారం చేసిన కొన్ని రోజులకే ఈ తనిఖీలు జరగడం గమనార్హం. గుజరాత్ అల్లర్లలో మోడీ ప్రమేయముందంటూ ఇండియా ద మోడీ క్వశ్చన్ పేరుతో రెండు భాగాలుగా ఇటీవల విడుదలైన డాక్యుమెంటరీలో బిబిసి పేర్కొంది. దానిపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అల్లర్ల విషయంలో న్యాయస్థానాల్లో మోడీకి క్లీన్‌చిట్ లభించాక ఇలా అభాండాలు వేయడమేమిటని బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ డాక్యుమెంటరీ లింకుల్ని కేంద్రప్రభుత్వం సోషల్ మీడియాలో నిషేధించింది.

# ఖర్గేతో శరద్‌పవార్ భేటీ

## విపక్ష ఐక్యకూటమిపై విస్తృత చర్చలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** పార్లమెంటుకు వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని బిజెపిని ఓడించేందుకు దేశంలోని విపక్షాలన్నీ ఐక్యకూటమిగా ఏర్పడాలన్న లక్ష్యంతో బీహార్‌సిఎం, డిప్యూటిసిఎంలు వివిధ పార్టీలనేతలను కలుసుకుంటున్న తరుణంలో ఇపుడు శరద్‌పవార్‌సైతం అందుకు సిద్ధం అవుతున్నారు. రెండురోజులనుంచి బీహార్‌సిఎం నితీష్‌కుమార్, డిప్యూటిసిఎం తేజస్వియాదవ్‌లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్‌గాంధీ ఇతర నాయకులను ఖర్గేనివాసంలోకలిసి కూటమి ఐక్యతపై చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌ను కూడా ఆయన నివాసంలోకలిసి ఐక్యకూటమిపై చర్చలుజరిపారు. ఇపుడు నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్‌పవార్‌కూడా కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. ఈ సమావేశంలో రాహుల్‌గాంధీకూడా ఉన్నట్లు సమాచారం. పవార్ మహారాష్ట్రనుంచి ఈ సాయంత్రమే బయలుదేరి ఢిల్లీకి వెళ్లారు. ప్రతిపక్ష ఐక్యతపై చర్చలు మరింత పరిధిని పెంచేందుకు ఆయనసైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. భావసారూప్యతకలిగిన పార్టీలన్నింటినీ ఒకేవేదికపైకి తెచ్చి బిజెపికి చెక్‌పెట్టాలని నిర్ణయించారు. అయితే పవార్ ఇటీవలే పారిశ్రామికవేత్త గౌతమ్ ఆదానికి మద్దతు పలుకుతూ ముందుకువచ్చారు. ఆదాని వ్యవహారంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణజరిపించడమే మేలని ఆయన పేర్కొన్నారు. విపక్షాలన్నీ జెపిసిదర్యాప్తునకు డిమాండ్‌చేస్తే పవార్ మాత్రం సుప్రీం న్యాయమూర్తితో విచారణజరిపించాలని డిమాండ్‌చేయడం విపక్షాలనుసైతం కలవరపరిచింది. ఇపుడు తాజాగా పవార్ ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీలతో భేటీకావడం మరింతప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలోనే ఉన్న సిఎం నితీష్, డిప్యూటి సిఎం తేజస్విలు కూడా పవార్‌ను కలిసి చర్చలు జరుపుతారన్న వార్తలు ఇపుడు దేశ రాజధానిలో గుప్పుమన్నాయి.

# ఎన్‌సిఇఆర్‌టి 11వ తరగతి పుస్తకం నుంచి

## మౌలానా ఆజాద్ పాఠ్యాంశం తొలగింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్( ఎన్‌సిఇఆర్‌టి ) 11వ తరగతి పాఠ్య పుస్తకం నుంచి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పాఠ్యాంశాన్ని తొలగించారు. పాఠ్యపుస్తకం నుంచి స్వతంత్ర భారత దేశపు మొదటి విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాఠ్యాంశాన్ని తొలగించడంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే ఎన్‌సిఇఆర్‌టి పాఠ్య పుస్తకాల నుంచి మహాత్మాగాంధీ హత్య, స్వాతంత్ర్యానంతరం గాంధీ పాత్రకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించడం వివాదాస్పదమైంది. గాంధీ హత్యానంతరం ఆనాటి నెహ్రూ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్‌పై కొంతకాలంపాటు నిషేధం విధించింది. ఈ చారిత్రక వాస్తవాల్ని విద్యార్థులకు తెలియకుండా చేయడమేమిటని పలువురు విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రూపకల్పన కోసం రాజ్యాంగ పరిషత్‌కు 1946లో ఎన్నికలు జరిగాయి. ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న ఆజాద్‌ది కీలక పాత్ర. దేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి ముందు ఏర్పాటు చేసిన బ్రిటీష్ కేబినెట్ మిషన్‌తో భారత్ తరపున చర్చల బృందానికి ఆజాద్ నేతృత్వం వహించారు. దేశాన్ని రెండుగా విడగొట్టాలన్న జిన్నా ఆలోచనల్ని ఆజాద్ గట్టిగా వ్యతిరేకించారు.

# కర్ణాటకలో సంకీర్ణ ప్రభుత్వం - పీపుల్స్ పల్స్ సర్వే

**బెంగళూరు, ఏప్రిల్ 13:** మే నెలలో కర్ణాటక అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే పార్లమెంటు ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. ముఖ్యంగా అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీ పోరు జరిగే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ కర్ణాటకలో ప్రీపోల్ సర్వేను నిర్వహించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు గాను మెజార్టీకి అవసరమైన 113 సీట్లను ఏ పార్టీ కూడా గెలుచుకోలేదని పీపుల్స్ పల్స్ సర్వేలో తేలింది. కర్ణాటకలో మళ్లీ హంగ్ వస్తుందని వెల్లడైంది. జెడిఎస్ నేత కుమారస్వామి మరోసారి కింగ్ మేకర్ కానున్నారని తేలింది. ప్రాబబిలిటీ ప్రొఫెషనల్ మెథడాలజీ పద్ధతిలో ఈ సర్వేను నిర్వహించారు. మొత్తం 56 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వేచేశారు. ప్రతి నియోజకవర్గంలో ఐదు పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసి, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 20 శాంపిల్స్ తీసుకున్నారు. మొత్తం 5,600 శాంపిల్స్ సేకరించడం జరిగింది. పురుషులు, స్త్రీలు, పేదలు, సంపన్నులు, కులం, వయస్సు ప్రాంతం ఇలా అన్నీ తగు నిష్పత్తిలో ఉండేలా శాంపిల్స్‌ను సేకరించి అనలైజ్‌చేశారు. కర్ణాటకలో ఏ పార్టీకి అధికారాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాదు. కాంగ్రెస్ అధిక స్థానాలను




గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరిస్తుంది. కాంగ్రెస్‌కు 98(95 నుంచి 105 స్థానాలు), బిజెపికి 92 (90 నుంచి 100 మధ్య సీట్లు) వస్తాయి. కుమారస్వామి జెడిఎస్ పార్టీ 27 సీట్లను (25 నుంచి 30 మధ్య) గెలుచుకుంటుంది. గాలి జనార్ధన్‌రెడ్డి స్థాపించిన కెఆర్‌పిపి పార్టీకి ఒకటి లేదా రెండు సీట్లు రావచ్చు. ఎంఐఎం, ఎస్డీపిఐ, ఆప్ పార్టీలకు ఒక్క సీటు కూడా రాకపోవచ్చు. 2018 నాటి హంగ్ ఫలితాలు మళ్లీ పునరావృతం అవుతాయి. కాంగ్రెస్‌కు 41శాతం, బిజెపికి 36శాతం, జెడిఎస్‌కు 16శాతం, ఇతరులకు 7శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. గత ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ బలం మరో 18 సీట్లు పెరగొచ్చు. ఇదే సమయంలో బిజెపి 12 సీట్లు, జెడిఎస్ 10 సీట్లను కోల్పో నున్నాయి. ముఖ్య మంత్రిగా ఎవరుండాలనే విషయంలో ఎక్కువ మంది ప్రజలు కాంగ్రెస్ నేత సిద్ధరామయ్యకే జై కొట్టారు. సిద్ధరామయ్య సిఎంగా ఉండాలని 32శాతం మంది కోరుకున్నారు. యెడ్యూరప్పకు 25శాతం మంది, ప్రస్తుత సిఎం బొమ్మైకు 20శాతం మంది, కుమారస్వామికి 18శాతం మంది, డికె శివకుమార్‌కు 5శాతం మంది అనుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు. ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ సాధించేంత మెజార్టీ వచ్చే అవకాశం లేకపోవడంతో కుమారస్వామి మరోసారి కీలక పాత్ర పోషించే అవకాశాలున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ లేదా బిజెపికి కుమారస్వామి మద్దతు అవసరమవుతుంది.

# 68.53కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.40 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 13:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈ ఉధృతి మరింత ఆందోళన కలిగిస్తోంది. కరోనా కేసులు గురువారం నాటికి 68.53కోట్ల మందికి పెరిగితే మరణాలు 68.40 లక్షలమందివరకూ ఉన్నట్లు తేలింది. మరో 39,609 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.81కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.82 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.33 లక్షలమంది చనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.96 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికాదేశాల్లో మొత్తం 12.59 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.25 లక్షలమందిచనిపోయారు. మరో 6888 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.58 కోట్లమందికి కరోనాసోకి 15.42 లక్షలమందిచనిపోయారు. మరో 15,524 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో 6.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,161 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,682 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,953 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయి 26,824 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,50,410 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు స్పష్టం అయింది.

# ఇమ్రాన్ రెండో వివాహం షరియా చట్టాలకు విరుద్ధం

## మతపెద్ద ముఫ్తీ మమ్మాద్ సయీద్ వెల్లడి

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 13:** మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ బుష్రాబీబీ వివాహం ఇస్లామిక్ చట్టాలప్రకారం జరగలేదని ఆ వివాహ తంతు నిర్వహించిన ముస్లిం పెద్ద వెల్లడించారు. షరియా నిబంధనలప్రకారం జరగలేదని మతపెద్ద మమ్మాద్ సయీద్ వెల్లడించారు. బుష్రా బీబీ ఇద్దత్ కాలంలో ఉండగా 2018లో ఈ వివాహం జరిగిందని చెప్పారు. ఇద్దత్ సమయం అంటే మూడునెలలుగా పరిగణిస్తారు. ముస్లిం మహిళ ఆమెభర్త చనిపోయినా లేకఅప్పటివరకూ ఉన్న భర్తతో విడాకులు పొందినా ఈ మూడునెలలు కాలం వేచి ఉన్న తర్వాత మాత్రమే వివాహానికి సిద్ధం కావాలి. కానీ ఇమ్రాన్‌ఖాన్ బుష్రాబీబీ వివాహం పరంగా అలా జరగలేదని ముస్లిం మతపెద్ద ముఫ్తీ మమ్మాద్‌సయీద్ వెల్లడించారు. పిటిఐ ఛైర్మన్‌పై ప్రస్తుత భార్య బుష్రా బీబీని ఇద్దత్‌కాలంలో ఉండగా చేసుకున్నారని దాఖలయిన పిటిషన్‌పై ఆయన వివరణ ఇచ్చారు. మమ్మాద్ హనీఫ్ అనే వ్యక్తి దాఖలుచేసిన ఈ పిటిషన్‌తో బీబీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మతపెద్ద మాట్లాడుతూ తనకు మాజీ ప్రధానితో మంచి సంబంధాలున్నాయని, ఆయన కోర్‌కమిటీలో తాను కూడా ఒకడినని అన్నారు. ఖాన్ తనను లాహోర్‌కు తీసుకెళ్లి దంపతుల నిఖా జరిపించాలని కోరినట్లు తెలిపాడు. బుష్రా సోదరిగా చెపుతున్న ఒక మహిళ వచ్చి ఈ దంపతులకు వివాహం జరిపించవచ్చని, షరియా నిబంధనలన్నింటినీ భర్తీచేసామని చెప్పిందని ఆ తర్వాతనే 2018 జనవరి ఒకటవ తేదీ వివాహ ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలిపారు. ఇస్లామాబాద్‌లో ఈ దంపతులు కలిసి ఉంటున్నట్లు



తెలిపారు. ఫిబ్రవరి 2018లో ఖాన్ తనను సంప్రదించి ఈ వేడుకను మళ్లీ జరిపించాలనికోరారని, మొదటి నిఖా సమయంలో బుష్రా ఇద్దత్ సమయం పూర్తికాలేదని, 2017 నవంబరులో విడాకులు తీసుకున్నారని చెప్పారన్నారు. దీనితో మాజీ పిఎం బుష్రాబీబీని మొదటిపెళ్లి షరియా చట్టాలప్రకారంచేసుకోలేదని ఆయన తెలిపాడు. కొత్త సంవత్సరం రోజున తాను పెళ్లిచేసుకుంటే తప్పకుండా దేశ ప్రధానిని కాగలనన్న మూఢవిశ్వాసంతో ఇమ్రాన్‌ఖాన్ బుష్రాబీబీని చేసుకున్నారని పిటిషనర్ వాదించారు. రంజాన్ నాలుగోరోజు పిటిషనర్ హనీఫ్‌తనను సంప్రదించారన్నారు.

# కేంద్రమంత్రి, ఇద్దరు మాజీ సిఎంలు సహా

## *41 మంది బిజెపినేతలపై ఎఫ్ఐఆర్*

**రాంచి, ఏప్రిల్ 13:** జార్ఖండ్‌లో బిజెపి కేడర్ నిర్వహించిన నిరసన దీక్షలో నిబందనలు ఉల్లంఘించినందుకుగాను ఒక కేంద్ర మంత్రి ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు మొత్తం 41 మంది బిజెపి నాయకులపై జార్ఖండ్‌పోలీసులు కేసునమోదుచేసారు. కేంద్ర మంత్రి అర్జున్‌ముండా, మాజీ సిఎంలు రఘుబర్‌దాస్, బాబూలాల్ మరాండిలు నిషేధపు ఆంక్షలను ఉల్లంఘించి నిరసనలకు దిగారని, అందులోనూ జార్ఖండ్ రాజధానిలోని సెక్రెటేరియట్ ఘెరావ్‌కు ఉపక్రమించారని పోలీసులు కేసులునమోదుచేసారు. నిరసన ప్రదర్శనసందర్భంగా ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో పోలీసులు భాష్పవాయుగోళాలను విసిరారు. జలఫిరంగులు ప్రయోగించారు. లాఠీఛార్జిచేసి నిరసనకారులను చెరెదరగొట్టారు. నిషేధపుటుత్తర్వులు సిఆర్‌పిసి 144వ సెక్షన్‌ప్రకారం వివిధ ఆంక్షలను అమలుచేసినా నిరసనకారులు ఉల్లంఘించారని పోలీసులు తెలిపారు. అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆర్ ఎన్ అలోక్ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్‌నమోదు చేసామని, ధుర్వాపోలీస్ స్టేషన్‌లో 41 మందిపై కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఫిర్యాదుమేరకు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసామన్నారు. కేసునమోదుపై ముండా మాట్లాడుతూ ఇదంతా రాజకీయ కుట్ర అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ శాంతిభద్రతల్లో విఫలం అయ్యారని పేర్కొంటూ బిజెపి కేడర్ అంతిమయాత్రను నిర్వహించడంతో పోలీసులు చట్టవిరుద్ధం అని పేర్కొంటూ కేసులునమోదుచేసారు.

# ఐపిఎల్‌మాజీ ఛైర్మన్‌పై సుప్రీం ఆగ్రహం

## బేషరతుగా క్షమాపణలుచెప్పాలని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ఐపిఎల్‌మాజీ ఛైర్మన్ ప్రస్తుతం విదేశాల్లో తలదాచుకుంటున్నలలిత్‌మోడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థపై తన సోషల్‌మీడియా ఖాతాలోచేసిన పోస్టులను తీవ్రంగాపరిగణించింది. ఆయనేమీ చట్టానికి అతీతుడు కాదని తక్షణమే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరింది. జస్టిస్ ఎంఆర్‌షా, సిటి రవికుమార్‌లతోకూడిన బెంచ్ గురువారం లలిత్‌మోడీ తరపున దాఖలయిన అఫిడవిట్‌పై అసంతృప్తి వ్యక్తంచేసింది. మాజీ ఐపిఎల్ కమిషనర్ వెంటనే సోషల్‌మీడియాద్వారానే క్షమాపణలుచెప్పాలని అగ్రశ్రేణి దినపత్రికల్లో కూడా క్షమాపణ చెపుతున్నట్లు ప్రకటన రావాలని ఆదేశించింది. క్షమాపణలు చెప్పేముందు సర్వోన్నత న్యాయస్థానం అఫిడవిట్‌నుకూడా దాఖలుచేయాలని, అందులో భవిష్యత్తులో ఇలాంటి పోస్టులు చేయబోమని స్పష్టం చేయాలనికూడా ఆదేశించింది. ఇలాంటిపోస్టులవల్లనే న్యాయవ్యవస్థప్రతిష్టను దిగజారుస్తు న్నారని న్యాయమూర్తులు తీవ్ర వ్యాఖ్యలుచేసారు.





# ఓ మంత్రిని విమర్శిస్తూ పోస్టులు పెట్టినందుకు.. బిజెపి తమిళనాడు నేత సెల్వకుమార్ అరెస్ట్

**చెన్నై, ఏప్రిల్ 13:** బిజెపి పారిశ్రామిక విభాగం ఉపాధ్యక్షుడు ఎస్. సెల్వకుమార్‌ను కోయంబత్తూర్‌లోని సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడు విద్యుత్‌శాఖమంత్రి సెంథిల్ బాలాజీకి వ్యతిరేకంగా బిజెపి ఐటి విభాగం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతోందన్న ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించి గతంలో బిజెపి ఐటి విభాగం అధ్యక్షుడిగా ఉన్న సిటిఆర్ నిర్మల్‌కుమార్‌పై మంత్రి సెంథిల్ బాలాజీ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేవారు. దానిపై విచారణ సందర్భంగా అన్ని పోస్టులను తొలగించాలని, ఇక మీదట మంత్రికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయొద్దని హైకోర్టు ఆదేశించింది. అయితే, నిర్మల్‌కుమార్ ప్రస్తుతం అన్నాడిఎంకెలో చేరారు. ఆ తర్వాత పారిశ్రామిక విభాగం ఉపాధ్యక్షుడిగా ఉన్న సెల్వకుమార్ కూడా మంత్రిని విమర్శిస్తూ వ్యాఖ్యలు పోస్ట్ చేశారు.

# చైనాసరిహద్దువెంబడి అరుణాచల్‌లో 50 మినీ హైడల్‌ప్రాజెక్టులు

**వాలాంగ్(అరుణాచల్‌ప్రదేశ్), ఏప్రిల్ 13:** చైనా సరిహద్దుప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుదీకరణకోసం అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దుగ్రామాల్లో 50 మిలినీ హైడ్రో విద్యుత్‌ప్రాజెక్టులు చేపట్టింది. పర్వతశ్రేణులున్న ఈ రాష్ట్రంలో ఎక్కువగా కనెక్టివిటీ సమస్యకూడా ఉన్నందున మిని హైడల్ విద్యుత్‌ప్రాజెక్టులతో సమస్యను పరిష్కరించుకునేదిశగా అరుణాచల్‌సిఎం పెమాఖండూ ప్రభుత్వం ముందుకు వచ్చింది. గోల్డెన్ జూబ్లి బోర్డర్ విలేజ్ విద్యుదీకరణ పథకం కింద మొత్తం 50 మైక్రో, మినీ చిన్నపాటి హైడ్రోపవర్ ప్రాజెక్టులు పదినుంచి 100 కిలోవాట్ల కెపాసిటీతో ఉన్నవాటిని నిర్మిస్తోంది. వీటి వ్యయం 200 కోట్లవరకూ ఉంటుందని అంచనా. దశలవారీగా మొదటిదశలో 17 ప్రాజెక్టులు నిర్మించి 1255 కిలోవాట్ల విద్యుత్‌ఉత్పత్తికి నిర్ణయించింది. ప్రాజెక్టు వ్యయం 50 కోట్లుగా ఉంటుంది. స్థానికంగానే ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను పంపిణీచేస్తారు. సరిహద్దులోని గ్రామీణ ప్రాంతాలను విద్యుదీకరించేందుకు ఉపకరిస్తుంది. పవర్‌గ్రిడ్‌కనెక్టివిటీసమస్యతో ఈగ్రామాలకు విద్యుత్‌సమస్య మరింతగా ఉంది. ఈ హైడల్‌ప్రాజెక్టులతో ఆసమస్య పరిష్కరించవచ్చని పెమా ఖండూ చెపాపరు. ప్రస్తుతంసరిహద్దుల్లోని దళాలు డీజిల్ జనరేటర్లపైనే ఆధారపడుతున్నారు. డిప్యూటి ముఖ్యమంత్రి చౌవనా మెయిన్ మాట్లాడుతూ 17 ప్రాజెక్టులు 11 జిల్లాల్లో కేంద్రీకృతం అయ్యాయని, 123 సరిహద్దుగ్రామాలకు మేలుజరుగుతుందని, 10,185 మందిప్రజలు లబ్ధిపొందుతారన్నారు. భారత ఆర్మీకి చెందిన 15 శిబిరాలతోపాటు ఇండోటిబెట్ బోర్డర్‌పోలీస్, బిఆర్‌ఒ, మొత్తం 1800 మంది సిబ్బందికి కూడా ఈ 17 ప్రాజెక్టులద్వారా మేలు జరుగుతుందని డిప్యూటి సిఎం తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలే అంజా జిల్లాలో పర్యటించి తొమ్మిది ప్రాజెక్టులనుప్రారంభించారు. 725 కిలోవాట్లసామర్ధ్యంతో ఈప్రాజెక్టులు పనిచేస్తాయి. డిచు నల్లా వందకిలోవాట్లప్రాజెక్టు వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉంది. అంజా జిల్లాలోని కిబితూ ప్రాంతంలో ఈప్రాజెక్టును ఏర్పాటుచేసారు. ఎన్ని సమస్యలు వచ్చినా స్వల్పకాలవ్యవధిలోనే ప్రాజెక్టును పూర్తిచేసామని, ఈ ప్రాజెక్టురంగును ఆకుపచ్చరంగునుంచి ఎరుపురంగుకు మార్చామని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ధర్మేంద్రగగోయ్ తెలిపారు. ఆర్మీకి సంబంధించిన విభాగాల్లో ఎక్కువ ఆకుపచ్చరంగు, ఎరుపురంగుల్లో ఉంటాయి. అరుణాచల్‌ప్రదేశ్‌కు ఈ ప్రాజెక్టులు స్థిరాస్థి అని చెప్పేందుకువీలుగా ఈరంగులు వేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌కు 1863 కిలోమీటర్ల పొడవైన చైనా సరిహద్దు ఉంది. మొత్తం సరిహద్దులో రాష్ట్రానికి 1126 కిలోమీటర్ల సరిహద్దు టిబెట్‌తో ఉంది. గడచిన కొన్నేళ్లలోనే అరుణాచల్‌ఇలాంటి పలు ప్రాజెక్టులను స్థాపించాయి.



# కేజ్రీవాల్ రాజకీయాల్లో నట్వర్‌లాల్

## ఢిల్లీసిఎంపై బిజెపి నేత ధ్వజం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ రాజకీయాల్లో నట్వర్‌లాల్‌గా మారిపోయారని బిజెపి వ్యంగ్యోక్తులు విసిరింది. ఒకప్పుడు ఆర్జెడి అదినేత అవినీతికి మారుపేరు అని చెప్పిన కేజ్రీవాల్ ఇపుడు ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌ను ఆలింగనం చేసుకుని స్వాగతిస్తోందని విమర్శించింది. బిజెపి జాతీయ ప్రతినిధి షెహజాద్‌పూనావాలా మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి రాజకీయ నిస్సహాయత కారణంగా కాంగ్రెస్‌తోను ఆర్జెడితోను కూటమి కట్టుకున్నారని ఆరోపించారు. అయితే అదేక్రమంలో అరవింద్‌కేజ్రీవాల్ నిన్నమొన్నటివరకూ అవినీతిని చీల్చి చెండాడేస్తా అని చెప్పినవ్యక్తి యుటర్న్ తీసుకున్నారన్నారు. ఆర్జెడి తేజస్వియాదవ్, బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌లను తననివాసంలోకలుసుకున్న విషయాన్ని ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసిన తర్వాత జరిగిన ఈపరిణామంపై బిజెపి స్పందించింది. ప్రస్తుతం నితీస్‌కుమార్ రాజకీయ నిస్సహాయతలో ఉన్నారని అయితే అరవింద్‌కేజ్రీవాల్‌కు ఏమయిందో తెలియదని, అవినీతికి వ్యతిరేకంగాజరిగిన ఉద్యమంనుంచి పుట్టిన వ్యక్తి అని ఒకప్పుడు లాలూప్రసాద్‌ను వ్యతిరేకించి అవినీతి కింగ్ అని విమర్శించిన వ్యక్తి నేడు ఆయన కుమారుడిని కౌగలించుకుంటున్నారని ఎద్దేవాచేసారు. లాలూప్రసాద్‌కుటుంబం, రాహుల్‌గాంధీ కుటుంబాలనుకలిసి వారితో పొత్తులు పెట్టుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒకప్పుడు అవినీతికి మారుపేరు లాలూ ప్రసాద్ అని చెప్పిన కేజ్రీవాల్ ఇపుడు బ్రష్టాచార్ బచావ్ కూటమిలో చేరడం ఏమిటని ప్రశ్నించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,154 మృతులు 15

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,86,160

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,154కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,86,160కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,10,127మంది కోలుకోగా 44,998మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,035కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,52,291కి చేరగా, 79,98,400మంది వరకు కోలుకున్నారు. 1,48,470మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,57,440కి చేరింది. అందులో 67,69,467మంది కోలుకున్నారు. 71,665మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,80,539కి చేరింది. అందులో 40,38,709 మంది కోలుకున్నారు. 40,332మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,00,237కి చేరింది. అందులో 35,59,695 మంది కోలుకున్నారు. 38,053 మంది మరణించారు.

# జపాన్‌లో మన స్టార్ హీరోల హవా!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్.. వీరిద్దరూ ఇపుడు మళ్లీ సాలిడ్ లైనప్‌తో బిజీగా ఉన్నారు.. వీరిద్దరికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సినపనిలేదు.. ముఖ్యంగా జపాన్‌లో ఇండియా నుంచి భారీ ఫాలోయింగ్ ఉన్న హీరోలుగా అక్కడిప్రేక్షకుల ప్రేమను అందుకున్నారు.. తాజాగా జపాన్‌కుచెందిన ఓ ప్రముఖ మూవీ ప్లస్ సంస్థ అక్కడి ప్రేక్షకుల పల్స్‌ను



ఇండియన్ సినిమా హీరోస్ విషయంలో పోల్‌రూపంలో కండక్ట్ చేసింది.. ఇందులో గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌ను వారు తమ నెంబర్ 1 హీరోగా ఎంచుకున్నారు. రెండో స్థానంలోప్రభాస్ నిలిచారు.. దీంతో మన టాలీవుడ్ స్టార్లు జపాన్ ఆడియెన్స్‌లో అమితమైన ప్రేమతో టాప్2 స్థానాల్లో నలిచారు. ఈ విషయాన్ని అభిమానులు సోషల్‌మీడియాలో తెగవైరల్ చేస్తున్నారు.

## 'లియో' యూనివర్స్‌లో 'లోకనాయకుడు'



సౌత్ మూవీలో భారీ అంచనాలు ఉన్న సాలిడ ప్రాజెక్టుల్లో తమిళ క్రేజీ ప్రాజెక్టు 'లియో' ఒకటి.. ఇళయదళపతి , దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో రెండోసినిమా అనే దానికంటే లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమైన సినిమా అని చెప్పవచ్చు... దీంతో చాలా మంది ఈసినిమాలో ఏయేస్టార్లు కన్పిస్తారు? అనేది చాలా క్రేజీగా మారింది.. లేటెస్ట్‌గా కమల్‌హాసన్ కన్పించనున్నట్టు స్ట్రాంగ్ హింట్ ఇపుడు బయటకు వచ్చి వైరల్ అవుతోంది.. తాజాగా లియో ఆర్ట్ డైరెక్టర్ సతీష్ కుమార్ పోస్ట్‌చేసిన ఇన్‌స్టాపోస్ట్‌లో ఇది కన్ఫర్మ్ అయ్యిందని చెప్పాల్సిందే.. అయితే ఎక్కడ కమల్ ఫొటోను గానీ పేరుని కానీ మెన్షన్ చేయలేదు. కానీ ఒక గద్ద ఫొటోపెటిట ఈగల్ ఈజ్ కమింగ్ అంటూ పోస్ట్‌చేశారాయన.. అంటే లాస్ట్ టైం విక్రమ్‌లో కమల్ థీమ్ సాంగ్ గుర్తొస్తే ఇది ఎవరి కోసమో అని అర్ధమవుతోంది.. మొత్తానికి ఇపుడు ఈ షూట్‌లో కమల్ కూడ జాయిన్ కానున్నారని కన్ఫర్మ్ అయ్యిది..

## మోహన్‌లాల్ కొత్త ప్రాజెక్టు అనౌన్స్

మాలీవుడ్ స్టార్ హీరో మోహన్‌లాల్ తన కొత్త ప్రాజెక్టును ప్రకటించారు. ఈయన తన తదుపరి చిత్రానికి వృషభ అనే టైటిల్ పెట్టారు. ఇది పాన్‌ఇండియా మూవీగా రాబోతోంది.. వృషభ ప్రధానంగా మాలయాళం, తెలుగు ద్విభాషా చిత్రంగా చిత్రీకరించనున్నారు.. తర్వాత హిందీ, తమిళ, కన్నడ భాషల్లో డబ్ చేయనున్నారని తెలిసింది. కాగా గురువారం ఉదయం విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో మోహన్‌లాల్ మాట్లాడారు.. వృషభ తనకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అని, తనకు మరియు యూనిట్‌కు అందరి ఆశీస్సులు కావాలని కోరారు. వృషభలో ఎమోషన్స్, వీఎఫ్ఎక్స్



ఎక్కువగా ఉంటుందని, లవ్ వర్సెస్ రివెంజ్ అనేరెండుభావోద్వేగాల మధ్య జరిగే సంఘర్షణ చుట్టూ ఈసినిమా ఉంటుందన్నారు. ఈచిత్రంలో మోహన్‌లాల్ తండ్రి పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం తండ్రీ కొడుకుల మధ్య నడిచే కథగా తెలుస్తోంది.. జూలై 9 నుంచి రెగ్యులర్‌షూటింగ్ ప్రారంభం కానుంది.. ఈచిత్రానికి నందకిశోర్ దర్శకత్వం వహిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## 'యమ డ్రామా' నుంచి మొదటి పాట



సోషియో ఫాంటసీ థ్రిల్లర్ సినిమాలు ట్రెండ్‌తో నిమిత్తం లేకుండా ఎప్పుడొచ్చినా ప్రేక్షకుల ఆదరణ చూరగొన్నాయి.. అలాగే యముడిని సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ చేసుకుని రూపొందిన చిత్రాలు సైతం ఎంతగానో అలరించాయి.. ఇపుడు ఆ కోవలో యమ డ్రామా చిత్రాన్ని మలచటం విజయానికి సంకేతమని తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర ప్రసాద్ , డిఎస్ రావు అన్నారు.. ఫిల్మీ



మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య, సుదర్శన్‌రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ , నేహాదేశ్ పాండే, హమీద హీరోయిన్లుగా నటించారు.. టి. హర్షచౌదరి దర్శకత్వంలో తోటకూర శివరామ కృష్ణారావు నిర్మించారు. ఈసినిమా విడుదలకు సిద్ధమవుతోంది.. ఈచిత్రంలోని నిను చూసినాకనే.. అనే మొదటి పాటకు కరుణాకర్ సాహిత్యం అందించారు.. సునీల్ కశ్యప్ బాణీలు సమకూర్చారు. కాగా ఈ వీడియో సాంగ్ పాటను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడుటి. హర్ష చౌదరి మాట్లాడుతూ, సీనియర్ నటుడు సాయి కుమార్ మొదటిసారి ఈసినిమాలో యముడి పాత్రలోనటించటం ఓ పెద్ద హైలెట్ అన్నారు. మంచి వినోదం, భావోద్వేగాలను రంగరించి, ఆద్యంతం ఆకట్టుకునేలా ఈచిత్రం ఉంటుం దన్నారు. యూత్‌కు మంచి సందేశం కూడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత టి.శివరామకృష్ణారావు తదితరులు మాట్లాడారు.




## రోడ్డుపై గుంత పూడ్చిన హాలీవుడ్ సూపర్‌స్టార్

హాలీవుడ్ సూపర్‌స్టార్ మరోసారి 'వార్త'ల్లోకి ఎక్కారు.. వెండితెరపైనే కాకుండా నిజజీవితంలో కూడ ఎన్నోసార్లురియల్ స్టార్ అన్పించుకున్న ఆయన మరోసారి రోడ్డుపై చేసిన ఒకపనితో అందరి మన్ననలు అందుకున్నారు..దీంతో నిజంగా మీరుగ్రేట్ సార్..అంటూ చాలా అభినందలు,



ప్రశంసలు కురిపిస్తూ సోషల్‌మీడియాలో ఆయనకు జేజేలు పలుకుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. కాలిఫోర్నియా మాజీ గవర్నర్ అయిన అర్నాల్డ్ ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో ఒక రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చే పనిచేస్తూ వీడియో తీసి ఆ వీడియోను సోషల్‌మీడియాలో షేర్ చేశారు.. స్టైలిష్ జాకెట్, ఖరీదైన బూట్లు ధరించి సన్‌గ్లాసెస్ పెట్టుకుని రోడ్డుపై కార్మికులతో ఆర్నాల్డ్ తారును గుంతలో సరిచేస్తూ ఉన్న వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.. మూడు వారాలుగా ఈ గుంతను పూడ్చివేస్తారని వేచి చూశాను. అధికారులు ఏ ఒక్కరూ కూడ ఈ గుంత గురించి పట్టించుకోలేదు.. రోడ్డుపై వెళ్తున్న వారికి ఇబ్బందిగా మారడటంతో పాటు సైకిల్స్‌పై వెళ్తున్న వారికి ప్రమాదకరంగా మారి సైకిళ్లను ధ్వంసం చేస్తున్న ఈ పెద్ద గుంతను తానే స్వయంగా పూడ్చి, ఈ సమస్యను పరిష్కరించానని అనుకున్నాను. అంటూ ఆర్నాల్డ్ పేర్కొన్నారు. ఈ వీడియో నిముషాల్లో వైరల్ అయ్యింది.. మిలియన్ల కొద్దీ ఫాలోవర్స్ ఉన్న ఆర్నాల్డ్ షేర్ చేసిన ఈ వీడియోను లక్షల మంది చూసి ఆయన చర్యకు అభినందనలు తెలుపుతున్నారు. ఆర్నాల్డ్ చేసిన పినపై స్థానిక సంబంధిత అధికారులు స్పందిస్తూ ప్రస్తుతం అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని, ఆ గుంత వంతు వచ్చేటప్పటికి కొద్దిరోజులు పడుతుందని, ఆ లోపు ఆర్నాల్డ్ ఆ గుంతను పూడ్చారని పేర్కొన్నారు.

## రియల్ లైఫ్‌లో హీరోగా ఉండాలనేది నా కోరిక

**యాక్టర్, కొరియోగ్రాఫర్ ఫిల్మ్ మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలోరూపొందిన యాక్షన్ ఎంటర్‌టైనర్ రుద్రుడు. తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. లారెన్స్ సరసన ప్రియాభవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. పిక్సెల్ స్టూడియోస్ ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈసినిమాను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.ఈనెల 14న విడుదల కానుంది.. రాఘవలారెన్స్ మీడియాతో మాట్లాడారు.**

**దర్శకుడు కతిరేశన్ 'రుద్రుడు' కథ చెప్పినపుడు మిమ్మల్ని ఆకర్షించిన అంశాలేంటి?**

మీ అందరికీ తెలుసు.. నాకు అమ్మ అంటే చాలా ఇష్టం. రుద్రుడు మదర్ సెంటిమెంట్ ఫిల్మ్. అలాగే నేను ప్రతి సినిమాలో ఏదోఒక మంచి సందేశం చెబుతాను.. రుద్రుడులో అమ్మా నాన్నల గురించి ఓమంచి సందేశంఉంది.. అలాగే నాకు కావాల్సిన యాక్షన్, కామెడీ, ఫన్, రొమాన్స్ అన్నీ కుదిరాయి.. మాస్, క్లాస్ ఫ్యామిలీస్ ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే కంటెంట్ బేస్డ్ సినిమా.అమ్మని ఇష్టపడే వాళ్లంతా రుద్రుడుని ఇష్టపడతారు.



**ఈచిత్రం మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇందులో ఒక కామన్ మ్యాన్‌గా కనిపస్తా.. జీవితంలో ఒక సమస్య తలెత్తుతుంది.. ఇది సహజంగా జరుగుతుందని భావిస్తున్న సమయంలో కాదు ఎవరో కావాలని చేస్తున్నారని తెలుస్తుంది... అలాంటి సందర్భంలో ఆ సామాన్యుడు ఎదురుతిరిగితే ఎలా ఉంటుందనేది నా పాత్ర.. సామాన్యంగా నేను చేసే పాత్రల్లో మాస్ ఉంటుంది.. ఇందులో మాత్రం ఐటి ఉద్యోగం చేసే ఒక కామన్ మిడిల్‌క్లాస్ కుర్రాడిగా కన్పిస్తాను..

**ముని,కాంచన చిత్రాలు ప్రేక్షకులకు గొప్ప థ్రిల్‌ని ఇచ్చాయి.. ఈచిత్రం ఎలాంటి అనుభూతి ఇస్తుంది?**

కాంచనలో ఉన్న థ్రిల్ రుద్రుడులో కూడ ఉంటుంది.. అయితే అది వేరే విధంగా ఉంటుంది.. కాంచనలో ఉన్న ఎంటర్‌టైన్‌మెంట్ , మాస్ ఎపిసోడ్స్ ఇందులో ఉంటాయి. అలాగే యాక్షన్‌కు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. మాస్ అంటే ఎమోషన్, ఎమోషన్ ఉంటేనే మాస్ వస్తుంది.. రుద్రుడులో ఎమోషన్‌ని బాగా నమ్ముతున్నాను. ఇది వందశాతం రీచ్ అవుతుంది.

**మీది, ఠాగూర్ మధుది హిట్ కాంబినేషన్. ఇపుడు మళ్లీ ఈచిత్రంతోరావటం ఎలా అన్పిస్తోంది?**

మధుగారు నాకు లక్కీ ప్రొడ్యూసర్.. ఆయనతో వర్క్‌చేయటం చాలా సంతోషం.. నా మీద ఆయనకు చాలా నమ్మకం. ఆ నమ్మకాన్ని రుద్రుడు మరోసారి నిలబెడుతుంది.. ఆయన మళ్లీ నా లక్కీ ప్రొడ్యూసర్ అని ప్రూవ్‌అవుతుంది.

**ఇందులో ప్రియాభవానీశంకర్ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో హీరోయిన్ పాత్ర కూడ చాలా సెంటిమెంట్‌తోఉంటుంది. ప్రియాభవానీ శంకర్ చేసే సినిమాలు దాదాపు హోమ్లీగా ఉంటాయి. ఈ కథకు, పాత్రకు తను సరైన ఎంపిక.. ఈసినిమాకు ఆమె చాలా ప్లస్

**ఒకవైపు సినిమాలు, మరోవైపు సేవా కార్యక్రమాలు..ఎలా బ్యాలెన్స్ చేసుకుంటారు?**

సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఒకరు మన తలుపు కొడుతున్నారంటే కచ్చితంగా మనఅవసరం ఉంటుంది. దీన్ని బ్యాలెన్స్ చేసుకోవటం మొదట్లో కష్టంగా ఉండేది. తర్వాత అలవాటైపోయింది.. షూటింగ్‌లో ఉన్నప్పటికీ పిల్లలు హాస్పిటల్‌లోకి వెళ్లి ఆపరేషన్ సక్సెస్ అయి తిరిగి వచ్చే వరకూ నేను టెన్షన్‌లోనే ఉంటాను. పిల్లలకి దాదాపు 150 ఆపరేషన్ల వరకూ చేయించి ఉంటాను.. ఇపుడు అందరూ ఆరోగ్యంగా హాయిగా ఉన్నారు..ఆపరేషన్ థియేటర్ నుంచి బయటికి వచ్చినతర్వాత పిల్లల తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసినపుడు చాలా సంతోషంగా ఉంటుంది.. సినిమాల్లో హీరోగా ఉండటం కంటే రియల్ లైఫ్‌లో హీరోగా ఉండాలనేది నా కోరిక.. అది దేవుడు నాకిచ్చిన వరం.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

చంద్రముఖి2, జిగర్తండా 2 చేస్తున్నాను.. అలాగే లోకేష్ కనకరాజ్ కథస్క్రీన్‌ప్లేతో ఆయన కో డైరెక్టర్ దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. ఈచిత్రానికి లోకేష్ కనకరాజ్ నిర్మాత.

# విదేశీ టూర్లలో మెగా కపుల్!

మెగా కపుల్ రామ్‌చరణ్, ఉపాసన చూడముచ్చటైన జంట అనే విషయం తెలిసిందే.. ప్రస్తుతం ఉపాసన తల్లి కాబోతున్నా కూడ దేశ,విదేశాలు చుట్టేస్తూ భర్త రామ్‌చరణ్‌తో క్వాలిటీ టైమ్‌ను స్పెండ్ చేస్తున్నారు.. సాధారణంగా కొందరు ఆడవాళ్లు గర్భందాల్చిన సమయంలో బరువు పెరగటంతోపాటు ఇంట్లో ఉండి కనీసం బయటకు వెళ్లకుండా ఉంటారు.. తాజాగా ఉపాసన విదేశీ పరయటనలో ఉన్న విషయం తెలిసిందే.. ఇద్దరి కోసం తినకుండా ఎంత వరకు తినాలో



అంత వరకే తినటం వల్ల తాను బరువు పెరగటం లేదని ఆమె పేర్కొన్నారు. బిడ్డకు కావాల్సిన ఆహారం ఇస్తూ తాను మాత్రం మితంగా తీసుకుంటూ ఉన్నాను అంటూ చెప్పుకొచ్చారామె. అంతేకాదు ఈసందర ంగా చరణ్‌తో ప్రేమ విషయం గురించి మాట్లాడుతూ, తమది చాలా ఏళ్లక్రితం నాటి పరిచయం అన్నట్లుఆ పేర్కొన్నారు.. ఇక చరణ్ తనకు మొదటిసారి గోల్డ్ ఇయర్ రింగ్స్‌ను బహు మతిగా ఇచ్చాడని మురిసిపోయారామె.. రామ్‌చరణ్‌తో ప్రస్తుం విదేశాల్లో పర్యటించటం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.



న్యూ మూవీలుక్: 'శాకుంతలం'లో సమంత

## విజయేంద్రప్రసాద్‌చే 'నాతో నేను' ఫస్ట్‌లుక్

సాయికుమార్. శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో నటించిన చిత్రం నాతోనేను.. శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలోప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్ ఇటీవల జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ






టైటిల్ బాగుందన్నారు. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీగా అన్పిస్తోందన్నారు. కొత్త నిర్మాతలు చేస్తున్న ఈ ప్రయత్నం చక్కని విజయం సాధించాలని అన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ, మంచి కథతో శాంతికుమార్ ఈచిత్రాన్ని చేస్తున్నారని అన్నారు. ఇందులో తాను భాగం కావటం ఆనందంగా ఉందన్నారు. మంచి కథకు మంచి మనిషి అయిన విజయేంద్రప్రసాద్‌గారు వచ్చి ఆశీర్వదించటం సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు శాంతి కుమార్ మాట్లాడుతూ, ఓ మంచి కథ రాసి మొదట నిర్మాతలను వెతుక్కునాన్నని, నా కథ నచ్చి వెంటనే అంగీకరించారని అన్నారు.. నా తొలి ప్రయతా ్నినికి సాయికుమార్‌గారు అండగా ఉన్నారని అన్నారు. చక్కని సలహా సూచనలు అందిస్తున్నారని అన్నారు. మంచి కథ రాశాను.. దాన్ని చక్కగా తెరపై చూపిస్తానని , ఆదిశగా కృషి చేస్తానని చెబుతున్నాని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత మాట్లాడుతూ, దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమా చేస్తున్నామని తెలిపారు. ప్రేక్షకులకు మంచి సినిమా చూపించబోతున్నామని అన్నారు.

## 'లవ్ యూ రామ్' నుంచి పాట విడుదల

క్లాసిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో ఆకట్టుకునన దర్శకుడు కె.దశరథ్ అందిస్తున్న కథతో తెరకెక్కుతున్నచిత్రం 'లవ్ యూ రామ్'.. ఈచిత్రానికి డివై చౌదరి దర్శకత్వం వహిస్తున్నారు. డివై చౌదరి, కె.దశరథ్ కలిసి మన ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ చక్ర ఫిలింస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్ జంటగా నటిస్తున్నారు.. ఇప్పటికే



విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్, వీడియోతో పాటు 'ఉండాలని ఉంది నీతో' పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి తు మేరా ..పాటను విడుదల చేశారు. కె.వేద ఈ పాటను బ్యూటిఫుల్ మెలొడీగా కంపోజ్ చేశారు. లిప్సిక అందంగా ఆలపించారు. సరస్వతి కార్తీక సాహిత్యం అందించారు.. హీరోయిన్ మనసులోని ఫీలింగ్స్‌ను లవ్లీగా ప్రజెంట్ చేసింది. రోహిత్ బెహల్, అపర్ణ జనార్ధనన్‌ల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది.. సుధాకర్ బొర్రా, డి.నాగేశ్వరరావు సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## బేతాళపురం పంచాయతీలో 'మా నమ్మకం నువ్వే జగనన్న'

మందస, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



బేతాళపురం పంచాయతీలో జరిగిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో జగనన్నే మా భవిష్యత్తు అంటూ గ్రామంలో స్టిక్కర్లు అతికించి ప్రజా మద్దతు కోరడం జరిగింది. లక్ష్మణ్ మాట్లాడుతూ 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి వైకాపా కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి సింహాద్రి, ఎంపీటీసీ సూరాడ వాసు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, కన్వీనర్లు జుత్తు పాపారావు, పులారి పితాంబరం, గృహసారధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ పనులకు శంకుస్థాపన చేయనున్న సిఎం

పలాస, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



ఈ నెల 19వ తేదీన భావనపాడు (మూలపేట) పోర్టుతో పాటు జిల్లాలో మరో ప్రధానమైన ప్రాజెక్టు బుడగట్లపాలెం హార్బర్ పనులకు సిఎం జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి అప్పలరాజు తెలిపారు. 75ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఈ ఐదేళ్ల జిల్లాను ఇతర జిల్లాలతో పాటు పోటీ పడే విధంగా ప్రగతి పథంలో తీసుకువెళ్లే దానిలో జగన్మోహన్‌రెడ్డిది ప్రధానమైన పాత్ర అని మంత్రి అప్పలరాజు తెలిపారు. గత ప్రభుత్వాలు చేయలేని పనులను ఈ ప్రభుత్వం అతి తక్కువ కాలంలో చేసి చూపిస్తుంది. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## మార్కెట్ భవన సముదాయానికి మోక్షమెప్పుడు?

టెక్కలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

టెక్కలి పట్టణ అభివృద్ధిలో భాగంగా అస్తవ్యస్తంగా ఉన్న మార్కెట్ వ్యవస్థను క్రమబద్ధీకరించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుటకు టెక్కలి శాసనసభ్యులు, మాజీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేసిన కృషి బూడిదలో పోసిన పన్నీరులా మారిందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే టెక్కలి చిన్నబజారు ప్రాంతంలో రూ.40లక్షల వ్యయంతో 29 అక్టోబర్ 2017లో రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు గ్రామపంచాయతీ కిరాణా, కాయగూరలు మరియు చేపల మార్కెట్ భవన సముదాయానికి భూమిపూజ చేసి నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా కృషి చేశారు. ఈ భవనాలు ఉపయోగంలోకి రాకపోవడంతో నిర్మాణ లక్ష్యం నెరవేరకపోగా రూ.40లక్షల ప్రజాధనం నిరుపయోగమవ్వడమే కాక కిరాణా, కాయగూరలు, చేపల విక్రయదారులతో పాటు కొనుగోలుకు వెళ్లిన ప్రజలకు మార్కెట్ తిప్పలు తప్పడం లేదన్న ఆవేదనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు ఈ భవన సముదాయంపై దృష్టి సారించకపోవడం వల్ల మార్కెట్ సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్న అసంతృప్తిని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా, ఏ నాయకుడున్నా వారి హయంలో చేసిన పనులు ప్రజోపయోగమైనప్పుడు వాటిని వినియోగంలోకి తెచ్చి ప్రజలకు, ప్రజాధనానికి న్యాయం చేసే బాధ్యతను అధికారంలో ఉన్న వారు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబాలకు నష్టపరిహారం

ఆమదాలవలస, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో పనిచేసిన కూన వెంకటరావు మరియు దుంపల సత్యం కుటుంబాలకు రెండేసి లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం గతంలో మున్సిపల్ కార్యాలయంలో పని చేసిన కృష్ణాపురానికి చెందిన కూన వెంకటరావు, ఆమదాలవలసకు చెందిన దుంపల సత్యం ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున చెక్కును స్పీకర్ తమ్మినేని సీతారాం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆమదాలవలస, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పని చేసే పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్సిపాలిటీలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులు పలు సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారు స్పీకర్‌కు అందజేశారు. పారిశుధ్య కార్మికులు బాధ్యతాయుతంగా పని చేసి 100 శాతం స్వచ్ఛతను సాధించాలని కోరారు. మున్సిపాలిటీల్లో పని చేసే పారిశుధ్య కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్‌కు సంబంధించి రూ.6వేలు చెల్లింపులు జరిగేలా సిఎం జగన్‌చర్యలు తీసుకున్నారన్నారు. మున్సిపల్ కార్మికుల రూ.15వేల వేతనానికి అదనంగా 6వేలు ఓహెచ్ఎను ప్రభుత్వం చెల్లించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ మొత్తం కలిపి పారిశుధ్య కార్మికుల వేతనాలు రూ.21వేలకు పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులకు ఆరోగ్యభృతిని చెల్లించిన ఘనత వైసీపీ సర్కార్‌కే దక్కిందన్నారు. మూడవ పార్టీగా ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లో చేర్చి న్యాయమైన వేతనాలు మున్సిపల్ కార్మికులకు దక్కేలా చొరవ చూపిన ఘనత సిఎంకే దక్కిందన్నారు. సిఎం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సామాజిక హోదా కల్పించినట్టు అయిందన్నారు. ఉద్యోగులకు స్నేహపూర్వక హస్తం అందించే ప్రభుత్వం వైసీపీ సర్కారేనని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్పీకర్ దృష్టికి తీసుకు వచ్చారు. చాలీ చాలని వేతనాలు అందుకుంటున్న తరుణంలో తమ కుటుంబాలకు ఆరోగ్యం బాగుండకపోతే తెలుపుచేసుకోవాలని మంజూరయ్యేలా చూడాలని కోరారు. క్రిందిస్థాయి వర్గాలకు అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తమకు వర్తింపజేసేలా సిఎంతో ప్రాతినిధ్యం చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఆమదాలవలసను పరిశుభ్ర ఆమదాలవలసగా మార్చాలని తద్వారా ఆరోగ్యవంతమైన ఆమదాలవలసను చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవిసుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వార్డు సచివాలయం కోఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, బోర చిన్నమనాయుడు, దుంపల శ్యామలరావు, జెజె.వెంకటాలు, కుసుమంచి శ్యాంప్రసాద్, పొన్నాడ చిన్నారావు, పొడుగు శ్రీను, సాధు చిరంజీవి, సంపతిరావు రామారావు, సిల్లామల్లి పొడిలాపు తిరుపతి, కొప్పిరి సత్యన్నారాయణ, సనపల రాజు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు పాలనాయుడుపేటలో అయ్యప్ప జన్మదిన మహోత్సవం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ, పాలనాయుడుపేట అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్పస్వామి జన్మదిన పూజ మహోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు పిన్నింటి ఎండయ్యరెడ్డి, పాల కామరాజురెడ్డిలు తెలిపారు. గ్రామ ప్రజలు, పెద్దలు అయ్యప్పస్వామి భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈసందర్భంగా పడిపూజ, కర్పూరహారతి, సంగీత స్వరార్చన, అన్నదాన కార్యక్రమం, దీపారాధన, భక్త సమ్మేళనం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## కొండ లీజును రద్దు చేయాలి

కంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



కంచిలి మండలంలో గల కొండలను లీజుకు ప్రభుత్వం అనుమతిలివ్వడంతో వెంటనే ఈ అనుమతులు రద్దు చేయాలని కంచమ్మ తల్లి లేఖ టిప్పర్స్ యూనియన్ సంఘ సభ్యులు పేర్కొన్నారు. గురువారం కంచిలి బల్లాపుట్టుగ కాలనీ వద్ద టిప్పర్లతో నిరసన తెలిపి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జలంత్రకోట పంచాయతీలో గల కొండలను రాష్ట్ర ప్రభుత్వం విక్రయముందని అనే కంపెనీకి లీజుకు ఇవ్వడంతో కొండల్లో రాళ్లకు ఇష్టానుసారంగా ధరలు పెంచడం వల్ల దగ్గరలో గల రాయి క్రషర్లు యూనిట్‌కు 700 రూపాయలు పెంచడం వల్ల కొత్తగా ఇల్లు నిర్మిస్తున్నవారికి పేదలావాయాలు పడుతున్నాయని, దీని వల్ల కంకర, చిప్స్ వద్దని చెప్పడంతో టిప్పర్లు తిరగకే నిలిపి వేస్తున్నామని దీనిపైన ఆధారపడుతున్న టిప్పర్ యజమానులు, కార్మికులు గత కొంత కాలంగా తిండి లేక రోడ్డున పడ్డామని చెప్పారు. ఇటువంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని ఇప్పుడు ప్రభుత్వం ఇలా చేయడం వలన నిరుపేద కార్మికులంతా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పుడిప్పుడే జగనన్న ఇళ్లు కట్టడం జోరుయ్యిందని, మరలా చిప్స్, కంకర రేట్లు పెంచడం వల్ల ఇళ్లు కట్టలేక లబ్ధిదారులు ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం లీజులను రద్దు చేసి ఎప్పటి వలే గ్రామంలో అభివృద్ధి తీసుకోవాలని యజమానుల సంఘ సభ్యులు సాలిన నారాయణస్వామి, దుబ్బ భాస్కరరావు, మోహనరావు, తదితరులు పేర్కొన్నారు.

## నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు అనుమతి పత్రాలు

కంచిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



1998 డిఎస్సీ చేసిన మండలానికి చెందిన ఆరుగురు ఉపాధ్యాయులకు ఎంఇఒ ఎస్.శివరాంప్రసాద్ అనుమతిపత్రాలు అందజేశారు. కంచిలి మండలంలో కేటాయించిన ఎంపిపియస్ 2, గెద్దలపాడు 1, మధుపురంకు 1, ఉప్పరపేటకు 1, కంచిలి 2, సాలినపుట్టుగకు 1, జె.శాసనం 1, బెల్లుపద 1 ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు ధృవపత్రాలను ఎంఇఒ అందజేశారు. కంచిలి గ్రామానికి చెందిన బుడ్డెపు కామేశ్వరరెడ్డి, సామంత రామచంద్రారావు గ్రామానికి చెందిన పాలిన చిరంజీవులు, ఇద్దరు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు వారికి అభినందనలు తెలిపారు.

## కొత్తమ్మతల్లికి వెండి దండ కడియాలు సమర్పణ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



కోటబొమ్మాళి గ్రామంలో వేంచేసియున్న శ్రీకొత్తమ్మతల్లికి అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కూర్మాపు కూర్మాయ, జగ్గాయమ్మ కుటుంబ సభ్యులు సుమారు 200 గ్రాముల వెండి దండ కడియాలు గురువారం సమర్పించారు. దీని విలువ సుమారు 20వేల రూపాయలు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సతీమణి మణమ్మ, కుమారుడు శివారెడ్డి, సోదరుడు లక్ష్మణరెడ్డి, ఆలయ ఈఓ, వాకర్ల రాధాకృష్ణలు ఉన్నారు.

## హెచ్‌ఎన్‌పేట ఎంఎల్‌హెచ్‌పికి మెమో ఇవ్వండి

సంతబొమ్మాళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



విధులు సక్రమంగా చేయని హనుమంతు నాయుడుపేట ఎంఎల్‌హెచ్‌పి (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్) కళ్యాణికి మెమో జారీ చేయాలని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిలు ఓ.పరిమళ, ఎన్.నందినిలకు డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ఓ లక్ష్మి తులసి ఆదేశించారు. గురువారం హెచ్‌ఎన్‌పేట వెల్‌నెస్ సెంటర్‌కు ఎంఎల్‌హెచ్‌పి డుమ్మా అనే శీర్షికతో వార్త దినపత్రికలో వెలువడిన వార్తపై డెప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ స్పందించారు. ఈ మేరకు నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఓపి ఆపరేషన్ థియేటర్, కాన్పుల గది, స్టోర్ రూం పరిశీలించారు. ఓపి వివరాలు అడిగి తెలుసుకుని తప్పనిసరిగా వైద్యాధికారిణిలు ఓపి చూడాలని స్టాఫ్ నర్సులు ఓపి చూడకూడదని ఆదేశించారు. స్టోర్‌రూం, ఫ్రిజ్‌లు సక్రమంగా లేకపోవడంతో ఫార్మాశిస్టుకు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వెల్‌నెస్ సెంటర్‌లో విధి నిర్వహణలో లేని కళ్యాణికి మెమో జారీ చేసి ఆమెకు మెయిల్ చేయాలని దీనిపై డిఎంఅండ్‌హెచ్‌ఓ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచేలా విధులు నిర్వహించాలని హెచ్చరించారు. అనంతరం పత్రిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ జిల్లాలో 104 వాహనాల ప్రస్తుతం 52 ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రారంభించిన తర్వాత ప్రతి గ్రామానికి రెండేసిసార్లు 104 వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సేవల ద్వారా జిల్లాలో సక్సెస్ స్టోరీలు కూడా ఉన్నాయని అందుకు ఉదాహరణ గంగువాడ పిహెచ్‌సిలో ఒక బాలుడికి అంగుడు చీలి ఉండడంతో డాక్టర్లు గమనించి ఫోటో యాప్‌లో అప్‌లోడ్ చేయడంతో స్టేట్ స్పందించి కొద్ది రోజుల వ్యవధిలోనే ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. అనంతరం హనుమంతు నాయుడుపేట వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. అక్కడ ఎటువంటి సదుపాయాలు లేకపోవడం గమనించి వెంటనే స్థానిక నాయకులతో మాట్లాడి ప్రభుత్వ వెల్‌నెస్ సెంటర్ భవనం పూర్తయినంతవరకు అద్దె భవనమైనా తీసుకోవాలని ఎన్ఎల్‌హెచ్‌పి కళ్యాణికి ఆమె ఆదేశించారు. ఎంతో విలువైన మందులు, కంప్యూటర్, పరికరాలు ప్రభుత్వం అందిస్తుందని సరైన భవనం లేకపోతే ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తక్షణమే సదుపాయాలు ఉన్న అద్దె భవనం తీసుకునే ఏర్పాట్లు చేసి సక్రమంగా విధులు నిర్వహిచాలన్నారు.

## కొత్తూరు సర్పంచ్ ఆధ్వర్యంలో 'నువ్వే మా నమ్మకం జగనన్న'

కొత్తూరు, ఏప్రిల్13 ప్రభాతవార్త



కొత్తూరులో స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి ఆధ్వర్యంలో పాత పట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు మండల వైకాపా ఉపాధ్యక్షులు కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండి వలస ఆనందరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, పంకజ్‌దాస్ సచివాలయం కన్వీనర్లు, గృహసారధుల బృందంతో గురువారం నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు గ్రామంలోని పలు కుటుంబాలను కలియ తిరుగుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లి ముమ్మర ప్రచారం చేస్తూ రానున్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుంచి ప్రస్తుత శాసనసభ్యురాలు రెడ్డిశాంతిని రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగనన్నకు నియోజకవర్గస్థాయిలో ఎమ్మె ల్యే రెడ్డి శాంతికి మీ అందరి మద్ధతుతో పాటు ఆశీర్వచనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పడాల కృష్ణవేణి, గండివలస ఆనందరావు, పంకజ్‌దాస్‌తో సహా పలువురు వైకాపా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్ సాధుబాబు చేతుల మీదుగా ప్రారంభమైన ఉపాధిపనులు

కొత్తూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్‌పంచాయతీలో గల పాడలి ఇరపాడు, దుగ్గపురం గ్రామాల్లో ఉన్న మిగులు భూముల్లో 2023-24 సంవత్సరానికి సంబంధించి స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు గురువారం ఉపాధిహామీ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ సాధుబాబు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు ప్రారంభించడం ద్వారా గ్రామాల్లో పనిదినాలు దొరుకుతూ అదనపు ఆదాయం అందుతుందన్నారు. అలాగే వలసల నివారణ కొంతమేర నివారించవచ్చన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధుబాబు వెంట ఉపాధిహామీ సిబ్బంది, ఉపాధిహామీ వేతనదారులు ఉన్నారు.

## చింతాడ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న

కొత్తూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కారిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని దొండమానుగూడ, బాంద్రగూడ గిరిజన గ్రామాల్లో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ముమ్మరంగా మా నమ్మకం నువ్వే జగనన్న చేపట్టారు. ఈ సందర్భంగా చింతాడ సూర్యనారాయణ గిరిజన ప్రజలతో మమేకమై వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో బడుగు బలహీన వర్గాలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి గిరిజన తండాల్లో విస్తృత ప్రచారం చేస్తూ ముందుకు సాగడం విశేషం. ప్రధానంగా ముఖ్యమంత్రి జగనన్న పాలనలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ప్రజలకు అందుతున్న పథకాలపై ప్రజల స్పందన అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలన పట్ల ప్రజలు నీరాజనాలు పలుకుతున్నట్లు ఆయన స్థానిక విలేకర్లకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది వైకాపా ప్రభుత్వమేనని ప్రజల స్పందనతో తేటతెల్లమైపోయిందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ వెంట కారిగూడ పంచాయతీ సర్పంచ్ సవర లోధి, ఉపసర్పంచ్ సవర సింహాద్రి, లబ్బ సర్పంచ్ ప్రతినిధి టి.తులసి, మెట్టూరు బిట్2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, గ్రామ వాలంటీర్లు సవర ముఖలింగం, కన్వీనర్ గ్రామ పెద్దలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొంటూ చింతాడకు నీరాజనాలు పలికారు.

## బిఎస్6 ప్రమాణాల కోసం ఉత్పత్తిశ్రేణిని ఆధునీకరించిన ఇసుజు మోటార్స్

సరుబుజ్జిలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఇసుజుమోటార్‌స ఇండియా తమ మొత్తం శ్రేణి పికప్‌వాహనాలు ఎస్‌యువీలను ఆధునీకరించడంతో పాటుగా నూతన బిఎస్ 6 ఫేజ్ 2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను సమూలంగా ఆధునీకరించడంతో పాటుగా ఎంపిక చేసిన మోడల్స్‌కు నూతన ఫీచర్లను జోడించింది. ఈ ఉత్పత్తులు మెరుగైన శైలి, భద్రత, సౌకర్యం మరింతగా పెంచుకుంది. ప్రకాశవంతమైన నూతన రంగు వెలెన్సియా ఆరెంజ్‌ను వ్యక్తిగత వాహన శ్రేణి కలర్ ప్యాలెట్‌కు జోడించారు.



## జగనన్నతోనే మన భవిష్యత్

కవిటి,ఏప్రెల్13ప్రభాతవార్త:

జగనన్నతోనే మనందరి భవిష్యత్తు ఉంటుందని భవిష్యత్తులో ఉండబోతుందని వరకపంచాయితీ కన్వినర్ బెందు జగదీష్ అన్నారు.ఈమేరకు గురువారంనాడు వరక పంచాయితీ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జగనన్న పాలన,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అలానే ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ జగనన్నతోనే మన భవిష్యత్తు అంతా అంటూ ప్రజలకు తెలిపారు.పలుచోట్ల జగనన్న పాలనపై హర్షద్వానాలు ప్రకటించారు.ఈ కార్యక్రమములో వాలంటీర్లు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఎంపిపి కడియాల పద్మప్రకాష్



కవిటి,ఏప్రెల్13ప్రభాతవార్త:

మా నమ్మకం జగనన్న...మా సర్వస్వం జగనన్నే అంటూ ఎంపిపి కడియాల పద్మప్రకాష్‌తోపాటు బి గొనపపుట్టుగ పంచాయితీకి చెందిన పలువురు ముక్తకంఠంతో అన్నారు.ఈమేరకు గురువారంనాడు కవిటి ఎంపిపి ప్రతనిధి కడియాల ప్రకాష్,సంసర ్పంచ్ బద్రి ప్రకాష్,ఎంపిటిసి పిరియా క్రిష్ణారావుతోపాటు పలువురు మా నమ్మకం జగనన్న కార్యక్రమములో పాల్గొని ప్రభుత్వం సంక్షేమ పథకాలు వివరించారు.ఈ సందర్భములుగా ప్రజలంతా ఈ విషయంలో విశ్వశించి నేటి ప్రభుత్వ పథకాలు అర్హులైన మా అందరికీ ఇంటికే చేరుతునా ్నయని ఆయనకు మేము ఋణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమములో బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్‌ఫి నారాయణ స్వామి,పలువురు వైసిపి నేతలు కార్యకర్తలు మహిలాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కవిటిమండలంలో 1998బ్యాచి 9మంది ఉపాధ్యాయులు

కవిటి,ఏప్రెల్13ప్రభాతవార్త:



కవిటిమండల కే ంద్రానికి 1998ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించి అర్హత ఉండి నేడి ఉపాధ్యాయులు విధుల్లోకి చేరిన 9మంది ఉపాధ్యాయులకు ఎంఇఒ ధనుంజయ మజ్జి అర్హత పత్రాలను స్వీకరించారు. మండలంలో వివిధ పాఠశాలల్లోచోట్ల విధులకు హాజరు కాగలరని తెలిపారు.ఈమేరకు గురువారంనాడు వారందిరికీ ఎంఆర్‌సి భవనం ప్రాంగణంలో పాఠశాలలకు కేటాయించే దృవపత్రాలను అందించారు.ఈ కార్యక్రమములో ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## బూర్జపాడులో భూసారపరీక్షలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మండలం బూర్జపాడు గ్రామంలో భసారపరీక్షలు వ్యవసాయ సహాయకులకు శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. కేశుపురం, సన్యాసిపుట్టుగ, బూర్జపాడు రైతులు పాల్గొన్నారు. మట్టినమూనాలు సేకరించి ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వి.శ్రీదేవి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, గుజ్జు ఢిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌పరిధిలో ఖాళీగా ఉన ్న అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. 8వ వార్డు రథంవీధి (ఎస్‌సి), 3వ వార్డు ఎఎస్‌పేట (బిసి-ఎ) అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు, 22వ వార్డు కాశీవిశ్వేశ్వరవీధి (ఎస్‌సి), 13వ వార్డు చిన్నమేదరవీధి (ఎస్‌టి) అంగన్వాడీ సహాయకుల పోస్టులకు ఈ నెల 16లోగా ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ తెలిపారు. అలాగే రూరల్ ప్రాజెక్ట్ పరిధిలో ఈదుపురం, తిప్పనపుట్టుగ, అరకభద్ర, కొజ్జిరియా, శిలగాం, నెలవంక, కపాసుకుద్ది, కవిటి, తలతంపర, భిన్నల కొత్తూరు, బసవపుట్టుగ, కర్తలి, మఠంకంచిలి, ఎస్‌జిపురం, ఉప్పరపేట, దొళాయిపుట్టుగ, ఆర్.గేదెలపాడు, ప్రధానపుట్టుగ, మఠంకంచిలిలో అంగన్వాడీ సహాయకులు మరియు కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

## 21 మరియు 22 వార్డులలో ఇదేమీ ఖర్మ

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 21 మరియు 22 వార్డుల్లో ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, 22వ వార్డు కౌన్సిలర్‌కాళ్ల దిలీప్‌యాదవ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, ఆశి లీలారాణి, మల్లా వైకుంఠరావు, బత్తిని కృష్ణయ్య, గిలాయి కృష్ణ, గేదెల శేఖర్, సదానంద పండా, నందిగాం కోటి, రెయ్యి జానకిరావు, నందికి జాని, కొండ శంకర్‌రెడ్డి, కొర్రాయి ధర్మరాజు, సాలిన జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛావతి సంబరాల విజయవంతానికి సమిష్టిగా కృషి చేయండి

శ్రీకాకుళం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



ఇచ్ఛాపురంలో గత మూడు దశాబ్దాలుగా ప్రతి పదేళ్లకొకసారి జరుగుతున్న గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సంబరాల నిర్వహణపై సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 17 నుంచి మే 15 వరకు సంబరాలు నిర్వహిస్తున్న దృష్ట్యా ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు వస్తుండడంతో సమాచార కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా, రైతు శిబిరాలు ఏర్పాటు చేయాలని బాణాసంచా వినియోగంలో కమిటీ పూర్తి బాధ్యత వహించాలని చెప్పారు. భక్తులకు అందుబాటులో ఫోన్ నెంబర్లు తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రోజుకు 50వేల మంది హాజరయ్యే అవకాశం ఉండడంతో 250మంది వరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్య నిర్వహణ కోసం 105 అదనపు సిబ్బందితో మొబైల్ టాయ్‌లెట్లు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధిక, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేపిరియా సాయిరాజ్, డిఆర్‌ఓ ఎం.రాజేశ్వరి, పలాస ఆర్‌డిఓ సీతారామ్మూర్తి, తహశీల్దార్ గురుప్రసాద్, వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎన్.రమేష్, డిఎంఅండ్‌హెచ్‌ఓ మీనాక్షి, డిసిహెచ్ భాస్కరరావు, పంచాయతీ అధికారి రవికుమార్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ కాంతిమణి, ఉత్సవ కమిటీ సభ్యులు వల్లంపాటి మూర్తి, కృష్ణారావుపాత్రో, పిలక సంతోష్, పాల్గొన్నారు.

## పిహెచ్‌సి, ఆశ్రమపాఠశాలలను తనిఖీ చేసిన ఐటిడిఎ పిఒ

పాలకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



సీతంపేట ఐటిడిఎ పిఒగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కల్పనాకుమారి పాలకొండ మండలంలో పర్యటించారు. మండలంలోని అన్నవరం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని, అలాగే ఇందిరానగర్ కాలనీలోని ఆశ్రమ పాఠశాలను పిఒ కల్పనాకుమారి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. గురువారం ఆమె ముందుగా అన్నవరం పిహెచ్‌సిను సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి పరసరాలు బాగులేవని, వెంటనే పరిశు భ్రం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు ఎక్కడకు వెల్లారని ప్రశ్నించగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి వెల్లారని సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్శనలో అన్నవరం పిహెచ్‌సి సిబ్బంది వున్నారు. అనంతరం ఆశ్రమపాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలో ఏడో తరగతి గదికి వెల్లి హిందీ పాఠ్యాంశాలపై విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు అర్ధమయ్యేరీతిలో బోధన చేయాలని అక్కడ ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల పరిసరాలు, వంటగది బాగులేకపోవడం గమనించిన ఆమె పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఆమె వెంట హెచ్‌ఎం రామ్మోహనరావు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది వున్నారు.

## గతంలో పనిచేసిన కార్మికులకు ఉపాధి కల్పించాలి

పాలకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

గతంలో నగరపంచాయతీలో పనిచేసిన పారిశుధ్య కార్మికులకు అవకాశం కల్పించి ఉపాధినివ్వాలని కోరుతూ గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ కరోనా కాలంలో కష్టపడిన పారిశుధ్య కార్మికులను అప్పటి కమిషనర్ రామారావు స్పెషల్ డ్రైవ్ కింద పనిచేయించుకుని కనీసం వేతనాలు కూడా ఇవ్వలేదన్నారు. మరలా వీరికి అవకాశం కల్పించకుండా కాలువల్లో పూడికతీతలకు బయట జిల్లా నుండి కొంతమంది కార్మికులను తీసుకోవాడాన్ని దావాల ఖండించారు. గతంలో పనిచేసిన కార్మికులకు ఉపాధికల్పించాలని ప్రస్తుత నగరపంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావును వినతించారు. దీంతో స్పందించిన కమిషనర్ నేటితో కార్మికుల గడువు ముగుస్తుందని, సోమవారం నుండి గతంలో పనిచేసిన కారి ్మకులను విధుల్లోకి తీసుకునేలా చర్యలు చేపడతామని హామీనిచ్చారని దావాల తెలిపారు. కార యక్రమంలో యూనియన్ ప్రతినిధులు పడాల వేణు, సంజీవి, సురేష్, తదితరులున్నారు.

## ఐటిడిఎను మరింత అభివృద్ధి చేయండి

సీతంపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఎను మరింత అభివృద్ధి చేయాలని, ప్రభుత్వం గిరిజనులకు అందజేస్తున్న సంక్షేమ ఫలాలను అందించేందుకు తోడ్పాటునివ్వాలని శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ఐటిడిఎ పిఒ కల్పనాకుమారిని కోరారు. గురువారం ఆయనసీతంపేట ఐటిడిఎ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిలన పిఒ కల్పనాకుమారిని ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి ఆమెకు స్వాగతం పలికారు. పాలకొండ డివిజన్‌లో తలమానికంగా వున్న సీతంపేట ఐటిడిఎను మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ గిరిజనులకు అన్ని విధాలా ఆదుకోవాలని, తమ సహాయసహకారాలు అందిస్తామని ఎంఎల్‌సి పిఒకు తెలిపారు.



## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

పలాస, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

పలాస మున్సిపాలిటీ 8వ వార్డు నర్సిపురంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలను కలుస్తూ జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. తమకు ఇంతకు ముందులా 90శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు వచ్చేవని, వ్యవసాయ రుణాలు, ట్రైకార్ రుణాలు అందేవని ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి పథకాలు రావడం లేదని కొంత మంది రైతులు వాపోయారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాయమాటలుతో అధికారాన్ని దక్కించుకున్న జగన్మోహన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలంతా సిద్ధం కావాలని, యువత చైతన్యం చెందాల్సిన అవసరం ఉందని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేస్తేనే ఈ రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని తెలియజేశారు.

## వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకిమనమంతా మద్దతుగా నిలవాలని సీనియర్ వైసీపీ నాయకులు నేతింటి సింహాచలం ప్రజలను కోరారు. గురువారం మండలంలోని విశ్వనాథపురం పంచాయతీ పరిధి ఆనందపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న మాభవిష్యత్తు నువ్వే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపిందని సర్వేలు వెల్లడించాయని అన్నారు. అందుకే రానున్న 2024 సంవత్సరంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయనకోరారు. ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు.

14-04Pg10exHMNWJQE:Layout 1 4/14/23 12:28 AM Page 1



# పంజాబ్‌కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు



## ఆరువికెట్ల తేడాతో కింగ్స్ ఓటమి

**మొహాలి:** ఐపిఎల్ 2023 సీజన్‌లోభాగంగా మొహాలిలో జరిగిన 16వ మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్యచివరి రెండు బంతులవరకూ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ చివరకు గుజరాత్‌టైటాన్స్‌దే పైచేయి అయింది. మ్యాచ్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 154 పరుగులుచేసి లక్ష్యం సాధించింది. ఆరువికెట్ల తేడాతో ఒక బంతి మిగిలి ఉండగానే గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ విజేతగా నిలిచింది. కాగా ఈసీజన్‌లో రెండోమ్యాచ్‌లో కూడా పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు నిరాశపరిచారు. పంజాబ్‌కింగ్స్ టీమ్ 8 వికెట్లనష్టానికి 153పరుగులుచేసింది.

మాత్యూషార్ట్ 36పరుగులుచేసి టాప్ స్కోరరుగా నిలిచాడు. గుజరాత్ బైలర్లు మోహిత్‌శర్మ రెండు, మహ్మద్‌షమీ, జాషువా లిటిల్, అల్జారీజోసెఫ్, రషీద్‌ఖాన్‌లు తలొక వికెట్‌తీసారు. గుజరాత్ జట్టు ముందు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో పంజాబ్ బ్యాటింగ్‌చేపట్టింది. ఓపెనర్ ప్రభ సిమ్రాన్ వికెట్ ఆరంభంలోనే నష్టపోయింది. శిఖర్‌ధావన్ ఎనిమిది పరుగులకే ఔట్ అయ్యాడు .మాథ్యూషార్ట్, భానుక రాజపక్సె కాసేపు వికెట్లపతనాన్ని కట్టడిచేసారు. అయినా వేగం పెంచలేకపోయారు. తర్వాత వచ్చిన జితేశ్‌శర్మ 25, శామ్‌కరన్ 22, షారూక్‌ఖాన్ 22 కూడా చాలాసేపుక్రీజులో నిలిచినా నిలదొక్కుకోలేకపోయారు. దాంతో పంజాబ్‌టీమ్ 153పరుగులకే పరిమితం అయింది. ఇక గుజరాత్‌జట్టులో గిల్ 49 బంతుల్లో 67 పరుగులుచేసాడు.

వృద్ధిమాన్‌సాహా 19 బంతుల్లో 30 పరుగులుచేయగా సాయిసుదర్శన్ 20 బంతుల్లో 19 పరుగులుచేసాడు. డేవిడ్ మిల్లర్ 18 బంతుల్లో 17 పరుగులు నాటౌట్‌గారాణించారు. పంజాబ్‌బౌలర్లలో అర్ష్‌దీప్, కగిసో రబాడా, హర్‌ప్రీత్ తలా ఓ వికెట్‌తీసారు. గుజరాత్ టైటాన్స్‌కు ఇది మూడో విజయం అయితే పంజాబ్ కింగ్స్‌కు రెండో ఓటమి. చివరి ఓవర్‌లో శామ్‌కర్రన్ టెన్షన్ పెట్టినా రాహుల్ తెవాటియా అద్భుతబౌండరీతో గుజరాత్‌కు విజయం అందించాడు.



# సన్‌రైజర్స్ వర్సెస్ కెకెఆర్

## నేడు ఈడెన్ గార్డెన్స్‌లో ఆసక్తికరపోరు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023సీజన్‌లో రెండు వరుస ఓటముల తర్వాత తొలివిజయాన్ని అందుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. శుక్రవారం కోల్‌కత్తాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో పోటీపడుతోంది. పంజాబ్‌కింగ్స్‌తో గత మ్యాచ్‌లో మంచి విజయం సాధించింది. మరోవైపు ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్‌లను ఓడించిన కెకెఆర్ జట్టు రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. ఇరుజట్లమధ్య శుక్రవారం హోరాహోరీపోరు జరుగుతుంది. మరో థ్రిల్లింగ్ మ్యాచ్ అభిమానులను కనువిందుచేస్తోంది. ఈడెన్‌గార్డెన్స్ పిచ్ కండిషన్స్ ఆధారంగా సన్ రైజర్స్ హైదరాబాద్ కాంబినేషన్‌లో స్వల్పమార్పులుచోటుచేసుకున్నాయి. పంజాబ్‌కింగ్స్ మ్యాచ్‌లో నలుగురు పేసర్లతో దిగిన సన్‌రైజర్స్ కెకెఆర్‌తో మరో ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగనుంది. ఆదిల్ రషీద్‌జట్టులోకి రానున్నాడు. 13.5 కోట్లతో కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ నిరాశపరుస్తుండటంతో జట్టు పక్కనపెట్టే అవకాశం ఉంది. పేసర్లు మార్కో జాన్సెన్; నటరాజన్‌లలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. ఆదిల్‌రషీద్ జట్టులోకి వస్తాడు. అబ్దుల్ సమద్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడుకోనున్నారు. పంజాబ్‌తో అదరగొట్టిన మయాంక్ మార్కండే తన స్థానం నిలబెట్టుకోనున్నాడు. తుదిజట్టులో మయాంక్ అగర్వాల్, హ్యారీబ్రూక్/అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్‌క్రమ్, హెన్రీచ్ క్లాసెన్, వాషింగ్టన్‌సుందర్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ మార్కండే, అబ్దుల్ రషీద్, ఉమ్రాన్ మాలిక్,టి నటరాజన్/ మార్కో జాన్సెన్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్‌సమద్ నిలిచాడు.

# పాకిస్థాన్‌లో నరకం అనుభవించా

## ఐపిఎల్ కామెంటేటర్ సైమన్ డౌల్



**ముంబయి:** పాకిస్థాన్‌లో ఉన్నంతకాలం జైలులో ఉన్నట్లు భావించానని, కనీసం ఫుడ్‌కూడా దొరికేది కాదని ప్రముఖ క్రికెట్ కామెంటేటర్ సైమన్‌డౌల్ సంచలన వ్యాఖ్యలుచేసాడు. పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లో కామెంటేటర్‌గా పనిచేసిన డౌల్ ఇపుడు ఐపిఎల్‌లో కూడా చేస్తున్నాడు. ఈక్రమంలోనే తనకు పాక్‌లో ఎదురైన భయంకరమైన అనుభవాలు గుర్తుచేసు కున్నాడు. పెషావర్ జల్మీ టీమ్‌కు పాక్‌స్టార్ క్రికెటర్ బాబర్ ఆజమ్ కెప్టెన్‌గా ఉన్నాడు. క్వెట్టా గ్లాడియేటర్స్‌తో జరిగినమ్యాచ్‌లో బాబర్ సెంచరీతో చెలరేగాడు. కానీ 83 పరుగులనుంచి 100 పరుగులకు చేరుకోడానికి 14 బంతులు తీసుకున్నాడు. దీన్నే కామెంటరీ చెపుతున్న డౌల్ ఎత్తిచూపిం చాడు. వ్యక్తిగత మైలురాళ్లకోసం ఆడటం కరెక్ట్‌కాదన్నాడు. దీనితో బాబర్ అభిమానులు డౌల్‌పై మండిపడ్డారు. డౌల్‌బసచేసిన హోటల్‌ముందు బాబర్‌ఫ్యాన్స్ కాపు కాసారని చెప్పాడు. దీనితో తాను బయటకేరాలేదని, పాకిస్థాన్‌లో బతకడం జైలు జీవితంలా అనిపించిం దన్నాడు. ఏదోజైల్‌లో ఉన్నట్లు ఫీలయ్యా. కొన్నిరోజులైతే ఏమీ తినకుండా గదిలోనే ఉండిపోవాల్సి వచ్చేది. మెంటల్‌గా టార్చర్ అనుభవించానని, దేవుడి దయవల్ల ఎలాగోలా అక్కడినుంచి తప్పించుకోగలిగానని డౌల్ అన్నాడు. టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లీని కూడా డౌల్ ఇలాగే విమర్శించిన సంగతి తెలిసిందే. సెంచరీలు గొప్పవే, గణాంకాలుకూడా మంచివే కానీ అన్నింటికన్నా ముందు జట్టుముఖ్యం కావాలని బాబర్‌కు చురకలువేయడంతో ఆతని ఫ్యాన్స్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. హోటల్‌వద్ద కాపుకాసి కొట్టాలని కూడా నిర్ణయించుకోవడంతో భారీ భద్రత ఏర్పాటుచేయాల్సి వచ్చింది.

# టీమిండియా క్రికెటర్లపై

# బీహార్‌కోర్టులో 'పిల్'!



**పాట్నా:** టీమిండియా క్రికెటర్లు రోహిత్‌శర్మ, హర్థిక్ పాండ్యలతోపాటు బిసిసిఐ మాజీ బాస్ సౌరబ్‌గంగూలీ, బాలివుడ్‌నటుడు అమీర్‌ఖాన్ తదితరులపై బీహార్‌కు చెందిన సామాజిక కార్యకర్త హాష్మీ ముజఫరాపూర్ జిల్లా కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసాడు. వీరంతా ఐపిఎల్‌కు సంబందించిన ఆన్‌లైన్‌గేమ్‌ప్రమోషన్లలో పాల్గొనడం వల్ల గ్యాంబ్లింగ్‌ను ప్రోత్సహించినవారయ్యారని హాష్మీ ఆరోపించారు. ఈ సెలబ్రిటీలు ఆకర్షణీయమైన బహుమతులతో దేశంలోని యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, దీనివల్ల ప్రజలుముఖ్యంగా యువత జూదానికి బానిసలైపోతున్నారని, హాష్మీ తన పిటిషన్‌లోపేర్కొన్నారు. ఎంతో బాధ్యతగా ఉంటూ దేశానికి ఆదర్శంగా ఉండాల్సినవీరు తమను తాము జూదంలో భాగంచేసుకుని యువతకు చెడు సందేశం పంపిస్తున్నారని వాదించారు. ఇలాచేయడంవల్ల దేశయువత భవిష్యత్తును నాశనంచేయడమేనని అన్నారు. హాష్మీదాఖలుచేసిన ఈపిల్‌పై కోర్టు ఈనెల 22న విచారణచేపట్టనుంది. హాష్మీ గతంలోకూడా పలువురుప్రముఖులపై పిల్‌లు దాఖలుచేసారు.

# నా ఫేవరెట్ హీరో ధోనీ: సల్మాన్‌ఖాన్



**ముంబయి:** భారత్‌లోక్రికెట్‌కు ఉన్న కేజు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఫేవరేట్ క్రికెటర్‌ను దేవుడిలా కొలుస్తారు. నచ్చిన ఆటగాడు సిక్సర్‌కొడితే తామే బాదేసినట్లుగా ఫీల్ అవుతారు. అంతలా వాళ్లపై అభిమానాన్ని నరనరాన జీర్ణించుకుంటారు. క్రికెటర్లను ఆరాధించే వారిలో సినిమా స్టార్లూ తక్కువేమీ కాదు. మ్యాచ్‌జరుగుతుంటే మైదానంలో సందడిచేసిన సందర్భాలున్నాయి. తాజాగా బాలివుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ తన ఫేవరేట్ ఆటగాడు ఎంఎస్‌దోనీ అని చెప్పేసాడు. ఈవారం చివరిలో సల్మాన్ తన అభిమానులను ఎంటర్‌టైన్ చేయడానిక ఇస్టార్‌స్పోర్ట్స్ చానల్‌కు అతిథిగా వస్తున్నారంటూ సోషల్‌మీడియాలో విడియో వైరల్ అయింది. అందులో సల్మాన్‌ఖాన్ కొద్దిమంది చిన్నారులతో ముచ్చటిస్తున్నాడు. ఉత్తరభారతంనుంచి ఓవ్యక్తి దక్షిణభారత దేశానికి వచ్చి చెన్నై జట్టు కెప్టెన్‌గా చేస్తున్నాడు అని సల్మాన్ అన్నాడు. ఇంతలో అందులో ఓ అబ్బాయి ఎంఎస్‌దోనీ అంటూ అరిచాడు. దీనికి సమాధానం అవును అతడే నా ఫేవరేట్ అంటూ సమాధానమిచ్చాడు. కాగా చెన్నై చేపాక్‌లో జరిగిన మ్యాచ్‌లో విజయానికి చేరువగా వచ్చిన చెన్నై కేవలం మూడు పరుగుల తేడాతోనే ఓడిపోవడం ఆజట్టు అభిమానులను తీవ్ర భావోద్వేగానికి లోనయ్యేలాచేసింది. చివరి బంతివరకూ పోరాడిన ధోనీ చివరి బంతికి సిక్స్ కొట్టలేకపోవడంతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

# వాణిజ్యం

## క్రెడిట్ స్యూయిస్-యుబిఎస్ డీల్‌పై స్విస్ చట్టసభలో పోలింగ్



**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల ఏర్పడిన బ్యాంకింగ్ సంక్షోభం ప్రపంచాన్ని కుదిపేసిన విషయం విదితమే. ఈ ఆపద నుంచి గట్టెక్కడానికి ఇబ్బందుల్లో ఉన్న క్రెడిట్ స్యూయిస్ బ్యాంకును యుబిఎస్‌లో విలీనం చేసేందుకు స్విస్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే తాజాగా ఈ వ్యవహారంపై ఆ దేశ పార్లమెంటులో చర్చ జరిగింది. అందులో నిర్వహించిన ఓటింగ్ ఫలితాలు ఆర్థికవేత్తలను షాక్‌కి గురిచేశాయి. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న క్రెడిట్ స్యూయిస్‌ని యుబిఎస్ కొనుగోలు చేయడానికి స్విట్జర్లాంగ్ పార్లమెంట్ దిగువసభ తిరస్కరించింది. 100 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు విలువైన ప్రభుత్వ ఒప్పందాన్ని సభ్యులు వ్యతిరేకించారు. అయితే ప్రభుత్వం నిర్ణయం ఎమర్జెన్సీ యాక్టు ప్రకారం కుదిరిన ఒప్పందం కావడంతో ఈ ప్రక్రియ కేవలం లాంఛన ప్రాయంగా మిగలడం విశేషం. అత్యవసర చట్టం ద్వారా నగదు చెల్లించడానికి స్విస్ ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించింది. యార్చి 19న ఫైనల్ చేసిన క్రెడిట్ స్యూయిస్ టేకోవర్‌పై ఈ నిర్ణయం ఏమాత్రం ప్రభావం చూపదు అని ఓటింగ్ తర్వాత ఆ దేశ ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయాన్ని తిరస్కరించడం, మార్కెట్‌లో చెడు సంకేతాన్ని చూపుతుందని పేర్కొంది. ఈ డీల్‌కు ఎగువసభ సవరణలు ప్రతిపాదించడంతో ప్రస్తుతం దిగువ సభకు వచ్చింది.

## 78% కొత్త కొలువులు తగ్గించిన టిసిఎస్

**ముంబై, ఏప్రిల్ 13:** దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన విషయం విదితమే. అయితే మార్కెట్ అంచనాలను ఐటి సంస్థ అందుకోలేకపోవడంతో గురువారం మార్కెట్లో షేర్లు నష్టాలను చవిచూశాయి. తాజాగా కంపెనీ విడుదల చేసిన వివరాల ప్రకారం, 2023 చివరి త్రైమాసికంలో 14.7శాతం పెరిగి రూ.11,392 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే కాలంలో నివేదించబడిన రూ.9,926 కోట్లతో పోలిస్తే లాభాలు పెరిగాయి. మూడో త్రైమాసికంలో లాభాలు 10,883 కోట్ల రూపాయల కంటే నాలుగో త్రైమాసికంలో 4.7శాతం అధికంగా నమోదైంది. 2023లో టిసిఎస్ 22,600 మంది ఉద్యోగులను చేర్చుకుంది. ఇది అంతకుముందు యేడాది నియామకాల కంటే చాలా తక్కువగా నమోదయ్యాయి. మార్చి 31, 2023 నాటికి కంపెనీ హెడ్‌కౌంట్, 6,14,795గా ఉంది. 2015 ఆర్థిక సంవత్సరం తర్వాత కొత్త నియామకాలు ఇంత భారీ సంఖ్యలో తక్కువగా నమోదు కావడం ఇదే తొలిసారి. 2021లో నికర ప్రాతిపదికన 40,185 మంది ఉద్యోగులను, 2020లో 24,179, 2019లో 29,287 మంది ఉద్యోగులను కంపెనీ నియమించుకుంది. దేశీయ ఐటి రంగంతో పాటు అంతర్జాతీయంగా కంపెనీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో టిసిఎస్ 35,209 మంది ఉద్యోగులను చేర్చుకుంది. టిసిఎస్ 2023లో 14,136 మంది ఉద్యోగులను, రెండవ త్రైమాసికంలో 9,840 మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంది. మూడవ త్రైమాసికంలో 2,197 మంది ఉద్యోగులు తగ్గగా, నాలుగవ త్రైమాసికంలో 821 మంది పెరిగారు. నాలుగో త్రైమాసికంలో అట్రిషన్ రేటు 20.1 శాతంగా నమోదైంది. దీనికి ముందు త్రైమాసికంలో ఉద్యోగుల రాజీనామాల రేటు 21.3శాతంగా ఉంది.




## సెబీకి ఇకపై కొత్త లోగో

**ముంబై, ఏప్రిల్ 13:** దేశవ్యాప్తంగాఉన్న పలు ఆర్థిక మార్కెట్లను నియంత్రించే సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి). పెట్టుబడిదారుల సంపదను పరిరక్షించడం, మార్కెట్ల నిర్వహణ సవ్యంగా సాగేలా చేయడం దీని విధి. ఏప్రిల్ 12, 1988న సెక్యూరిటీస్, కమోడిటీస్‌ను నియంత్రించడానికి సెబీని ఏర్పాటు చేశారు. ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలో కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటుంది. 35వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశీయ కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ తన కొత్త లోగోను ఆవిష్కరించింది. ముంబైలోని దాని ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. సంస్థకు చెందిన మాజీ చైర్మన్లు, సభ్యులతో పాటు ప్రస్తుత సిబ్బంది సమక్షంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. సెబి చైర్ పర్సన్ శ్రీమతి మధబి పూరీ బుచ్ చేతుల మీదుగా లోగో విడుదలైంది. సెబి సంప్రదాయాలు, న్యూ డేటా, సాంకేతిక ఆధారిత విధానాల విశిష్ట కలయికతో కొత్తలోగోను రూపొందించినట్లు చైర్‌పర్సన్ మధబి పూరీ బుచ్ తెలిపారు. అభివృద్ధి, సెక్యూరిటీస్ మార్కెట్, పెట్టుబడిదారుల భద్రతకు సమాన ప్రాతినిధ్యం ఇస్తూ, సంస్థ విధానాన్ని ప్రతిబింబించేలా చూస్తుందని వెల్లడించారు. సంప్రదాయ నీలి రంగులు పాలెట్‌తో, ఆధునిక భారత్ ఆకాంక్షకు ప్రాముఖ్యత ఇచ్చేలా ఉంటుందన్నారు. మూలధన నిర్మాణం, నిర్వహణ ద్వారా ఆర్థికవృద్ధికి ఊతమివ్వడం తన ప్రథమ కర్తవ్యమని సెబి ఓ ప్రకటనలో తెలిపింది. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం నిరంతరం నిబద్ధతతో పనిచేస్తున్నట్లుచెప్పింది. డేటా పవర్‌ని గుర్తిస్తూ, విధాన రూపకల్పనలో మెరుగ్గా వినియోగించు కోవడానికి యత్నిస్తున్నట్లు వెల్లడించింది.

## వ్యాపారులకు కొత్త జిఎస్‌టి రూల్స్..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:** కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను విషయంలో కొత్త నిబంధనలను ప్రకటించింది. ప్రస్తుతం రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపారాలు తమ ఎలక్ట్రానిక్ ఇన్‌వాయిస్‌లను ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌కి మే 1 నుంచి ఏడు రోజుల్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. టాక్స్ పేయర్లకు జిఎస్‌టి నెట్‌వర్క్ తాజాగా నిబంధనలను మార్చింది. దీని ప్రకారం పాత ఇన్‌వాయిస్‌లను ఇ-ఇన్‌వాయిస్ ఐఆర్‌పి పోర్టల్‌లలో పన్ను చెల్లింపుల కోసం అప్‌లోడ్ చేసేందుకు కాల పరిమితి పెట్టాలని నిర్ణయించింది. అయితే ఈ రూల్స్ రూ.100 కోట్లు లేదా అంత కంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన వ్యాపారులకు వర్తించనున్నాయి. సకాలంలో ఇన్‌వాయిస్‌లను రిపోర్టింగ్ చేసేందుకు 7 రోజులను గడువుగా జిఎస్‌టిఎన్ నిర్ణయించినట్లు ప్రకటించింది. అంటే ఏడు రోజుల కంటే పాత ఇన్‌వాయిస్‌లను గడువు తర్వాత అప్‌లోడ్ చేయడం ఇకపై కుదరదని వ్యాపారులు గుర్తుంచుకోవాలి. ఈ కొత్త ఫార్మాట్ మే 1, 2023 నుంచి అమలు చేయబడుతుంది. అయితే డెబిట్/క్రెడిట్ నోట్‌లను నివేదించడంలో సమయ పరిమితి ఉండదు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం సమయంలో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఎట్టకేలకు కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో చివరికి సెన్సెక్స్ 38 పాయింట్లు లాభపడి 60,431 పాయింట్లకు చేరకోగా, నిఫ్టీ 16 పాయింట్లు పుంజుకొని 17,828 పాయింట్ల వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఎనిమిది రోజుల వరుస లాభాలను ఇన్వెస్టర్లు గురువారం స్వీకరించారు. ఇండస్ ఇండ్ బ్యాంకు 3.15శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 1.74శాతం, యాక్సిస్ బ్యాంకు 1.62శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.46శాతం, కోటాక్ మహీంద్రా బ్యాంకు 1.41 శాతం చొప్పున పుంజుకున్నాయి. ఇన్ఫోసిస్ 2.79శాతం, టెక్ మహీంద్రా 2.13శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2.09శాతం, ఎన్‌టిపిసి 1.62శాతం, టిసిఎస్ 1.61శాతం చొప్పున క్షీణించాయి. మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను అవాంటెల్ ఈ రోజు ప్రకటించింది. నికర లాభాలు రూ.6.08 నుంచి 9.69 కోట్ల రూపాయలకు పెరిగాయి. దీంతో ఈ షేరు 6.76శాతం పెరిగి 496.00 రూపాయల వద్ద నిలిచింది. షేర్ల విభజనపై వరుణ్ బెవరేజెస్ మే 2న భేటీ కానుంది. దీంతో గురువారం ఈ షేరు 1.48శాతం క్షీణించి 1,426 రూపాయల వద్ద ముగిసింది.




## టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్

**ముంబై, ఏప్రిల్ 13:** గడచిన ఆర్థిక సంవత్సరం దేశంలో ప్యాసింజర్ వాహనాల విక్రయాల్లో మంచి వృద్ధి నమోదైంది. ఈ రంగంలోని కంపెనీలను వేధించిన చిప్ కొరత తగ్గడం, స్పోర్ట్ యుటిలిటీ వెహికల్స్ కోసం డిమాండ్ పెరగడం ప్రధాన కారణంగా ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ డేటా వెల్లడించింది. ఈ కారణంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు ఏకంగా 26.7 శాతం పెరిగాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో హోల్‌సేల్ ప్యాసింజర్ వాహనాల వాల్యూమ్ 3.9మిలియన్ యూనిట్లుగా నమోదయ్యాయి. ఈ సంఖ్య గత యేడాది 3.1 మిలియన్ యూనిట్లుగా ఉన్నాయి. ఈ క్రమంలో మార్చిలో 3.61లక్షల యూనిట్లు తయారు కాగా, వాటిలో 2.92 లక్షల యూనిట్లు దేశీయంగానే మార్చిలో అమ్ముడయ్యాయి. ప్రధానంగా దేశీయ మార్కెట్లో మారుతీసుజుకీ, హ్యుండాయ్, టాటా మోటార్స్ కంపెనీలు అత్యధికంగా కార్లను సప్లై చేశాయి. అమ్మకాలపరంగా మారుతీసుజుకీ, హ్యుండాయ్ కంపెనీలు మొదటి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఎఫ్‌ఎడిఎ డేటా ప్రకారం టూవీలర్లు 12శాతం, త్రీవీలర్లు 69శాతం, ప్యాసింజర్ వాహనాలు 14శాతం, వాణిజ్య వాహనాలు 10 శాతం చొప్పున అమ్మకాల వృద్ధిని నమోదుచేశాయి. ట్రాక్టర్లు మాత్రమే 4శాతం అమ్మకాల వృద్ధిని నమోదు చేశాయి.



## గూగుల్‌లో మరిన్ని తొలగింపులు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 13:** ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఖర్చుల్ని తగ్గించుకోవడం కోసం ఉద్యోగులను తొలగించడం అనివార్యమవుతోంది. ఇప్పటికే టెక్ దిగ్గజం గూగుల్ 12వేల మందిని జనవరిలో ఇంటికి పంపింది. అయినా పరిస్థితులు ఇంకా చక్కబడిన సూచనలు కనిపించడం లేదు. దీంతో మరింత మంది ఉద్యోగులను తీసివేసేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా కంపెనీ సిఇఒ సుందర్ పిచాయ్ ఒక ఇంటర్వ్యూలో ఆ దిశగా సంకేతాలిచ్చారు. కృత్రిమ మేధ ఆధారిత చాట్‌బాట్ బార్డ్, జీమెయిల్, గూగుల్ డాక్స్‌పై కీలక ప్రాజెక్టులు కొనసాగుతున్నట్లు పిచాయ్ తెలిపారు. వీటిలో ఇంకా చాలా పని చేయాల్సి ఉందన్నారు. వాటిలో ఉన్న అవకాశాలకు తాము ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే తమ సిబ్బందిని అధిక ప్రాధాన్యం ఉన్న ప్రాజెక్టుల్లోకి తరలిస్తున్నామని పేర్కొన్నారు. కంపెనీ లో జరుగుతున్న ప్రతి పనిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఖర్చులను పునఃసమీక్షించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఫలితంగా కంపెనీ సామర్థ్యాన్ని మరో 20 శాతం పెంచాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన వ్యాఖ్యల్ని బట్టి చూస్తే త్వరలో గూగుల్ మరికొంత మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని టెక్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కంపెనీ ఉద్యోగుల్లో ఆరు శాతానికి సమానమైన 12వేల మందిని గూగుల్ జనవరిలో తొలగించింది. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో సుందర్ పిచాయ్ వెల్లడించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.